నవతెలంగాణ
నమస్తే తెలుగు దినపత్రిక
1
వరంగల్
మంగళవారం | జనవరి 07, 2025 | www.navatelangana.com



రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్

● మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

నవతెలంగాణ-కాశిబుగ్గ

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు ఎకరానికి రూ.15వేలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ నమ్మి ఓటేసిన రైతులను నట్టేట ముంచిందని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎకరానికి రూ.15వేలు ఇస్తామని 12వేలకు కుదించి రైతులను మోసం చేసినందున బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు సోమవారం మాజీ ఎమ్మెల్యే నరేందర్ ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ ఫోర్ట్ రోడ్డు పెట్రోల్ పంపు జంక్షన్ వద్ద రైతులకు మద్దతుగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ రైతులకు జూట మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని రైతులే మట్టిలో కలుపుతారన్నారు. అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, మారుపల్ల రవి, మాజీ మార్కెట్ చైర్మన్ రమేష్‌బాబు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకురాలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

హామీల ప్రకారం రైతు భరోసా చెల్లించాల్సిందే

● మాజీ ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ - నెక్కొండ

ఎన్నికల ముందు చెప్పిన హామీల ప్రకారం ప్రతి హామీ నెరవేర్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరసనలు సెగలు తప్పవని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు పంటల కోసం ఎకరాకు రూ.15 వేల చొప్పున ప్రకటించిన ఎన్నికల హామీ మేరకు రైతులకు చెల్లించాల్సిందేనని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిన ద్రోహాన్ని ఎండగడుతూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్త రైతు నిరసనలో భాగంగా నెక్కొండలో మండల నేతలతో పెద్ది సుదర్శన్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరుతో ప్రజల్లో నిరసన వ్యక్తమవుతుందని, ప్రజలకు నాటి కెసిఆర్ పాలన గుర్తుకొస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చవరకు నెక్కొండ నుండి ప్రారంభమైన నిరసనలు రోజువారీ నిరసనలు కొనసాగుతాయన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మారం రాము, మండల పార్టీ అధ్యక్షుడు సూరయ్య, మాజీ ఎంపీపీ రమేష్, మాజీ జడ్పీటీసీ సరోజనాహరి కిషన్, న్యాయవాది కొమ్ము రమేష్‌యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, సురేష్ భిక్షపతి కుమారస్వామి, సారంగపాణి, లింగా నాయక్, వెంకన్న, శ్రీనివాస్, సుదర్శన్, వెంకట్, హరిలాల్, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

రైతులను మరోసారి మోసగించిన కాంగ్రెస్ ప్రభుత్వం

● బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకోలు, నిరసనలు



నవతెలంగాణ -నర్సంపేట

రైతు భరోసా ఏడాదికి రూ. 15వేలు ఇస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది తరువాత ఇవ్వకపోగా మరోసారి రైతులను మోసగించిందని బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద మండలంలోని మహేశ్వరం గ్రామంలో నర్సంపేట-వరంగల్ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఈసందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పిందని, ఆరుగ్యారంటీల పేరిట ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చి రైతులను, సాధారణ ప్రజానీకాన్ని మోసగించిందని విమర్శించారు. ఇచ్చిన హామీల పట్ల చిత్తశుద్ధి ఉన్నట్లయితే వెంటనే రైతు భరోసాను రూ.15 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. షరతులు లేకుండా భూమిలేని పేదలందరికీ రూ.2వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నాగలి వెంకట్ నారాయణగౌడ్, నాయకులు నాగిశెట్టి ప్రసాద్, వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, గోనే యువరాజు, మండల శ్రీనివాస్, బీరం నాగిరెడ్డి, పెండ్యాల యాదగిరి, తదితరులు పాల్గొనగా మహేశ్వరంలో నిర్వహించిన రాష్ట్ర టిఆర్ఎస్ మండల అధ్యక్షులు నామాల సత్యనారాయణ, నాయకులు మోటూరి రవి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న రేవంత్ ప్రభుత్వం

● బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి

నవతెలంగాణ-నల్లబెల్లి

ఎకరాకు రైతు భరోసా రూ.15 వేలు ఇస్తానని వరంగల్ మీటింగులో రాహుల్ గాంధీచే రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెప్పినప్పటికీ రూ.15వేలు ఇవ్వకుండా రూ.12వేలు ఇస్తామని తెలపడం దొంగ మాటలని, ఆరు గ్యారెంటీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీల అమలు ఎటు పోయిందని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి అన్నారు. మండల కేంద్రంలోని నేషనల్ హైవే 365 రహదారిపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించిన టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు. భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర నాయకులు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు జాతీయ రహదారిపై ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. రైతు భరోసాపై మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ వైఖరికి నిరసనగా టిఆర్ఎస్ పార్టీ నిరసన తెలియజేస్తుందన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ధర్నా నిర్వహిస్తున్న ప్రదేశానికి పోలీసులు చేరుకొని ధర్నా, రాస్తారోకోను విరమింప చేశారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, మాజీ ఎంపీపీ కట్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వరరావు, పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు గందే శ్రీనివాస్ గుప్తా, ఇంగ్లీ శివాజీ, మామిండ్ల మోహన్ రెడ్డి మోహన్ రావు, మాజీ సర్పంచ్‌లు మాజీ ఎంపీటీసీలు, ఇతర ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, పెద్ద ఎత్తున రైతులు, తదితరులు పాల్గొన్నారు.



శ్రీధరాచార్యులకు సావిత్రిబాయి పూలే ఎక్సలెన్స్ అవార్డు ప్రధానం

నవతెలంగాణ-కాశిబుగ్గ



వరంగల్ నగరానికి చెందిన వ్యాఖ్యాత, గాయకుడు, ఉపాధ్యాయుడు డాక్టర్ రంయ్యాల శ్రీధరాచార్యులు సోమవారం సావిత్రిబాయి పూలే ఎక్సలెంట్ నేషనల్ అవార్డు అందుకున్నారు. హోప్ స్వచ్ఛంద సేవా సమితి, సింధు ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాజు గానసభలో సావిత్రిబాయి పూలే194వ జయంతి సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో వివిధ రంగాలలో సేవలు అందించిన వారికి సావిత్రిబాయి పూలే ఎక్సలెంట్ నేషనల్ అవార్డులు ప్రధానం చేశారు. ఇందులో భాగంగా నగరానికి చెందిన శ్రీధరాచార్యులకు సాంస్కృతిక విద్య, సామాజిక రంగాలలో చేసిన సేవలకు గాను సావిత్రిబాయి పూలే ఎక్సలెంట్ జాతీయ అవార్డు ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి తెలంగాణ ఫిలిం ఛాంబర్ చైర్మన్ డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్, వివిధ రంగాల ప్రముఖులు మాణిక్యరావు సరస్వతి, దైవాజ్ఞ శర్మ, అనిత, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం సొసైటీ ఎదుట క్యూలో రైతులు..!

● డిమాండ్ నిమిత్తం సరఫరా లేదని రైతుల అసహనం

నవతెలంగాణ- నెక్కొండ

పత్తి, మిర్చి పంటలు ఆశించిన రీతిలో దిగుబడులు రాక రైతులు మొక్కజొన్న సాగు వైపు మల్లారు. మొక్కజొన్న సాగు చేస్తున్న రైతులకు పంటకు సరిపడా యూరియా దొరకగా రైతులు సొసైటీ కార్యాలయం ఎదుట క్యూలో నించునే పరిస్థితి తలెత్తింది. సోమవారం నెక్కొండ సొసైటీ కార్యాలయం ఎదుట కార్యాలయం తెరుచుకోకముందే రైతులు క్యూ లైన్ లో వచ్చి చేరారు. సొసైటీ తాళం తీయక ముందుకు రైతులు నిలుచొని నిరీక్షించడంతో రైతులు ఒకింత ఆసహనం వ్యక్తం చేశారు. రైతు పంటల సాగుకు సరిపడా ప్రభుత్వం యూరియాను అందించడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేటు దుకాణాలలో యూరియా రేట్లు ఎక్కువగా ఉండడంతో పాటు సరిపడా యూరియా బస్తాలు దొరక్క సొసైటీల కోసం ఎదుట ఎగబడి మరీ కొనుగోలు చేస్తున్నారు. ప్రైవేట్ దుకాణాల్లో యూరియా బస్తాకు రూ.300 ధర ఉంటే సొసైటీలో రూ.275 మాత్రమే ఉండడంతో రైతులు బస్తాల కోసం క్యూ కడుతున్నారు. నెక్కొండ ప్రాథమిక సహకార సంఘంకు 550 బస్తాలు చేరగా క్యూలైన్‌లో ఉన్న రైతులు అరకొరగా బస్తాలు తీసుకుని వెనుతిరగారు. నెక్కొండ



సొసైటీ పరిధిలోని రైతులకు సుమారుగా 200 టన్నుల మేర యూరియా సరఫరా అవసరముండగా కేవలం 550 బస్తాలు మాత్రమే సరఫరా చేయడంతో రైతులు ఆశించిన మేర బస్తాలు దొరకపోవడంతో నిరాశ చెందారు. మొక్కజొన్నతో పాటు గ్రామాల్లో వరి నాట్లు సైతం మొదలవడంతో యూరియా కొరత తీవ్రంగా రైతులను వేధిస్తుంది. మండలంలోని రైతులకు సరిపడా యూరియా సరఫరాకు ప్రభుత్వం ఏర్పాట్లు చేయాలని రైతులు కోరారు.

తప్పులు లేకుండా వివరాల నమోదు జరగాలి



● రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతమ్

● కమిషనర్ తో కలిసి ఇందిరమ్మ సర్వే నిర్వహణ తీరు పరిశీలన

నవతెలంగాణ-వరంగల్

తప్పులు లేకుండా వివరాల నమోదు పక్కాగా జరగాలని రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. బల్దియా పరిధిలోని 29వ డివిజన్ రామన్నపేటలో సోమవారం బల్దియా కమిషనర్ డాక్టర్అశ్విని తానాజీతో కలిసి క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చేసి సర్వే నిర్వహణ తీరును పరిశీలించారు. ఈసందర్భంగా ఎండీ మాట్లాడుతూ సర్వే నిర్వహించే క్రమంలో లబ్ధిదారులు అందించే ధ్రువ పత్రాలలో ఉన్న సమాచారాన్ని ఎలాంటి తప్పులు లేకుండా సర్వేయర్‌లు నమోదు చేసేలా చూడాలని ఇంటి ఓనర్ లబ్దిదారు అయితే సర్వేయర్‌లు ఆప్ లో ఏవిధంగా నమోదు చేస్తున్నారు, అద్దె ఇళ్లలో ఉండి ఇల్లు కావాలని దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు నమోదు తీరును పరిశీలించి నమోదు విధానాన్ని వారిని అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం హనుమకొండ ఐడీవోసీలోని మినీ సమావేశ మందిరంలో సర్వే పురోగతిపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఎండీ పాల్గొని ఇప్పటి వరకు బల్దియా పరిధి లో పూర్తయిన సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈక్రమంలో డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 90 శాతం సర్వే పూర్తి చేసినట్లు తెలుపగా మిగితా సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని ఎండీ గౌతమ్ తెలిపారు. కొన్ని దరఖాస్తులలో వార్డు నెంబర్‌లు తప్పుగా నమోదు అయినట్లు గుర్తించడం జరిగిందని వాటిని సవరించడానికి ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని కోరగా త్వరలో ఆప్షన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ సిఈ చైతన్య కుమార్, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్, ఆర్ఐ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వంలో అందరికీ మేలు..

● బీటీరోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయమని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అందరికీ మేలు జరుగుతోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట మండల పరిధిలోని ఇల్లంద గ్రామం నుంచి జగన్ తండా, చంద్రు తండాలను కలుపుతూ పర్వతగిరి వరకు ఆర్ అండబీ ద్వారా సుమారు రూ.4.5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం జోడేడ్ల మాదిరిగా సాగుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్‌కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు అందిచామని మళ్ళీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను, డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికీ ప్రభుత్వం సన్నద్ధం అవుతుందన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ అండ్ డిఈ దేవిక, ఏఈ రత్న శేఖర్ అభిలాష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు



సత్యనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు పత్రి భాను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేతు శ్రీనివాస్, మైనారిటీ నాయకులు, ఎండీ. అక్బర్, కాంగ్రెస్ నాయకులు పోషాల వెంకన్న, గుంటి కుమారస్వామి, గడ్డం సమ్మయ్య పలు గ్రామాల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన పాఠశాల చైర్మన్


నవతెలంగాణ-నల్లబెల్లి



వరంగల్ జిల్లా సంగెం మండల కేంద్రంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈకబడ్డీ పోటీలలో కబడ్డీ సబ్ జూనియర్ బాలబాలికల పోటీల్లో బాలికల విభాగంలో ప్రథమ బహుమతి గెలుపొందిన నర్సంపేట జోన్ టీంకు ప్రాతినిధ్యం వహించిన నల్లబెల్లి మండల కేంద్రంలోని కారుణ్య జ్యోతి హై స్కూల్ విద్యార్థులు బట్టు శర్మిష్ఠా, మంద కీర్తి రెడ్డి లను, బాలుర విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి కబడ్డీ క్యాంపు సెలెక్ట్ అయిన భూక్య సునీల్, పుట్టపాక గణేష్‌లను పాఠశాల చైర్మన్ మరియా దాస్, పాఠశాల ప్రిన్సిపల్ మేరీ ఉషారాణి జ్ఞాపికలను అందించి అభినందించారు. చదువుతోపాటు విద్యార్థులు క్రీడలలో కూడా రాణించాలని, క్రీడల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ఉత్సాహం ఏర్పడుతుందన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ కందుల కుమారస్వామి, వ్యాయామ ఉపాధ్యాయులు యాట రవికుమార్, మైదం రాజశేఖర్, నిమ్మల సునీల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినివిద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా పై బీఆర్ఎస్ నాయకుల నిరసన

నవతెలంగాణ-ఖానాపురం



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు రైతు భరోసా పథకంలో భాగంగా ఎకరానికి రెండు పంటలకు గాను రూ15 వేలు పెట్టుబడి సాయంగా అందిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, మాట తప్పి కేవలం రూ.12వేలు మాత్రమే ఇస్తామనడంతో మండలంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రైతుల పక్షాన నిలబడి సోమవారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఇచ్చిన హామీని మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని మండిపడ్డారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకొని ఎకరానికి రూ.15వేల చొప్పున ప్రతి రైతుకు రైతు భరోసా అందించాలని డిమాండ్ చేశారు. షరతులు విధించకుండా రైతుల పూర్తిస్థాయిలో రుణమాఫీని చేయాలన్నారు. రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని, రైతులను మోసం చేసినా, అన్యాయం చేసినా రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉండి, పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై పోరాటాలు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట రామ నరసయ్య, భూక్య వెంకన్న, భూస అశోక్‌లతోపాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రయోగ పరీక్షలకు ముందస్తు ఏర్పాట్లు : డీఐఈఓ

నవతెలంగాణ-వరంగల్



ఇంటర్ ప్రయోగ పరీక్షలకు సైన్స్ సబ్జెక్టుల ప్రయోగ శాలలో ముందస్తు ఏర్పాట్లు చేయాలని పరీక్షా కేంద్రాల ప్రిన్సిపాళ్లను జిల్లా ఇంటర్మీడియేట్ విద్యా ధికారి డా.శ్రీధర్‌సుమన్ ఆదేశించారు. ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు ఫిబ్రవరిలో నిర్వహించబోయే వార్షిక ప్రయోగ పరీక్షా కేంద్రాలను, ఆయా కేంద్రాల్లో వసతులను పరిశీలించారు. సోమవారం వరంగల్ పట్టణంలోని లాల్ బహదూర్ శాస్త్రి జూనియర్ కళాశాలల్లో ప్రయోగశాలలను పరిశీలించారు. వార్షిక పరీక్షలకు గాను అన్ని గదుల్లో డ్యూయల్ డెస్కులు, గాలి, నీరు, విద్యుత్, ఫ్యాన్లు, నీటి వసతి, సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని, ప్రయోగ పరీక్షల సందర్భంలో వసతుల సమస్యలు లేకుండా పరీక్షా కేంద్రాల్లో తగు ఏర్పాట్లు ఉండాలన్నారు. ప్రయోగ సామగ్రి, ప్రశ్నాపత్రాలు, సమాధాన పత్రాల స్టోరేజ్, కార్యాలయ విధులు తదితర అంశాలపై పూర్తి స్థాయి దిశా నిర్దేశం చేసారు. కళాశాలల్లో ఇంగ్లీష్ ప్రాక్టికల్స్, అంతర్గత పరీక్షల తీరుతెన్నులను పరిశీలించారు. పరీక్షల్లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ప్రిన్సిపాళ్ల తగు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఈసందర్భనలో కార్యా లయ సిబ్బంది రాజశేఖర్, కొలంబో తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సురేఖ సహకారంతో డివిజన్ అభివృద్ధి

కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్

నవతెలంగాణ-కాశిబుగ్గ



రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావుల సహకారంతో డివిజన్‌ను అన్ని విధాల అభివృద్ధి పరుస్తున్నట్లు 37వ డివిజన్ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ అన్నారు. సోమవారం ఖిలా వరంగల్ తూర్పు కోటలో రూ.10లక్షల నిధులతో చేపట్టిన డ్రైనేజీ పనులను కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ పరిశీలించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో ఇప్పటికే రూ.2.5 కోట్ల నిధులతో ప్రధాన రహదారుల నిర్మాణం జరుగుతుందని త్వరలోనే స్మార్ట్ సిటీ నిధులు రూ.2కోట్ల 30లక్షల నిధులతో మరిన్ని పనులు ప్రారంభమవుతాయన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బోయిని దూడయ్య నాయకులు చందర్, వీరన్న, రాంబాబు, శ్రీనివాస్, ప్రవీణ్, సారంగపాణి, గిరి, రాజు, కుమార్, కేశవులు, కృష్ణ, ప్రభాకర్, రఘు, తదితరులు పాల్గొన్నారు.



మాంజా దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-వరంగల్

కమీషనర్ ఆఫ్ పోలీస్, వరంగల్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్ ఆదేశాల మేరకు వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ ఆధ్వర్యంలో మిల్స్ కాలనీ ఎస్సై సురేష్, సిబ్బంది మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత చైనా మాంజా అమ్ముతున్న దుకాణాలపై ప్రత్యేక తనిఖీలు చేశారు. ఈతనిఖీలలో భాగంగా శివనగర్ ప్రాంతానికి చెందిన కలివల రాజేష్ ఇంటిలో అక్రమంగా దాచి ఉంచిన ప్రభుత్వ నిషేధిత చైనా మాంజాను సీజ్ చేశారు. ఈ మాంజా విలువ రూ.50 వేల వరకు ఉంటుంది. ఈ సందర్భంగా వరంగల్ ఏసీపీ మాట్లాడుతూ సాంప్రదాయ పద్ధతిలో పతంగులు ఎగురవేయాలని, ఈ చైనా మాంజాను వాడడం ద్వారా ప్రజలకు గాయాలు అవుతున్నాయని, కొన్ని సందర్భాలలో ప్రాణాలు కూడా పోయే ప్రమాదం ఉందని, పక్షులు, పశువులు మొదలగు వాటికి కూడా ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. చైనా మాంజ అమ్మినట్లయితే కేసులు నమోదు చేయడం జరు గుతుందని హెచ్చరించారు. ప్రజలు కూడా సాంప్రదాయ పద్ధతులలో పతంగులు ఎగురవేయాలని, చైనా మాంజా వాడకూడదని సూచించారు.

కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

● మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్

నవతెలంగాణ - చెన్నారావుపేట



కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే గతంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న 10 ఏళ్ళు ఎన్ని ఇండ్లు ఇచ్చారో చెప్పగలరా అని బీఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలల కాలంలోనే రైతులకు రూ2 లక్షల రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనన్నారు. టిఆర్ఎస్ నాయకులు రాజకీయంగా ఉనికి కాపాడుకోవడానికి దొంగ ధర్నాలు చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారన్నారు. ప్రజలు ఓట్లతో బుద్ధి చెప్పినా బీఆర్ఎస్ పార్టీ నాయకుల తీరు మారడంలేదన్నారు.

డీసీసీబీ బ్యాంకు క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం లోని పీఏసీఎస్ కార్యాలయంలో సోమవారం డీసీసీబీ బ్యాంక్ క్యాలెండర్‌ను సోమవారం చైర్మన్ మనోజ్ కుమార్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో స్థానిక రైతులు మాజీ ఎంపీటీసీ మాడ్గుల రాజు, నాగుల బాబు, జంగా సదానందం, యాకయ్య, రవి, భాస్కర్, కార్యాలయ సిబ్బంది సంపత్ తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ రాజుకు మంత్రి సురేఖ నివాళి



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ శ్రీరామ్ రాజుకు సోమవారం రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామంత్రి కొండా సురేఖ నివాళులు అర్పించారు. సోమవారం శివనగర్ లోని రాజు నివాసానికి చేరుకున్న మంత్రి సురేఖ ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రమాదానికి దారి తీసిన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తరపున రాజు కుటుంబానికి చెందాల్సిన ప్రయోజనాలతో పాటు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని రాజు కుటుంబ సభ్యులకు మంత్రి సురేఖ హామీ ఇచ్చారు.

వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి



నవతెలంగాణ-వర్ధన్నపేట

రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో వాహనదారులకు పోలీసులు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ , కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పక ధరించాలని వర్ధన్నపేట ఎస్సై రాజు పలు సూచనలు చేశారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు అందజేసి జాగ్రత్తలు వివరించారు. ఈకార్యక్రమంలో పోలీసు సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
మంగళవారం | జనవరి 07, 2025 | www.navatelangana.com

టేబుల్‌బుక్‌ను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి



నవతెలంగాణ-సుబేదారి

టేబుల్‌బుక్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో గల టూరిస్ట్ ప్రదేశాలు, కల్చరల్ ఆస్పెక్స్, హెరిటేజ్ హిస్టరీని కలుపుకుని పబ్లిష్ చేసిన వరంగల్ రీజియన్ కాఫీ టేబుల్‌బుక్‌ను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపి కడియం కావ్య, నగరమేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు, హనుమకొండ వరంగల్ జిల్లా కలెక్టర్లు ప్రావీణ్య, సత్య శారదాదేవి, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాంఖడే, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ కడియం కావ్యను కలిసిన టీఎన్‌జీఓస్

నవతెలంగాణ-సుబేదారి



ఎంపీ కడియం కావ్యను మర్యాదపూర్వకంగా కలిసినూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన హనుమకొండ జిల్లా టిఎన్‌జీఓస్ ప్రెసిడెంట్ ఆకుల రాజేందర్, బైరి సోమన్న, పుల్లూరు వేణు గోపాల్, పనికెల రాజేష్, శనిగరపు శ్యామ్ సుందర్, రామునాయక్, లక్ష్మీ ప్రసాద్ రాజేష్ ఖన్నా, అనూప్ రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

తుది ఓటరు జాబితా విడుదల



నవతెలంగాణ-సుబేదారి

ప్రత్యేక ఓటర్ నమోదు 2025 లో భాగంగా తుది ఓటరు జాబితాను అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి విడుదల చేశారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో తుది ఓటరు ముసాయిదా జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి తుది ఓటరు ముసాయిదా జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఓటరు నమోదు తుది జాబితాలో మొత్తం 5 లక్షల 7 వేల256 మంది ఓటర్లుగా నమోదు అయ్యారన్నారు. జిల్లాలోని 2 నియోజకవర్గాల్లో 483 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో తుదిఓటర్ ముసాయిదా జాబితాలో 5,07,256 మంది ఓటర్లు ఉన్నారని ఇందులో 2,47,920 మంది పురుషులు, 2,59,318 మంది స్త్రీల ఓటర్లతో పాటు18మంది ఇతర ఓటర్లుగా నమోదయ్యారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలోవివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సీపీఐ(ఎం) నుంచి గాదె ప్రభాకర్‌రెడ్డి, రావు అమరేందర్ రెడ్డి, ఈవీ శ్రీనివాస్, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తాపీ మేస్త్రీ, పెయింటర్స్ కమిటీ ఎన్నికలు

- సీఐటీయూ ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణ

నవతెలంగాణ-హసన్‌పర్తి



మండలంలోని పెగడపల్లి గ్రామ పెయింటర్స్, తాపీ మేస్త్రీల సమావేశానికి ముఖ్య అతిథులుగా సిడబ్ల్యూఎఫ్ఐ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరాజు, యునైటెడ్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ హనుమకొండ జిల్లా కార్యదర్శి టీ.ఉప్పలయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పెండ్యాల రవిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.సమావేశం అనంతరం తాపీమేస్త్రీలు, పెయింటర్స్ కమిటీని రాష్ట్ర కార్యదర్శి ప్రకటించారు.

తాపీ మేస్త్రీల కమిటీ ...

పెగడపల్లి గ్రామ తాపీ మేస్త్రీల కమిటీ గౌరవ అధ్యక్షులుగా పెండ్యాల రవి, అధ్యక్షులుగా కడపజోజి, కార్యదర్శిగా ఓరుగంటి కొమురెల్లి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పాలబిందెల రవి,కోశాధికారిగా గొల్లెన కుమార్, ఆర్గనైజర్లుగా చిన్నదాన చంద్రయ్య, తామర రాజబాబు,కడవరకు రాజబాబు, చల్ల రాజేందర్ లు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది.

పెయింటర్స్ కమిటీ...

పెగడపల్లి గ్రామ బిల్డింగ్ కార్మికులకు సంబంధించి పెయింటర్స్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా పెండ్యాల రవి, అధ్యక్షులుగా మెరుగు దాసు, వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక కరుణాకర్, గ్రామ కార్యదర్శిగా దామెర లెనిన్, ప్రచార కార్యదర్శులుగా పెండ్యాల వంశీ, చిన్నదామెర కుమార్, కోశాధికారిగా పోలేపాకు జయరాజ్, కో-ఆర్డినేటర్ ఎకె. శ్రీనివాస్, ఆర్గనైజర్స్ పులిసంపత్, దామెర ప్రశాంత్, ఉపాధ్యక్షులుగా పోలేపాక శివ, దామెర రమేష్, ఆర్గనైజర్స్‌గా మరో ఏడుగురు మొత్తం 19 మందితో గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక రావడం జరిగింది.

బీఐఎస్‌తో వరంగల్ ఎన్‌ఐటీ ఎంవోయూ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ




భారతీయ ప్రమాణాల రూపకల్పన, పరిశోధనలో సాంకేతిక విద్యార్థులను భాగం చేసేందుకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్)తో ఎన్‌ఐటీ వరంగల్ అవగాహన ఒప్పందం చేసుకుంది. సోమవారం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ 78వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఆన్‌లైన్ వేదికగా పాల్గొన్న కేంద్ర వినియోగదారులశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, వినియోగదారుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి నిధి ఖారే, బీఐఎస్ డీజీ ప్రమోద్ కుమార్ తివారీ సమక్షంలో బీఐఎస్ హైదరాబాద్ శాఖ డైరెక్టర్ పీవీ శ్రీకాంత్, ఎన్‌ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుభూధి ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఈ సందర్భంగా బీఐఎస్ డైరెక్టర్ పీవీ శ్రీకాంత్ మాట్లాడతూ78 ఏళ్లుగా భారతీయ ప్రమాణాల రూపకల్పనలో బీఐఎస్ విశేష సేవలందిస్తుందని ఐఎస్ఐ మార్కు, బంగారు ఆభరణాలకు హాల్‌మార్కు, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులకు రిజిస్ట్రేషన్‌మార్కుల ద్వారా వినియోగదారులకు భరోసానిస్తోందన్నారు. ప్రమాణాల గురించి విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించేందుకు, సాంకేతిక పరిశోధనల్లో భాగం చేసేందుకు దేశవ్యాప్తంగా ప్రఖ్యాత విశ్వవిద్యాలతో బీఐఎస్ ఒప్పందం చేసుకుంటుందన్నారు.

ఈ ఒప్పందంలో భాగంగా ఎన్‌ఐటీ విద్యార్థులకు ప్రమాణాల రూపకల్పనతోపాటు సాంకేతిక కమిటీల్లో సభ్యులుగా చేరేందుకూ అవకాశం కల్పిస్తామన్నారు. కళాశాల కేంద్రంగా పరిశోధనలు చేసేందుకూ సహకరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు శ్రీనివాసాచార్య, రతీష్ కుమార్, వేణు, వినోద్, శిరీష్, శ్రీనివాసరావు, బీఐఎస్ జాయింట్ డైరెక్టర్ రాకేశ్ తన్నీరు, ఎస్పీఓ అభిసాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రవీణ్ కుమార్‌కు ఉత్తమ అవార్డు

నవతెలంగాణ-సుబేదారి



కవి, రచయిత, సోషల్ ఆక్టివి స్ట్, హనుమకొండ జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారిగా పనిచే స్తున్న సొరం ప్రవీణ్‌కుమార్ బెస్ట్ సోషల్‌వర్కర్ నేషనల్ అవార్డ్ అందుకున్నారు. బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. సంగెం మండలం కాట్రపల్లికి చెందిన ప్రవీణ్‌కుమార్ రెండున్నర దశాబ్దాలుగా సోషల్ ఆక్టివిస్ట్ గా, కవిగా, రచయితగా, గాయకుడిగా, వ్యాఖ్యాతగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత వరంగల్ లే

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-సుబేదారి



తెలంగాణ రాష్ట్రం సిఎం రేవంత్‌రెడ్డి మదిలో హైదరాబాద్ తర్వాత వరంగల్ లే అని జిల్లా ఇంచార్జి మంత్రి రెవెన్యూ గృహ నిర్మాణ, పౌర సమాచార ప్రజా సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. వరంగల్ జిల్లాలో పలు అభివద్ధి కార్యక్రమాల్లో పాల్గొనుటకు సోమవారం హైద్రాబాద్ నుండి చాపర్‌లో జిల్లాకు విచ్చేసిన ఉమ్మడి వరంగల్ ఇంచార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల హెలిప్యాడ్ వద్ద పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికిన గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ప్రావీణ్య, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే తదితరులు ఉన్నారు.

అవగాహనతోనే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యం

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలకు అవగాహనకల్పించడం ద్వారానే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని రాష్ట్ర ప్రభుత్వం త్వరలో కఠిన నిర్ణయాలు తీసుకోనుందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హనుమకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్ ,పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ ట్రాఫిక్ అవేర్నెస్ చిల్డ్రన్స్ పార్కుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎంపి, ఎమ్మెల్యేలు తో కలసి ట్రాఫిక్ అవేర్నెస్ లో భాగంగా విద్యార్థులు రోడ్డు నిబంధనలు ఎలా పాటించాలి రెడ్ ,గ్రీన్ ,ఆరెంజ్ లైట్‌లను ఎలా ఉపయోగించాలి స్కిట్‌ద్వారాఅవగాహన కల్పించిన విద్యార్థులు రోడ్డుభద్రతపై విద్యార్థులతో ప్రజా ప్రతినిధులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవలు గతంలో వారంరోజులే ఉండేవి ముఖ్యమంత్రి సూచనలతో రోడ్డు భద్రత పట్ల నెల రోజుల పాటు పోలీస్ ,విద్యా శాఖ , రవాణా శాఖ,ఆర్ అండ్ బి,అగ్నిమాపక శాఖతదితరశాఖల సమన్వయంతో రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. రోజురోజుకు రోడ్డు ప్రమాదాల వల్ల మరణాలు అధికంగా సంభవిస్తున్నాయి.రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలు గుర్తించి అక్కడ వాటిని అలెర్ట్ చేస్తున్నాం ప్రమాదాలను నివారించడానికి యునిసెఫ్ సూచనలతో ప్రతి ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలో ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ఏర్పాటు మనం ట్రాఫిక్ అవేర్నెస్ నేర్చుకుంటే మనకే కాదు పక్క వారి ప్రాణాలు కూడా రక్షించిన వారు అవుతాం. ఈ నెల రోజులు ట్రాఫిక్ అవేర్నెస్ కల్పిస్తూ రోడ్డు భద్రత మనిషిలో మార్పు రావాలి అంటే చైతన్యం లేదా చట్టంద్వారా శిక్షణ రావాలిట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే రేపు జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులతో సమావేశం ఉందిరోడ్డు నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్స్ ల రద్దు కఠిన శిక్షలు అమలు చేస్తాం. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రభుత్వం కఠిన చట్టాలు తీసుకురాబోతుంది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఓ ఆఫీస్ అధికారులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంత్రి పొన్నంకు వినతి



నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ ను, ఫీజు రీయింబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 7200 కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్ లో ఉన్నాయన్నారు. విద్యార్థులు పెండింగ్ లో ఉన్న బకాయిలు విడుదల కాకపోవడంతో గత రెండు మూడు సంవత్సరాల నుండి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. విద్యార్థులు సర్టిఫికెట్స్ తీసుకునే క్రమంలో ఫీజులు కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామని విద్యార్థులను కాలేజి యజమన్యాలు ఇబ్బందులు పెడుతున్నారు అన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనలు లేకపోవడంతో విద్యార్థులు అద్దె భవనాల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే రాష్ట్రప్రభుత్వం స్పందించి గురుకులకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి సంవత్సరం నర దగ్గరికి వస్తున్న కూడా ఇప్పటివరకు రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించలన్నారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జశ్వంత్, జిల్లా కమిటీ సభ్యులు మడికొండ ప్రశాంత్, మంద వికాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆర్థిక అక్షరాస్యత సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని హనుమకొండ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ దాసు అన్నారు. సోమవారం ఆత్మకూర్ మండల కేంద్రంలో శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిపిఎం. దాసు, ఎపిఎం లలిత దేవి, యుబిఐ లీడ్ బ్యాంక్, ఎఫ్ఎల్సి వరంగల్ జిల్లా కౌన్సిలర్ భాస్కర చారి హాజరయ్యారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దాసు మాట్లాడుతూ ఆర్బిఐ సహకారంతో ఆత్మకూర్ మండల కేంద్రంలో ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరల పైన శ్రీ ధరణి స్వచంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం మండల ప్రజలకు ఎంతగానో మేలు చేకూరుతుందన్నారు. ప్రతి ఒక్కరు సైబర్ నేరగాళ్ల వలలో పడి నష్టపోవద్దు, ఆర్బిఐ ,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన విలువైన పథకాలను అందరు తప్ప కుండా సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ కేనేర బ్యాంక్ మేనేజర్ నవీన్, అనంతరం ఎఫ్ఎల్సి కో ఆర్డినేటర్ భాస్కర చారి, సిఓలు భాగ్య లక్ష్మిరుద్రమదేవి, భారతి, రైతు క్లబ్ బాద్యులు వెంకన్న, హరికష్ణ,ఆనందం, ఎస్బి ఐ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వజర్ గణేష్, సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కోర్డినేటర్ ముబీన్, సంస్థ ఫీల్డ్ అఫీసర్స్ సౌజన్య కీర్తన, కళాకారులు సాంబరాజు, రాజేందర్, స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు, యువకులు, వ్యాపారులు బ్యాంక్ ఖాతా దారులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజాపాలన పేరుతో కొనసాగుతున్న ప్రతీకార పాలన : దాస్యం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా





రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీకార పాలన సాగిస్తుందని మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ విమర్శించారు. హనుమకొండ నగరంలో మంత్రుల పర్యటనను అడ్డుకునేందుకు ప్రయత్నించిన బీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు అడ్డుకున్నారు. బిఆర్ఎస్ శ్రేణులు పోలీసుల మధ్యతోపులాట చోటుచేసుకుంది. హనుమకొండ నగరంలో పర్యటిస్తున్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖల పర్యటనను అడ్డుకునేందుకు ప్రయత్నించినా మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, బిఆర్ఎస్ శ్రేణులను పోలీసులు అరెస్టు చేసి కేయూ పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తరలించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందికాంగ్రెస్ పార్టీ అమలు కానీ హామీలు ఇచ్చింది 6 గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చిందికానీ ఏడాది పాలనలో చేసిందేమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం ఆర్ఐ సదానందంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పిట్టల మహేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి రూ.12 వేలకు కుదించి కాంగ్రెస్ చేసిన మోసానికి వ్యతిరేకంగా, రైతంగానికి సంఘీభావంగా బీఆర్ఎస్ నాయకులు ఆర్ఐకి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీపతి రవీందర్‌గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, రైల్వే బోర్డు సభ్యులు యేల్తురి స్వామి, తంగేడ నగేష్, తంగేడ మహేందర్, కడారి రాజు, గోళ్లే మహేందర్, సతీష్, సాతూరి శంకర్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు మదార్, చిట్టిగౌడ్, గుండా ప్రతాప్‌రెడ్డి, చెవుల కొమురయ్య, వెంకటేష్ యాదవ్, రాజేశ్వరరావు, కుర్ర సాంబమూర్తి గౌడ్, సంపత్ రావు, దూలం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కష్ణ యాదవ సంఘం అధ్యక్షుడిగా సుధాకర్

నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి గ్రామ శ్రీ కష్ణ యాదవ సంఘం ఎన్నికలు సోమవారం జరిగాయి. అధ్యక్షులుగా మారం సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా వేల్పుల సాయికుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం యాదవ సంఘ కార్యాలయంలో మాట్లాడుతూ యాదవుల అభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తామని హామీ ఇచ్చారు. యాదవుల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తూ ప్రజల మన్ననలను పొందుతామని అన్నారు.అలాగే సంఘ ఉపాధ్యక్షులుగా అట్ల చిన్న ఎల్లయ్య, కాల్వ శ్రీనివాస్,కోశాధికారులుగా మారం సదానందం, మర్రి శ్రీనివాస్, సభ్యులుగా రణధీర్ వేల్పుల చక్రవర్తి, కాల్వ సాయి కష్ణ, మల్లయ్యమారం రాకేష్,అంజయ్యలు ఎన్నికైనట్టు ప్రకటించారు. తమపై ఎంతో నమ్మకం ఉంచి తమను ఎన్నుకున్నందుకుగాను సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఎన్నికైన యాదవ కమిటీ సభ్యులను పలువురు అభినందిస్తూ, ప్రశంసలను తెలియజేశారు.

హైదరాబాద్ బయలుదేరిన టీఎన్‌జీఓస్

నవతెలంగాణ-సుబేదారి

టీఎన్‌జీఓస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో కేంద్ర సంఘ డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమనికి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో కలెక్టరేట్ వద్ద నుండి ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య,పుల్లూరు వేణు గోపాల్, పనికెల రాజేష్, జిల్లా గౌరవ అధ్యక్షులు శ్యామ్ సుందర్,కేంద్ర సంఘం నేతలు రామునాయక్, తదితరులు హైదరాబాద్‌కు వెళ్ళారు.

రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన వీసం

హనుమకొండ చౌరస్తా : జిల్లా పర్యటనకు వచ్చిన జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు వీసం సురేందర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.

ఖోఖో వరల్డ్‌కప్ వేడుకలకు భట్టికి ఆహ్వానం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



ఈనెల 13 నుండి 19వ తేదీ వరకు దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరా గాంధీ స్టేడియం కాంప్లెక్స్‌లో అట్టహాసంగా జరగనున్న ఖోఖో వరల్డ్ కప్ -2025 వేడుకలకు హాజరుకావాలని డిప్యూటీసీఎం మల్లు భట్టివిక్ర మార్కను తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఆహ్వానించారు. సోమవారం ప్రజా భవన్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను చైర్మన్ జంగా సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఢిల్లీలో జరగనున్న ఖోఖో వరల్డ్ కప్-2025 జరిగే వేడుకల్లో 24 దేశాల నుండి 600 మంది క్రీడాకారులు పాల్గొనున్నారన్నార. ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ,ఖో ఖో తెలంగాణ సెక్రటరీ కృష్ణమూర్తి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాజీపేటలో సీఎం దిష్టి బొమ్మ దగ్ధం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



సీఎం దిష్టిబొమ్మను కాజీపేటలో సోమవారం దగ్ధం చేశారు. రేవంత్‌రెడ్డి వరంగల్ ఆర్ట్స్ కాలేజీ మైదానంలో రూ.15వేలు ప్రకటించి నేడు రైతులకు రూ. 12వేలు ఇస్తామని రైతులను మోసం చేసినందుకు సోమవారం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బేట శ్రీనివాస్, ఎండీ.అఫ్జల్, బరిగేల వినయ్ ,కొంద్రా శంకర్, ఎండీ.సోని, మాతంగి మోహన్, ఎండీ.హుస్సేన్, సిరిపాక కాళేశ్వరం, శ్రీకాంత్‌కుమార్, మంద శ్రీనివాస్, నయీమ్‌జుబేర్, రాబర్ట్, మాచర్ల ప్రభాకర్, సుంచు రఘురామ్, గొర్రె సంతు ,బొడ్డు శ్రీను, అబ్దుల్ రెహమాన్, నార్లగిరి రమేష్, బాచి చందర్ తదితరులు పాల్గొన్నారు.

చైనా మాంజాను వాడితే కఠిన చర్యలు

- హసన్‌పర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చేరాలు

నవతెలంగాణ-హసన్ పర్తి



పక్షులకు, వాహనదారులకు,రోడ్డుపై వెళుతున్న ప్రజలకు హాని కలిగించే ప్రభుత్వ నిషేధిత చైనా మాంజాతో ఎవరైనా పతంగులు ఎగుర వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ చేరాలు హెచ్చరించారు. ఎవరైనా చైనా మాంజాను వినియోగించినా, అమ్మినా అమ్మకపు దారులపై చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మకపుదారుల,వినియోగదారుల సమాచారాన్ని డయల్ 100 ద్వారా కానీ, హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ కు 87126 85124, 87126 85015 ఫోన్ ద్వారా సమాచారం అందించాలని సీఐ చేరాలు తెలిపారు.

ఒత్తిడి లేకుండా చదివి పరీక్షలు రాయాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో చదివి,ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ప్రవహిద్ అన్నారు.సోమవారం హసన్ పర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ లో మానసిక అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పరీక్షల ఒత్తిడి,మాదక ద్రవ్యాల వినియోగం,కెరియర్ మేనేజ్మెంట్ పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవహిద్, డాక్టర్ భరత్, సూపర్వైజర్లు లచ్చులు, హెల్త్ అసిస్టెంట్ సంతోష్ కుమార్, ఎఎన్ఎం విజయ, ఆశ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

మహార్యాలీతో మల్లన్నకు బండారి


నవతెలంగాణ-ఐనవోలు



శ్రీమల్లికార్జునస్వామి వారికి అమ్మ వాళ్లకు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సేవా ట్రస్టు, సభ్యులు, మహబూబాబాద్ వారు వారి ఇంటి నుండి బండారి,పట్టు వస్త్రాలు తీసుకు వచ్చి ఐనవోలులోని శ్రీ హనుమాన్ దేవాలయం నుండి శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం వరకు మహా ర్యాలీ తో వచ్చి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఈవో అద్దంకి నాగేశ్వరరావు, ఉపప్రధాన అర్చకులు రవీందర్, ఎస్ఐ పస్తం శ్రీనివాస్,సేవా సమితి అధ్యక్షుడు జి.నవీన్, ఉపాధ్యక్షులు డి.సుజాత, కార్యదర్శి కె.లీలావతి, యాదగిరి, ప్రభుకుమార్, కౌశిక్, ప్రశాంతి పాల్గొన్నారు.

చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఎల్కతుర్తి



ఇద్దరు వ్యక్తుల మధ్య జరుగుతున్న తగాదాను ఆపేందుకు యత్నించిన వ్యక్తి గాయాలతో ఆసు పత్రిలో చికిత్సపొందుతూ మృతిచెందాడు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని దామెర గ్రామశివారులో 10 రోజుల క్రితం ధర్మసాగర్ మండలంలోని సోమదేవరపల్లికి చెందిన పాలకుర్తి వినోద్, గడ్డం రఘు, సూరారం గ్రామానికి చెందిన సింగరవేని ఐలయ్యల మధ్య తోపులాట జరుగుతుండగా అటుగా వెళుతున్న ఆటోడ్రైవర్ బూరరాజు(40) అనేవ్యక్తి ఇరువర్గాలను సముదాయించేందుకు యత్నిస్తుండగా ఐలయ్య ఒక్కసారిగా రాజును తోసివేయగా రోడ్డుపై పడిపోవడంతో తలకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు, కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎంకు తరలించగా వైద్యుల సూచనల మేరకు నిమ్స్‌కు తరలించగా చికిత్సపొందుతూ సోమవారం మృతిచెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు సీఐ పులి రమేష్ ఇరువర్గాలపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నారు.మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

బావిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-కమలాపూర్

మండలంలోని మర్రిపల్లిగూడెం శివారులో ఎలిమి ఐలయ్య వ్యవసాయ భూమి వద్ద ఒక గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్లు సిఐ హరి కృష్ణ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వ్యవసాయ బావిలో గుర్తుతెలియని మహిళ మృతదేహంఉందనే సమాచారం రావటంతో సం ఘటన స్థలానికి కాజీపేట ఏసిపి తిరుమల్ పరిశీలించారు. మృతదేహం ఆనవాళు పుర్రె, నల్లనిజుట్టు, ఎముకలు, లేతపసుపు రంగు చీర, ఆకుపచ్చ రంగు జాకెట్, నీలం రంగులంగా కలదు. పంచాయతీ కార్యదర్శి మరుపాక ఆహారత్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు సిఐ తెలిపారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండల మాజీ వైస్ ఎంపీపీ కడారి సదానందం తల్లి కడారి రాజమ్మ మృతిచెందగా, ఆయన కుటుంబాన్ని, పీసీసీ సభ్యులు అశోక్‌రెడ్డి, కాంగ్రెస్ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు సంతా జీ, కాంగ్రెస్ మండల యువజన అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్, మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి, రమణారెడ్డి, రాజేందర్, రాంసింగ్, ప్రభాకర్, మహేం దర్, రాజేశ్వర్‌రావులు తదితరులు ఉన్నారు.

చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు కెనాల్ పనుల అడ్డగింత



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలో నిర్మిస్తున్న చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు కెనాల్ పనులను సోమవారం ఎలికేశ్వరం గ్రామ రైతులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తాము సాగు చేసుకుంటున్న భూముల్లో తమకు సమాచారం ఇవ్వకుండా యంత్రాలతో చిన్న కాలేశ్వరం కెనాల్ పనులను చేస్తున్నారనిరైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు పోలీసులను పెట్టి అక్రమంగా భూములను లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో చేసిన సర్వే కాకుండా ఇప్పుడు కొత్తగా సర్వే పేరుతో దళితుల భూములను లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని, ఎట్టి పరిస్థితుల్లో తమ భూములు ఇవ్వబోమని స్పష్టం చేశారు. నష్టపరిహారం చెల్లించకుండా తమ భూములు లాక్కుంటే చావడానికి అయినా సిద్ధంగా ఉన్నామని, పనులను అడ్డుకొని నిరసన తెలుపుతున్నారు. ప్రస్తుత మార్కెట్ విలువ కంటే రెండింతలు నష్టపరిహారం చెల్లించిన తరువాతనే పనులను చేపట్టాలని డిమాండ్ చేశారు.

యాసంగి పంటకు లక్నవరం నీటి విడుదల



నవతెలంగాణ-గోవిందరావుపేట

యాసంగి పంట సాగుకు మండలంలోని లక్నవరం చెరువు నుండి సోమవారం నీటిని విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ ఏఈ క్రాంతి కుమార్ మాట్లాడుతూ లక్నవరం ఆయకట్టు యాసంగి పంట సాగు రబీ తైబంది తీర్మానం ప్రకారం నర్సింహులు కాలువ (3050 ఎకరాలకు) శ్రీరాంపతి కాలువలకు (1100 ఎకరాలకు) నీరు ఇవ్వడం జరిగిందన్నారు. తైబంది తీర్మానానికి విరుద్ధంగా, కాలువల మీద మోటార్ల ద్వారా అక్రమ సాగు చేయవద్దని ఇంతకుముందే అక్రమసాగుదారులను హెచ్చరించారు. అక్రమసాగు చేసినట్లయితే మోటార్లను జప్తు చేయడంతో పాటు, అక్రమ సాగుదారులపైన కేసులు పెట్టబడును అని తీవ్రంగా హెచ్చరిస్తున్నామన్నారు. వచ్చే వేసవి దృష్ట్యా రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు.



రైతును రాజు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

రూ.50లక్షల డీఎంఎఫ్టి నిధులతో

ఆయకట్ట రోడ్డు పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-రేగొండ

రైతును రాజుగా చూడడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో రూ.50 లక్షల డీఎంఎఫ్టి నిధులతో రైతులకు ఆయకట్టు రోడ్డు నిర్మాణ పనులకు ముఖ్య అతిథిగా హాజరై పనులను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామని అన్నారు. రైతు భరోసా కూడా సంక్రాంతి తర్వాత ఇస్తామని గుర్తు చేశారు.ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం ఆడబిడ్డలకు మహాలక్ష్మి పథకం, రైతులకు రైతు రుణమాఫీ, గ్యాస్ సబ్సిడీని అందిస్తున్నామని ఆయన అన్నారు. ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపాలతో ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపించారు. రైతులు పొలాల వద్దకు వెళ్లేందుకు రోడ్లు కూడా నిర్మిస్తున్నామని రైతును అన్ని విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. రైతును అన్ని విధాలుగా ఆదుకునేందుకు సీఎం రేవంత్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నా్రని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ విజన్ రావు, ఎస్ ఎస్ ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్ రావు, డాక్టర్ అప్పల సుధాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, కాంగ్రెస్ నాయకులు మోడెం ఉమేష్ గౌడ్, పున్నం రవి, ఐలి శ్రీధర్ గౌడ్, పత్తి ప్రభాకర్, మైస బిక్షపతి, పట్టెం శంకర్, మట్కా సంతోష్, ప్రతాపరెడ్డి, పోనుగోటి బ్రహ్మం, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక అక్షరాస్యతతో పేదరిక నిర్మూలన

జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాంరెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సంక్షేమ పథకాల పట్ల అవగాహన కలిగి వున్నప్పుడే పేదరిక నిర్మూలన సాధ్యం అవుతుందని ఆర్థిక అక్షరాస్యత, ఆర్థిక క్రమశిక్షణ పేదరికాన్ని పోగొడుతుందని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాంరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ మండల సమైక్య కార్యాలయంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) సంయుక్త ఆధ్వర్యంలో పేదరిక నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జయరాం రెడ్డి హాజరై మాట్లాడుతూ... జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ (డిఆర్‌డిఏ) ఆధ్వర్యంలో వివిధ రకాల అభివృద్ధి పథకాలు అమలు చేయబడుతున్నాయని, మహిళల ఆర్థిక అభివద్ధి స్వేచ్ఛ కోసం పథకాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక, డిఆర్‌డిఏ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గోవిందరావు, డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్లు నారాయణ, సోమయ్య, ఎపిఎం రతన్‌సింగ్, సిసిలు విజయలక్ష్మి, సంతోష్, అమరేందర్, మండల్ సమాఖ్య మరియు గ్రామా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కేటీపీపీ ఉద్యోగులకు జాతీయ అవార్డు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌లో పని చేస్తున్న ముగ్గురు ఉద్యోగులు జాతీయ అవార్డులు అందుకున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు అందుకున్న జర్పుల చందన్‌సింగ్. డివిజనల్ ఇంజనీర్ కొండికొప్పుల అనిల్‌కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్, తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం జెన్ కో అధ్యక్షులు ఎలకంటి రఘోత్తంకు కార్మికరత్న జాతీయ అవార్డు-2024కు గాను అందుకున్నారు. జనవరి 5వ తేదిన హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమి 8వ తెలంగాణ రాష్ట్ర కాన్ఫరెన్స్‌లో బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సంధర్భంగా నల్లా రాధాకృష్ణ మట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమి వారు ప్రతి ఏటా ప్రజాఉద్యమకారులకు, సంఘ సేవకులకు, కవులకు, రచయితలకు, స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలోని 31జిల్లాల నుండి సుమారుగా 300మంది డెలిగెట్స్ ఈ కాన్ఫరెన్స్‌కు హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యం. గౌతమ్, అవార్డు సెలెక్షన్ కమిటీ సభ్యులు సేవా రత్న అవార్డు గ్రహీత బొమ్మకంటి రాజేందర్, చిలువేరు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

చైనా మాంజాలను విక్రయిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-చిట్యాల



చైనా మాంజాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రవణ్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని ఆయా గ్రామాల్లో చైనా మాంజాల అమ్మకాలపై కిరాణా షాపుల్లో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా కొన్ని షాపుల్లో చైనా మాంజాలు దొరకడంతో వాటిని సీజ్ చేసి ధ్వంసం చేసినట్టు ఎస్సై తెలిపారు. చైనా మంజను ఇక ముందు ఎవరైనా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వాటి వల్ల గతంలో కొన్ని అవాంఛనీయ ఘటనలు జరిగాయని, ప్రజలు అలాంటివి వాడకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జమిలి ఎన్నికలు దేశానికి ప్రమాదం

రాజ్యాంగాన్ని బలహీనపరచాలన్నదే బిజెపి కుట్ర

సిపిఐ(ఎం) పోలీట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు

నవతెలంగాణ-భూపాలపల్లి



కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న జమిలి ఎన్నికలతో దేశానికి ప్రమాదం పొంచి ఉందని, రాజ్యాంగాన్ని బలహీన పరచాలని బిజెపి కుట్ర చేస్తోందని సిపిఐ (ఎం)పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. సోమవారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 5రోజు జరిగిన జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు రాఘవులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దేశంలో హత్యలు అత్యాచారాలు, దాడులు అధిక మయ్యాయని వివరించారు. నిరుపేదలకు ఆర్థికపరమైన పరిస్థితులు ఎదురవు తున్నాయని, పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు దేశ సహజ సంపదను అప్పగించడానికి బిజెపి ఎత్తుగడలను ప్రదర్శిస్తుందన్నారు. దేశంలో సామాన్యులు కోలుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. నిరుపేదలకు సరైన విద్య, వైద్యం అందించలేక కాలయాపన చేస్తుందన్నారు. దేశ ప్రజలపై జీఎస్టీ, విద్యుత్తు చట్టం 2003 సవరణ కార్పొరేట్ల రాయితీల పైన దష్టి పెట్టి మత రాజకీయాలను ప్రోత్సహిస్తుందని ఆరోపించారు. మతరాజ్య స్థాపనలో భాగంగానే జెమిలి ఎన్నికలు ఒకే దేశం ఒకే ఎన్నిక అనే విధానం తీసుకొస్తుందని దీని వలన కింది నుంచి జాతీయస్థాయి వరకు సమస్యలు వచ్చినప్పుడు దేశంలో ఐదేళ్లపాటు రాజరిక వ్యవస్థ కొనసాగుతుందన్నారు. మతరాజ్యం అనే కుట్రలో రాజు అనే వ్యక్తిని చూపిస్తూ ఈ రాజ్యాన్ని ప్రజల ఆర్థిక వ్యవస్థ మీద దెబ్బకొట్టి రాచరిక వ్యవస్థను తీసుకురావాలని బిజెపి కోరుకుంటుందని దీనిని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఒక దశలోనే పరిపాలన సౌలభ్యాల కోసం ప్రజలు తిరగబడకుండా పదేపదే మత రాజకీయాలను దేశంలో సష్టిస్తూ నిరుద్యోగ శాతాన్ని పెంచి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా ఉన్మాదులుగా తయారు చేసేందుకు వాళ్లను ఒక రిజర్వ్ ఫోర్స్‌గా ఉంచే కుట్ర జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కూడా కనీసం విద్యా వైద్యం లేని గ్రామీణ ప్రాంతాలు ఉన్నాయని జెమిలి ఎన్నికలు వస్తే రాష్ట్రాల హక్కులు హరిస్తాయని వివరించారు. దేశంలో ఉండేటటువంటి ఖనిజ, సహజ సంపదను దాదాపు లక్ష కోట్లకు పైగా ఉన్న ప్రభుత్వ భూమిని కార్పోరేట్లకు కట్ట పెట్టేందుకే కుట్ర పన్నుతుందన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అమెరికా సామ్రాజ్య వాదానికి మోకరిల్లి అగ్రరాజ్యం అమెరికా చెప్పింది వింటూనే దేశాన్ని ఆర్థిక సంక్షోభంలోకి తీసుకుపోయే విధంగా ప్రభుత్వ పాలన ఉందన్నారు. దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు సిపిఐ (ఎం) పార్టీ పూర్తిస్థాయిలో శ్రమిస్తుందన్నారు. భవిష్యత్తులో కూడా సిపిఐ (ఎం) పార్టీ గ్రామ శాఖల నుంచి జాతీయస్థాయి వరకు బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. వివక్షకు గురవుతున్న దళిత గిరిజన మహిళ కార్మిక రైతులు శ్రామికులు విద్యార్థి యువజన రంగాలను బలోపేతం చేసేందుకు ఉద్యమాలను చేయబోతున్నట్లు తెలిపారు. బిజెపి ప్రభుత్వం జెమిలి ఎన్నికల నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బందు సాయిలు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెన్నూరి రమేష్, గుర్రం దేవేందర్, జిల్లా కమిటీ సభ్యులు ఆత్మకూరు శ్రీకాంత్, సంఘం ప్రీతి, ఆకుదారి రమేష్, లతో పాటు 50 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

సమాజ అభివృద్ధిలో పత్రికలు భాగస్వామ్యం కావాలి

భూపాలపల్లి ఆర్డీఓ మాలోతు మంగీలాల్

నవతెలంగాణ 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భూపాలపల్లి



సమాజ అభివృద్ధిలో పత్రికలు భాగస్వామ్యం కావాలని భూపాలపల్లి ఆర్డీఓ మాలోతు మంగీలాల్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో ప్రముఖ దినపత్రిక 'నవతెలంగాణ' 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికలు సామాజిక బాధ్యతతో ప్రజా సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, సామాజిక సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. కథనాల ద్వారా ప్రజలను చైతన్యం పరుస్తూ, విజ్ఞానం అందించే బాధ్యత పత్రికలపై ఉందన్నారు. నిరంతరం ప్రజా సమస్యలపై స్పందించాలని, అప్పుడే పత్రికలకు సరైన గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రజల, అభివద్ధి, శ్రేయస్సు కోసం పాటు పడుతున్న నవతెలంగాణ దిన పత్రిక ప్రజల మన్నలను పొందుతూ, మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పత్రికా యాజమాన్యానికి, విలేకరులకు, అధికారులకు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి తహసిల్దార్ వి. శ్రీనివాసులు, ఆర్ఐ రామస్వామి, నవతెలంగాణ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎర్రం సతీష్‌కుమార్, భూపాలపల్లి టౌన్ రిపోర్టర్ పుల్ల సృజన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై స్పందించే పత్రిక 'నవతెలంగాణ'

భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ టి. రాజేశ్వర్

నవతెలంగాణ 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భూపాలపల్లి



నిరంతరం ప్రజా సమస్యలపై స్పందించే ఏకైక పత్రిక నవతెలంగాణ దినపత్రిక అని భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ టి. రాజేశ్వర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ప్రముఖ దినపత్రిక నవతెలంగాణ-2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాయితీగా, నిర్భయంగా, నిష్పక్షపాతంగా సమస్యల పట్ల అవగాహనతో అవినీతి అక్రమాలను వెలికితీస్తున్న పత్రిక నవతెలంగాణ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల కార్మిక, కర్షక పక్షపాతిగా వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటు పడే దినపత్రిక నవతెలంగాణ దినపత్రిక అని అభివర్ణించారు. రానున్న రోజుల్లో పత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పత్రిక యాజమాన్యానికి విలేకరులకు, పాఠకులకు, అధికారులకు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దాట్ల శ్రీనివాస్, మున్సిపల్ టిపిఓ అవినాష్, ఆర్ఐ భాస్కర్, సానిటరీ ఇన్స్పెక్టర్ నవీన్, ఏఈ మానస, మేనేజర్ రమేష్, నవతెలంగాణ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎర్రం సతీష్‌కుమార్, భూపాలపల్లి టౌన్ రిపోర్టర్ పుల్ల సృజన్, తదితరులు పాల్గొన్నారు.

రామప్ప పర్యటక ప్రాంత అభివృద్ధి ,

సాస్కి ప్రాజెక్టుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్

నవతెలంగాణ-ములుగు

రామప్ప పర్యటక ప్రాంత అభివృద్ధి ప్రసాద్, సాస్కి ప్రాజెక్టుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలనీ పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్ అన్నారు. సోమవారం ములుగు జిల్లా పర్యటనలో భాగంగా వెంకటపూర్ మండలం పాలంపేటలోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్ప దేవాలయాన్ని పర్యాటక సాంస్కృతిక యువజనుల ఆర్కియాలజీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ స్మితా సబర్వాల్ చేరుకోగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పూల మొక్కను అందచేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రామప్ప దేవాలయం పరిధిలో జరగుతున్న ప్రసాద్, సాస్కి ప్రాజెక్టుల పనుల గురించి కలెక్టర్ వివరించారు. రామప్ప దేవాలయానికి విచ్చేసిన పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్ కు దేవాలయ వేద పండితులు సంప్రదాయాల వాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ రుద్రేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆలయ మండపంలో పట్టు వస్త్రాలతో సత్కరించి ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం ప్రసాద్ స్కీం ద్వారా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ పార్కింగ్, ఇంటర్ప్రిటేషన్ సెంటర్ పనులను పర్యవేక్షించి, రామప్ప హరిత కాటేజ్ లను సందర్శించారు. ఈ సందర్భంగా పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్ మాట్లాడుతూ యునెస్కో వరల్డ్ హెరిటేజ్ రామప్ప టెంపుల్ ఏరియా డెవలప్మెంట్ లో భాగంగా గత సంవత్సరం 60కోట్లు ప్రసాద్ స్కీమ్ లో మంజూరైన పనులు, ఈ సంవత్సరం సాస్కి స్కీం ద్వారా 73 కోట్ల నిధులు మంజూరైన సందర్భంలో రామప్ప పరిసర ప్రాంతాల్లో పర్యాటకులకు ఏ విధమైన ఫెసిలిటీస్ ఉంటే ఎక్కువ పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాట్లు ఉండాలని సలహాలు సూచనలు చేశారు. కాంట్రాక్టర్స్ పిలిచి బాగా చేస్తున్నారనీ, టైంలో పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని సూచించారు.రామప్ప టెంపుల్‌కి వెళ్లే దారిలో తూర్పు ద్వారానికి వెళుతున్న క్రమంలో ఉన్న రోడ్డుని వెడల్పు చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. రామప్ప విశిష్టతను హెరిటేజ్ని ప్రతిబింబించే విధంగా ఎంట్రెన్స్ గేటు మరియు సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని టూరిజం ఎండి కి సూచించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివద్ధి సంస్థ తెలంగాణ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి, ప్రభుత్వం హెరిటేజ్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ లక్ష్మీ పర్యాటక అభివృద్ధి సంస్థ ఇంజనీర్స్ జనరల్ మేనేజర్, ప్రాజెక్టు కన్సల్టెంట్స్ సత్యనారాయణమూర్తి క్షేత్ర కన్సల్టెన్సీ, కేంద్ర పురావస్తు శాఖ అధి కారులు డాక్టర్ హెచ్‌ఆర్ దేశాయ్, డిప్యూటీ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్, డాక్టర్ రోహిణి పాండే, అసిస్టెంట్ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్ పాల్గొన్నారు.



పర్యాటకులను ఆకర్షించేల బ్లాక్ బెర్రీ దివి

పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్

నవతెలంగాణ-తాడ్వాయి

పర్యాటకులను ఆకర్షించేలా బ్లాక్ బెర్రీ ఇసుక దివిలో అద్భుతం అని మతి పోగుడుతున్న బ్లాక్ బెర్రీ ఐలాండ్ అని పర్యాటక సాస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్ అన్నారు. సోమవారం రాత్రి తాడ్వాయి మండలంలోని మొండ్యాల తొగు సమీపంలోనీ బ్లాక్ బెర్రీ దీవిని పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, పర్యాటక అభివృద్ధి సంస్థ తెలంగాణ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి లతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతిని ఆస్వాదిస్తూ పర్యాటకులకు ఆహ్లాదం కలిగించే విధంగా, పర్యాటకులను ఆకర్షించే విధంగా, అన్ని ఏర్పాట్లు ఉన్నాయని చాలా బాగా ఏర్పాట్లు చేశారనీ కలెక్టర్‌ను అభినందించారు. ఆమె వెంట వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



గుడిసెల తొలగింపును అడ్డుకున్న సీపీఐ(ఎం)

తహసీల్దార్‌ను అడ్డుకున్న గుడిసె వాసులు

నవతెలంగాణ-వాజేడు

గత సంవత్సర కాలంగా గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న గుడిసెవాసుల గుడిసెలు తొలగించాలని రెవెన్యూ అధికారులు ఒత్తిడి చేయడంతో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులను అడ్డుకున్నారు. నెలలుగా నివాసం ఉంటున్న పేద ప్రజలకు హక్కుపత్రాలు ఇచ్చేది పోయి, ప్రభుత్వం తరపున ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాల్సిన మీరే ఖాళీ చేయాలని, ఒత్తిడి చేయడం సరైనది కాదని అటువంటి ఆలోచన విరమించుకోవాలని, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పేదలు రెవెన్యూ అధికారులను అడ్డుకున్నారు. గోదావరి వచ్చిన ప్రతిసారి అధికారులు గ్రామాలకు వచ్చి ఖాళీ చేయాలని మమ్మల్ని ఒత్తిడి చేసి, పునరావాస కేంద్రాలకు తీసుకెళ్తున్నారని, ముంపు లేని ప్రాంతానికి వచ్చి గుడిసెలు వేసుకుంటే ఇక్కడ ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్నారని, మమ్మల్ని అక్కడ ఉండనివ్వరు ఇక్కడ ఉండనివ్వరని పేదలు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తాహసిల్దార్ నిలదీశారు. కారు చీకట్లో నీటి వసతి లేకున్నా వర్షానికి ఎండకి ఇక్కడే ఉంటున్నామని మా బాధలు కష్టాలు పట్టించుకోకుండా వచ్చిన ప్రతిసారి ఖాళీ చేయాలని మమ్మల్ని ఒత్తిడి చేయడం సరైంది కాదని గుడిసె వాసులు రెవెన్యూ అధికారులను నిలదీశారు. చేయగలిగింది ఏమి లేక రెవిన్యూ అధికారులు అక్కడి నుంచి వెనుతిరిగి వెళ్లిపోయారు. అనంతరం జరిగిన సభలో సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు మాట్లాడుతూ ఇంటి జాగాలేని పేదలకు ఇంటి జాగా ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఒకపక్క చెబుతూ గుడిసెలో వేసుకున్న పేదలను ఖాళీ చేయాలని మరోపక్క ఒత్తిడి చేస్తుందని, చెప్పేదొకటి చేసేది ఒకటని, కాంగ్రెస్ ప్రభుత్వ తీరు వారు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇకనైనా ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలు అమలు చేయాలని గుడిస వాసులకి ఇంటి అక్కు కల్పించడంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి మౌలిక సౌకర్యాలు కల్పించాలని వారు మాట్లాడుతూ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దామోదర్, గుగ్గిళ్ళ దేవయ్య,బచ్చుల కష్ట బాబు, పాయంకుమారి, కారం నాగేశ్వరరావు, ప్రవీణ్, నరేష్ పూనం కష్ట బాబు,తల్లడి ఉదయ,శాంత కుమారి,బొల్లె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



సమగ్ర శిక్ష, సీఆర్టీల సమస్యలు పరిష్కారించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి

నవతెలంగాణ-ములుగు

కెజిబివి సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు, ఆశ్రమ పాఠశాలల్లో సీఆర్టీల సమస్యలు పరిష్కారించాలనీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి అన్నారు.బారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), ములుగు మండల ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక జిల్లా కేంద్రంలో సోమవారం ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు, రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్, రీయంబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని, కెజిబివిలలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులకు, ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న సీఆర్టీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలిజేస్తుందని అన్నారు. తక్షణమే తమ న్యాయమైన డిమాండ్స్ పరిష్కారించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, పాఠశాలల్లో స్కావెంజర్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఎస్ఎఫ్ఐ మండల నూతన కమిటీ ములుగు మండల అధ్యక్షులుగా సాదు రాకేష్, మండల ప్రధాన కార్యదర్శిగా దీగొండ భరత్, మండల ఉపాధ్యక్షులుగా మోర లక్ష్మణ్, రమేష్, సహాయ కార్యదర్శిగా సాయి చరణ్, కమిటీ సభ్యులు, ముష్రఫ్,అరుణ్,రాజ్ కుమార్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



మెగా జాబ్‌మేళా సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ దివాకర

నవ తెలంగాణ-గోవిందరావుపేట

పీఎస్ఆర్ గార్డెన్స్‌లో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ మెగాజాబ్ మేళాను నిరుద్యోగులైన యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. మండలంలో జిల్లా గ్రామీణాభివద్ధి-ఈజీఎంఎం హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్‌మేళా నేపథ్యంలో సోమవారం పీఎస్ఆర్ గార్డెన్స్ చల్వాయిలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పర్యిలించి, అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన 50 ప్రత్యేకమైన డైరెక్ట్ ప్లేస్మెంట్ ఇచ్చే కంపెనీలకు, ప్రత్యేకమైన స్టాల్స్‌ను ఏర్పాటు చేసి, శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించే స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలుపుతూ జాబ్ మేళాకు వచ్చే యువతకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తూ, వచ్చిన యువతకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. నేడు నిర్వహించనున్న మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీ యువకులు హాజరై వివిధ కంపెనీ లలో ఉద్యోగం పొందే విధంగా, మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఏ సంపత్ రావు, డిపిఎం ఏ సతీష్, ఏపీఎం డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

8న గట్టమ్మ దేవాలయం ఉండి లెక్కింపు

నవతెలంగాణ- ములుగు

ములుగు మండలంలోని జాకారం గ్రామంలో గల గట్టమ్మ దేవాలయం హుండీ లెక్కింపు ఈ నెల 8న బుధవారం ఉదయం 11గంటలకు ఆలయ ఆవరణలో నిర్వహించనున్నట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి బిల్లా శ్రీనివాస్ సోమవారం తెలిపారు. ఆసక్తి గల భక్తులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనగలరని ఆయన కోరారు.

ప్రజావాణి దరఖాస్తులపై అలసత్వం తగదు

● కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ప్రజావాణికి వచ్చే దరఖాస్తులపై అలసత్వం తగదని కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి ఆయన వివిధ సమస్యలతో వచ్చే ప్రజల నుంచి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా 57అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తుల పరిష్కారం దిశగా అత్యంత ప్రాధాన్యతతో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదే విధంగా అర్జీలు పెండింగ్‌లో లేకుండా త్వరితగతిన పరిష్కరించి, పూర్తిచేయాలని సంబంధితశాఖల అధికారులను ఆదేశించారు. మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం తప్పనిసరిగా నిర్వహించాలని, అందుకు తగ్గట్లుగా ప్రచారం చేపట్టాలని ఆదేశించారు.

ఈ ప్రజావాణిలో జనగామ, ఘన్‌పూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని,హనుమాన్‌నాయక్, ఆర్డీవోలు గోపీరాం,వెంకన్న, డిప్యూటీ జెడ్పీ సీఈఓ సరిత, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డిఎఓ రామారావు నాయక్, సీపీఓ పాపయ్య, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా నైపుణ్యాన్ని ప్రోత్సహించేందుకే కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-పాలకుర్తి



గ్రామీణ క్రీడాకారుల్లో దాగివున్న నైపుణ్యాన్ని ప్రోత్సహించేందుకే కబడ్డీ పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఎస్ఐ దూలం పవన్ కుమార్ అన్నారు. సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఈనెల 15,16 తేదీల్లో మండలంలోని నారాబోయినగూడెం శివారు నలిగానితండాలో నిర్వహించే నియోజకవర్గస్థాయి కబడ్డీ పోటీల వాల్ పోస్టర్‌ను సేవాలాల్ సేన జిల్లా అధికార ప్రతినిధి ప్రవీణ్‌నాయక్‌తో కలిసి సోమవారం ఎస్సై పవన్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల తండాలో నియోజకవర్గస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలు స్నేహభావాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు. కబడ్డీపోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని, పోటీల్లో ప్రతిభను కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సతీష్, హుస్సేన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సోమారపు వెంకన్నకు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జాతీయ అవార్డు

నవతెలంగాణ-కొడకండ్ల



గత 30 ఏళ్లుగా సమాజానికి అంకితభావంతో చేసిన సేవలను గుర్తించి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఆల్ ఇండియా బహుజన సాహిత్య అకాడమీ వారు నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జాతీయ అవార్డును మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన సోమవారపు వెంకన్న మాదిగకు ప్రదానం చేసి సత్కరించారు. కుల, మతాలకు అతీతంగా తన సమగ్ర సామాజిక సేవకు గుర్తింపు పొందిన సోమరపు వెంకన్న మాదిగ ఆరోగ్య సంరక్షణ, విద్య, సంక్షేమ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని విస్తృత గౌరవాన్ని పొందారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

నవతెలంగాణ-జనగామ



లయన్స్‌క్లబ్ జనగామ బి బాయ్స్ సభ్యురాలు జి.శిల్పకుమార్తె తన్వి పుట్టినరోజు పురస్కరించుకుని సోమవారం రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. ఈ సం దర్భంగా క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ డి.శివశంకర్‌రావు మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలు స్థితిగా ఉన్నవారు ఆడంబరంగా జరుపుకోకుండా ఆవ్యయాన్ని అవసరార్థులను ఆదుకోవడానికి వెచ్చించడం ద్వారా మనకు సంతృప్తి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కుర్నాల అనీల్‌కుమార్, క్లబ్ అడ్మినిస్ట్రేటర్, రీజియన్ సెక్రెటరీ కన్నా శ్రీనివాస్, మంగ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల వాసికి డాక్టరేట్

నవతెలంగాణ-కొడకండ్ల

కాకతీయ విశ్వవిద్యాలయం చేపట్టిన వాణిజ్య వ్యాపార నిర్వహణ విభాగంలో కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన సున్నపోజు క్రాంతి కుమార్ డాక్టర్ సాధించి సత్తా చాటారు. ఆయన డాక్టర్ సాధించడం పట్ల కొడకండ్ల మండల వాసులు స్నేహితులు ప్రముఖులు, విద్యావేత్తలు ప్రశంసలు అందజేశారు.

టీపీసీసీ అధ్యక్షుని కలిసిన విక్రంగౌడ్

నవతెలంగాణ-కొడకండ్ల



రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను కాంగ్రెస్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం నాయకులు బొమ్మగాని విక్రమ్ గౌడ్ మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లాఅధ్యక్షులు ఇప్పరాంరెడ్డి కోరారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన సంవత్సరడైరీ, క్యాలెండర్లను జనగామ, నర్మెట్ట ఎంఈవోలు రాజేందర్, అయిలయ్యలు సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్రశిక్ష ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ 25రోజులుగా కలెక్టర్ కార్యాలయాల ముందు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సమంజసంకాదన్నారు. ఇప్పటికైనా వారి సర్వీస్‌ను రెగ్యులరైజ్ చేసి టైంస్కేలువర్తింప జేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డి.దివాకర్ రెడ్డి, జిల్లా కమిటీసభ్యులు షరీఫ్, యాదయ్య, చొక్కయ్య గౌడ్, శ్రీనివాసాచారి, జగ్గారెడ్డి రాములు, శివరాం, శ్రీనివాస్, క్రిష్ణ, స్టీఫెన్, కమలాకర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ ధర్నా

నవతెలంగాణ-కొడకండ్ల



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందే రామోజీఅన్నారు. సోమవారం రాష్ట్ర పిలుపు మాజీ మత్రి ఎర్రబెల్లి ఆదేశాలకు మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వరరావు, గాంధీనాయక్, సతీష్, ప్రేమ్‌కుమార్, శోభన్‌బాబు, సోమాని సైదులు , బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-కొడకండ్ల



ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డి చిత్రపటానికి సోమవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ స్టేట్ డైరెక్టర్ అందే యాకయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె ముంతల సోమనరసయ్య, ధర్మారపు బిక్షపతి, ధరావత్ రాజేష్ నాయక్, మసురం రవీందర్, పసునూరి మధుసూదన్, డైరెక్టర్లు,దేశగానీ నాగరాజు, వలబోజు రమేష్, బత్తుల వెంకన్న, గఫూర్, మాజీ డైరెక్టర్లు అందే, వెంకన్న, ధూలం, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సామాజిక బాధ్యతతో పనిచేయాలి : కలెక్టర్

● టీఎస్ యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-జనగామ



ఉపాధ్యాయులు సామాజిక బాధ్యతతో పనిచేసి విద్యార్థుల పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వానాబాషా షేక్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని కలెక్టర్‌చాంబర్లో టీఎస్‌యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు ఉద్యోగుల సంక్షేమంతోపాటు విద్యార్థుల ఎదుగుదలకు చేసే కృషిని కలెక్టర్ అభినందించారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడంతో పాటు గుణాత్మకమైన విద్యను అందించాలని కోరారు. అదేవిధంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్‌కుమార్, జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మడూరి వెంకటేష్, జిల్లా కోశాధికారి చిక్కుడు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు గూడెల్లి కృష్ణ, కష్ణమూర్తి, సైదాబాబు, శ్రీనివాస్, ఆగయ్య, వేణుమాధవ్, కృష్ణ, మహేష్, నాగరాజు, నవీన్, ఖాదర్‌పాషా, చిదురాల వేణుగోపాల్ పాల్గొన్నారు.

జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే 95 శాతం పూర్తి : కలెక్టర్

● ప్రతీ ఉద్యోగి సమయ పాలన పాటించాల్సిందే



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలో ఇప్పటివరకు ఇందిరమ్మ ఇళ్ల సర్వే 95 శాతం పూర్తయిందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్ సింగ్, ఎఎస్పీ పండారి చేతన్‌నితిన్‌లతో కలిసి కలెక్టర్ జిల్లా అధికారులందరితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 8న మధ్యాహ్నం 3 గంటలకు మహిళా సాధికారత, మహిళల హక్కులు, లైంగిక వేధింపుల నివారణ అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్న నేపథ్యంలో అధికారులు, అన్నిశాఖల కార్యాలయ సిబ్బంది, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, మండలస్థాయి సిబ్బంది తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరు కావాలని ఆదేశించారు. అలాగే పారిశుధ్య నిర్వహణలో భాగంగా ఐడీఓసీ పరిసరాలను, అన్ని శాఖల కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, జలుబు, దగ్గు,జ్వరంవంటివి విజంభించకుండా తగిన జాగ్రత్తచర్యలు పాటించాలని, ఫ్లోర్‌వారీగా కమిటీలను నియమించామని, అందుకు అనుగుణంగా శుభ్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. సర్వే ప్రక్రియలో జనగామ జిల్లా రాష్ట్ర స్థాయిలో 5వ స్థానంలో ఉందని వెల్లడించారు.మిగిలిన దరఖాస్తుదారుల సర్వేను వేగవంతంచేసి,ఏయే గ్రామాల్లో, మున్సిపాలిటీ పరిధిలో అయితే నిదానంగా సర్వే కొనసాగుతుందో గుర్తించి ఆయాగ్రామాలను మండల ప్రత్యేక అధికారులు క్షుణ్ణంగా పర్యవేక్షించి, త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఎవరైనా ఈ నియమాలను అతిక్రమిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈసమీక్షసమావేశంలో జనగామ, ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, డిప్యూటీ జెడ్పీ సీఈఓ సరిత, డీఆర్‌డీఓ వసంత, సీపీఓ పాపయ్య, డీఈఓ రమేష్, డీపీవో స్వరూప, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డీఏఓ రామారావునాయక్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులులు పాల్గొన్నారు.

ఆరు మాసాల్లోగా సాగునీరు అందించడమే లక్ష్యం : కడియం

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



ఆరు మాసాల్లోగా లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తిచేసి, వచ్చే వానాకాలం గోదావరి నీటితో ఈప్రాంతమంతా సస్యశ్యామలం చేయడమే లక్ష్యమని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జనగాం, హనుమకొండ జిల్లాల్లో వర్షాభావ ప్రాంతంలో 52 చెరువులకు సాగునీరు అందించేందుకు వీలుగా మూడు లిఫ్ట్‌ఇరిగేషన్ పథకాల నిర్మాణ పనులకు సోమవారం ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అదనపు ఆయకట్టుకు అవసరమైన నిధులు తెచ్చి, నియోజకవర్గంలో ప్రతీ ఎకరాకు సాగునీరు అందించే ప్రయత్నం చేస్తానని చెప్పారు. 30యేండ్ల క్రితం 1994నుండి ఉమ్మడి రాష్ట్రంలో ఇరిగేషన్ మంత్రిగా పనిచేశానని, ఇదే ప్రాంతానికి చెందిన ఇద్దరు చీఫ్ ఇంజనీర్ల సహకారంతో దేవాదుల ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టినట్లు గుర్తుచేశారు.

పీచర ప్రాంతంలో 220 కేవీ సబ్ స్టేషన్ మార్చి 31లోగా పూర్తి చేసి, నాణ్యమైన విద్యుత్ ను అందిస్తానని హామీ ఇచ్చారు. దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా రైతు పండించిన ప్రతీ క్వింటాకు రూ. 500లు బోనస్ ఇచ్చిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. ఈనెల 26నుంచి ఎకరాకు ఏడాది రెండుపంటలకు కలిపి రూ. 12వేల రైతు భరోసా అందించనున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ గుట్ట ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మండల అధ్యక్షులు గడ్డమీది సురేష్, ఇరిగేషన్ ఉన్నతాధికారులు, జిల్లా నాయకులు కేశిరెడ్డి లక్ష్మారెడ్డి, పోలేపల్లి రంజిత్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ మాదిరెడ్డి యశ్వంత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు రంగు రమేష్, మాజీ సర్పంచ్ కొంగరి రవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గత బీఆర్ఎస్ పాలకులకు పట్టని గ్రంథాలయాల దుస్థితి

● జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుడోజు రాంబాబు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రంథాలయాల్ని పట్టించుకోలేదని జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు విమర్శించారు. సోమవారం మండలంలోని శివునిపల్లి గ్రామంలోని గ్రంథాలయం సందర్శించారు. గ్రంథాలయ రిజిష్టర్లు, పోటీ పరీక్షల పుస్తకాలు, నవలలు, ఆధ్యాత్మిక పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు జ్ఞాన బండాగారాలని వివరించారు. ఎంపీ నిధులతో వచ్చే ఏడాదిలో నూతన భవన నిర్మాణ ఏర్పాటు చేసుకుందామన్నారు. జిల్లాలో పదిశాఖా గ్రంథాలయాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు ఉపయోగకరమైన పుస్తకాలు, కాంపిటీటీవ్ పరీక్షలకు అవసరమగు మెటీరియల్ అందుబాటులోకి తెస్తామన్నారు.

ఈకార్యక్రమంలో కాంగ్రెస్ యువజన నాయకులు లోనే శ్రవణ్ కుమార్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు తెల్లాకుల రామక్రిష్ణ, కొర్ర వెంకటేష్ నాయక్,యూత్‌కాంగ్రెస్ నాయకులు ఎస్‌కె.జానీబాబా, పొన్నరాజేష్ పాల్గొన్నారు.

జిల్లా తుది ఓటర్ల జాబితా విడుదల : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, సూచనల ప్రకారం, ప్రత్యేక సవరణ-2025లో భాగంగా, జనగామ జిల్లా పరిధిలోని 98-జనగాం, 99-స్టేషన్‌ఘన్‌పూర్ (ఎస్సీ), 100-పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ సోమవారం విడుదల చేశారు. 98-జనగాం అసెంబ్లీ నియోజకవర్గంలో 1,20,891 మంది పురుషులు, 1,25,069 మంది మహిళలు, 10మంది థర్డ్ జెండర్ కలిపి మొత్తం 2,45,970 సాధారణ ఓటర్లు ఉండగా, వీరిలో 7మంది పురుషులు, 1మహిళ ఎన్‌ఆర్‌ఐ ఓటర్లు. సర్వీస్ ఓటర్లలో 130 మంది పురుషులు, 6 మహిళలు కలిపి 136 మంది ఉన్నారని, 99-స్టేషన్‌ఘన్‌పూర్ (ఎస్సీ) అసెంబ్లీ నియోజకవర్గంలో 1,26,630 మంది పురుషులు, 1,30,723 మంది మహిళలు, 4 మంది థర్డ్ జెండర్ కలిపి మొత్తం 2,57,357 సాధారణ ఓటర్లు ఉండగా, వీరిలో 10 మంది పురుషులు ఎన్‌ఆర్‌ఐ ఓటర్లు, సర్వీస్ ఓటర్లలో 169 మంది పురుషులు, 4మహిళలు కలిపి 173 మంది ఉన్నారని, 100-పాలకుర్తి అసెంబ్లీనియోజకవర్గంలో 1,27,758 మంది పురుషులు, 1,30,543 మంది మహిళలు, 14మంది థర్డ్‌జెండర్ కలిపి మొత్తం 2,58,315 సాధారణ ఓటర్లు ఉండగా, వీరిలో 5మంది పురుషులు ఎన్‌ఆర్‌ఐ ఓటర్లు. సర్వీస్ ఓటర్లలో 151 మంది పురుషులు, 4 మహిళలు కలిపి 155 మంది ఉన్నారని వివరించారు. మొత్తం జిల్లావారీగా 3,75,279 మంది పురుషులు, 3,86,335 మంది మహిళలు, 28మంది థర్డ్‌జెండర్ కలిపి 7,61,642 సాధారణ ఓటర్లు ఉండగా, వీరిలో 22 మంది పురుషులు, 1మహిళ కలిపి 23 మంది ఎన్‌ఆర్‌ఐ ఓటర్లు. సర్వీస్ ఓటర్లలో 450మంది పురుషులు, 14 మహిళలు కలిపి 464మంది ఉన్నారని పేర్కొన్నారు. కాగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఆదేశాల ప్రకారం, పై ఓటర్ల జాబితాలను సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గాల్లోని అన్నిపోలింగ్ కేంద్రాల్లో, ఆర్‌డిఓ కార్యాలయాల్లో, తహసీల్దార్ కార్యాలయాల్లో, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కార్యాలయంలో ప్రచురించారు. ఓటర్లు తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందని ధృవీకరించుకోవాలని, ఏవైనా పొరపాట్లు లేదా మార్పులు అవసరమైతే సంబంధిత బూత్‌స్థాయి అధికారులను సంప్రదించాలని, అధికారిక ఎన్నికల వెబ్‌సైట్‌ను సందర్శించాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు.

రైతుల శ్రేయస్సుకోరే ఏకైక పార్టీ కాంగ్రెస్

● జనగామ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుంచి రాష్ట్రంలో అమలు చేయబోతున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, శ్రేణులు సోమవారం ఆర్టీసీ చౌరస్తాలో సంబరాలు చేసుకున్నారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్, డీసీసీఅధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సూచనల మేరకు రాష్ట్రప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులకు ధన్యవాదాలు తెలుపుతూ అన్నదాతలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు మద్దతుగా బాణా సంచాకాల్చి స్వీట్లు పంపిణీచేశారు. సీఎం, డిప్యూటీసీఎం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సంద్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం రూ.7లక్షల కోట్ల అప్పులు చేసినా, ఆదాయమార్గాలు కుంటుపడినా, తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో సైతం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ సీఎం రేవంత్‌రెడ్డి రైతురుణమాఫీ, ధాన్యానికి క్వింటాల్‌కురూ.500లు బోనస్, రైతులకు భరోసా కల్పిస్తున్నారని కొని యాడారు. నియోజకవర్గంలో అన్నిరంగాల అభివృద్ధి పనులకోసం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్, జిల్లామహిళా కాంగ్రెస్‌అధ్యక్షురాలు బడికె ఇందిర కృష్ణస్వామి,మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వంగాలకళ్యాణి,పిఎసిఎస్‌డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, కాంగ్రెస్ జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, పట్టణ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు జక్కుల అనిత పాల్గొన్నారు.

ఉచిత కుట్టు మిషన్లకు దరఖాస్తు

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

కుట్టుశిక్షణ పొందిన మైనారిటీ మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద ఉచితంగా కుట్టుమిషన్లు అందజేస్తున్నందున అర్హులైన మహిళలు ఈనెల 20వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి సోమవారం బి.రవీందర్ తెలిపారు. తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా కుట్టు శిక్షణ పొందిన మహిళలకు కుట్టు శిక్షణలో నైపుణ్యాన్ని అప్‌గ్రేడ్ చేయాలనే ఉద్దేశంతో ఉచితంగా కుట్టుమిషన్లు అందజేస్తుందన్నారు. అర్హులైన మహిళలు తమ దరఖాస్తులను టిజిఓబిఎంఎం వెబ్‌పోర్టల్ ద్వారా **tgobmms.cgg.gov.in** ద్వారా ఈనెల 20న సాయంత్రం 5గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆన్‌లైన్ ద్వారా సమ ర్పించిన దరఖాస్తులను కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి జనగామలో అందజేయాలన్నారు. మైనారిటీ కమ్యూనిటీకి చెందిన మహిళలు, విడాకులు, వితంతువులు, అనాథలు, ఒంటరి మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. వార్షికఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు కంటే తక్కువ, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల వరకు ఉండాలన్నారు. దరఖాస్తుదారుని వయోపరిమితి 18 నుండి 55ఏళ్ల మధ్య ఉండాలన్నారు. ఆధార్ కార్డు తప్పనిసరిగా జతచేయాలన్నారు. ఒక కుటుంబానికి ఒక కుట్టు మిషన్ ఇవ్వబడుతుందన్నారు. అభ్యర్థి తప్పనిసరిగా టైలరింగ్ కోర్సులో శిక్షణపొంది ఉండాలని, తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా శిక్షణ పొందిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. కుట్టు శిక్షణ ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలని, కనీస విద్యార్హత 5వ తరగతి గా పేర్కొన్నారు.

దరఖాస్తుదారు గత ఐదేళ్లలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి ఎటువంటి ఆర్థిక సహాయం పొందలేదని స్వీయ ప్రకటన ఇవ్వాలన్నారు. వివరములకు కార్యాలయం సమయంలో సంప్రదించాలన్నారు.

రైతులకు భరోసానిస్తున్న కాంగ్రెస్

నవతెలంగాణ-పాలకుర్తి



రైతులకు కాంగ్రెస్ పార్టీ భరోసానిస్తూ అండగా నిలిచిందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీల్లో భాగంగా ఈనెల 26 నుండి రైతులకు రైతుభరోసా, భూమిలేని రైతుకూలీలకు ఇందిరమ్మ భరోసా అందించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టడంతో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డిల ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో కాంగ్రెస్‌మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిగౌడ్‌తో కలిసి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ సబండ వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని విస్మరించిందని, వేలాదిమంది రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం బిఆర్ఎస్ ప్రభుత్వ తప్పిదాలేనని ఆరోపించారు. పండించిన పంటలకు మద్దతు ధర అడిగిన రైతులకు బీడీలు వేసిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వాన్నిదని విమర్శించారు.

ప్రజా సంక్షేమం కోసం పాటుపడేదే కాంగ్రెస్ ప్రభుత్వమని గుర్తు చేశారు. రైతుబంధుపేరుతో బడా పెట్టుబడుదారులకు బిఆర్ఎస్ కొమ్ము కాసిందన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. రైతులను మోసం చేసిన బిఆర్ఎస్ నాయకులకు రైతుల గురించి మాట్లాడే అర్హత లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు జలగం కుమార్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు లావుడియా భాస్కర్ నాయక్, మాజీ ఎంపీపీ గడ్డం యాకసోమయ్య, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి సలీం, పాలకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవరాయ వెంకన్న లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు హరీష్, వెంకన్న, కిషన్, సాయిలు, ఐలేష్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

రైతులను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ : బీఆర్ఎస్

నవతెలంగాణ-పాలకుర్తి







రైతులను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతులను, ప్రజలను మోసం చేసిందని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ విమర్శించారు. బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా మాజీ మత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి తో కలిసి నవీన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకుండా తుంగలో తొక్కిందని విమర్శించారు.ఎన్నికల ముందు ప్రతీ రైతుకు రైతుభరోసా సాయం కింద ఎకరాకు రూ.15,000 ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట మార్చి రైతులను మోసం చేసిందని విమర్శించారు. రూ.15 వేల రైతుభరోసా పెట్టుబడి సహాయాన్ని 12 వేలకు కుదించిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రైతు భరోసా హామీని వెంటనే అమలు చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలను మోసం చేయడంలో, హామీలను తుంగలో తొక్కడం లో కాంగ్రెస్ పార్టీకి సాధ్యమన్నారు. ప్రజలకు ఇచ్న హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కారుబోతుల వేణు, సొసైటీ మాజీ చైర్మన్ కటారి పాపారావు, నాయకులు మాటూరి యాకయ్య, దొంతమల్ల గణేష్, పుస్కూరి కళింగరావు, కత్తి సైదులు, ధారావత్ యాకూబ్ నాయక్ లతోపాటు నాయకులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం : రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్ ఆరోపించారు సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ పిలుపుమేరకు రైతుకు వ్యతిరేక విధానాలకు నిరసనగా ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడారు సాధ్యం కానీ హామీలను ప్రజలకు ఇచ్చి అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా తీవ్ర ఇబ్బందులు గురిచేస్తుందన్నారు ప్రజలు అన్ని గమనిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కామెడీ యాదగిరి గుడుగుల భాగ్యలక్ష్మి గత గల శ్రీహరి, చౌదర్పల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పుల : తెలంగాణ రైతాంగానికి సిఎం రేవంత్ రెడ్డి తీరని ద్రోహం చేశారని,రైతుభరోసా సాయాన్ని ఎకరానికి ఏటా రూపాయలు 15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి చివరకు12 వేలకు కుదించడం రైతులను నిలువునా వంచించడమేనని,తెలంగాణ రైతాంగం ఈ ద్రోహాన్ని క్షమించదని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి అన్నారు .కాంగ్రెస్ చేసిన మోసాన్ని గ్రామగ్రామాన ఎండగట్టేందుకు సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు అధిష్టానం పిలుపునివ్వడంతో మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని జనగామ-సూర్యాపేట రహదారి చౌరస్తాలో రోడ్డు పై సోమవారం బైఠాయించి ధర్నా,రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బస్వ మల్లేష్, చింత రవి, వంగ అర్జున్, రాంసింగ్ , చంద్రమౌళి, ఎల్లబోయిన గిరియాదవ్, బిఆర్ఎస్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,యువజన నాయకులు,కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

గొల్ల కురుమలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలి

జీఎంపీఎస్-2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-మహబూబాబాద్

గొల్ల కురుమలు ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాలలో ముందుండాలని మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్ యాదవ్, మహబూబాబాద్ దంత వైద్యురాలు వసుమతి యాదవ్, సీనియర్ న్యాయవాది కొంపెల్లి వెంకటయ్యలు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం, జిల్లా కోర్టు ముందు గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం (జీఎంపీఎస్) 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పయ్యావుల మల్లయ్య, బొల్లం అశోక్‌లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమలను విస్మరించకుండా ప్రోత్సాహం అందిస్తూ గొల్ల కురుమలు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గొల్ల కురుమలు ఉద్యోగ వ్యాపార రంగాలతోపాటు రాజకీయంగా కూడా చాలా వెనుకబడి ఉన్నారని, రానున్న రోజుల్లో గొల్ల కురుమలు అన్ని రంగాలతో పాటు రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్ ఎడ్ల వేణుయాదవ్, సీనియర్ నాయకులు ఆవుల శ్రీనివాస్, న్యాయవాదులు సంద కృష్ణ, కాసాని మౌనిక, దూదిమెట్ల మహేష్, వల్లపు యాదగిరి, గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం నాయకులు గంగ్రకోటి కుమార్, అమడగాని రఘు, కొమ్మనబోయిన యాకయ్య, గుడె రమేష్, ఉగ్గుల అశోక్, వెంకట్‌యాదవ్, దామోదర్, రేఖనవీన్, భట్టు శేఖర్, కొత్తపల్లి అశోక్, సోమనబోయిన లింగన్న, ఎడ్ల శ్రీను, దాసరి భరత్, సంద వెంకన్న, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

బడులను బలోపేతం చేద్దాం

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-మహబూబాబాద్

బడుగు, బలహీన వర్గాలు చదువుతున్న ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని డోర్నకల్ ఎంఈవో ఎ.లక్ష్మ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్, డైరీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ టీఎస్ యూటీఎఫ్ చేస్తున్న పోరాటాలు ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కాకుండా పాఠశాలలో బలోపేతం కావడానికి ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. సంఘాలు ఏవైనా విద్యార్థుల భవిష్యత్తు కోసం కార్యక్రమాలు నిర్వహించవలసిన అవసరాన్ని గుర్తించినప్పుడే ఆసంఘాల ఔన్నత్యం పెరుగుందని, యూటీఎఫ్ సభ్యులు పూర్తి కమిట్‌మెంట్‌తో పనిచేస్తారన్నారు. అనంతరం టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి బండి నరసింహారావు మాట్లాడారు, ఉపాధ్యాయుల సమస్యలే కాకుండా సామాజిక స్పృహతో యూటీఎఫ్‌గా ఎన్నో కార్యక్రమాలు చేస్తుందని అదేవిధంగా విద్యాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు .రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అలుగుబెల్లి నర్సిరెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించి ఉపాధ్యాయ సమస్యల కోసం నిరంతరం ప్రశ్నించే గొంతుకను చట్టసభల్లో పంపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో టీఎస్ యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి. వివేక్, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండీ. అబ్దుల్ అజీజ్, శివప్రసాద్, సాహెబ అలీ, సోమన బోయిన శ్రీను, శంకర్, రాములు అజయ్‌కుమార్, ఖాజా, చంద్రశేఖర్, బుచ్చయ్య, సీతారాములు రేణుక, అమీనా, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ ఎదుట సీపీఐ(ఎం) మహాధర్నా

ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలి



నవతెలంగాణ-మహబూబాబాద్

సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట నేడు(మంగళవారం) జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) పార్టీ మానుకోట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్నపుసోమయ్య పిలుపు ఇచ్చారు సోమవారం మహబూబాబాద్ గుమ్ముడూరు టూ శాఖ సమావేశం శాఖ కార్యదర్శి మట్టే నరేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించినారు, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మానుకోట మున్సిపల్ ఫ్లోర్ లీడర్, సూర్నపు సోమయ్య, వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజులు పాల్గొని మాట్లాడుతూ స్థానిక సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో మానుకోట పట్టణంలోని 36 వార్డులలో సర్వే నిర్వహించామని, ఈ సర్వే బృందానికి 26 రకాల స్థానిక సమస్యలను ప్రజలు సర్వే బృందం నోటీస్ కు తీసుకువచ్చారని తెలిపారు. ఈసమస్యలను పరిష్కరించాలని మంగళవారం మున్సిపల్ కార్యాలయం ముందు జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం)పార్టీ శాఖ నిర్మాణ బాధ్యులు చీపిరి యాకయ్య, పార్టీ సభ్యులు దైద సురేందర్, శాగంటి జమున, శాగంటి ముత్తయ్య, పడిశాల కుమారు, ఏర్పుల కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

జీపీ నిధులు గోల్‌మాల్ చేసిన తొర్రూరు ఎంపీడీవో

రూ. లక్ష 10 వేలు ఎంపీడీవో వ్యక్తిగత ఖాతాకు బదిలీ

సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో తిరిగి జమ

ప్రత్యేకాధికారి, జీపీ కార్యదర్శి సంతకాలు మార్చిన వైనం

ఎస్‌బీఐ బ్యాంకు అధికారుల నిర్వాకం బట్టబయలు..



నవతెలంగాణ-పెద్దవంగర:

ఆయన ఓ ఎంపీడీవో విధులు నిర్వహించేది తొర్రూరు మండలం. కాని పక్క మండలమైన పెద్దవంగర మండల పరిధిలోని బొమ్మకల్ గ్రామ పంచాయతీ నిధులు గోల్ మాల్ చేసి, రూ.లక్ష 10 వేలు తన వ్యక్తిగత ఖాతాకు నగదు బదిలీ చేసుకున్నాడు. ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తొర్రూరు ఎంపీడీవో ఆ నగదును తిరిగి జీపీ ఖాతాలో జమ చేసిన ఘటన సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పంచాయతీ కార్యదర్శి సురేందర్ తెలిపిన వివరాల ప్రకారం గత ఏడాది అక్టోబర్ నెలలో మొక్కల సంరక్షణ కోసం ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.2 లక్షలు జీపీ ఖాతాలో జమయ్యాయి. ఆ నిధుల నుండి జీపీ నిర్వహణకు కొంత మొత్తం వినియోగించాం. మిగిలిన మొత్తం నుండి రూ. లక్ష 10 వేలు ఈ నెల 4 న తీసినట్లు శనివారం నాకు మెసేజ్ వచ్చిందన్నారు. ఈ విషయం వెంటనే పెద్దవంగర ఎంపీడీవో దష్టికి తీసుకెళ్లి, సోమవారం బ్యాంకు ను సంప్రదించగా, తొర్రూరు ఎంపీడీవో నర్సింగరావు వ్యక్తిగత ఖాతాకు నగదు బదిలీ జరిగినట్లు అధికారులు తెలిపారు. జీపీ ప్రత్యేకాధికారి, పంచాయతీ కార్యదర్శి సంతకాలు, చెక్కు లేకుండా జీపీ నిధులు ఎలా బదిలీ చేస్తారని ప్రశ్నించడంతో బ్యాంకు అధికారులు తనతో దురుసుగా ప్రవర్తించారని తెలిపారు. తిరిగి ఆ మొత్తం సోమవారం సాయంత్రం జీపీ ఖాతాలో నగదు జమ అయినట్లు మెసేజ్ వచ్చిందని కార్యదర్శి తెలిపారు. ప్రొసీడింగ్స్ లెటర్ ద్వారా, సంతకాలు మార్చి జీపీ నిధులు మాయం చేయడం, తొర్రూరు ఎస్‌బీఐ బ్యాంకు అధికారుల నిర్వాకం బట్టబయలు కావడంతో జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. జీపీ నిధుల గోల్ మాల్ ఘటన పై జెడ్పీ సీఈవో పురుషోత్తం ను వివరణ కోరగా జీపీ నిధుల బదిలీ విషయం నా దష్టికి వచ్చింది, దీనిపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ వర ప్రధాయని

ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

పేదరికంతో కొట్టుమిట్టాడుతున్న నిరుపేద రోగులకు సీఎంఆర్ఎఫ్ పథకం వర ప్రధాయనిగా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లాలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేసముద్రం మండలానికి చెందిన 55 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు రూ.16,19,000 విలువచేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్‌రావు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ బండారు వెంకన్న, సీనియర్ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వెంకన్న, గ్రామ కమిటీ అధ్యక్షులు యాకాంబ్రం, నేరేటి కొమరయ్య భేలియా, శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రభాకర్ గౌడ్‌లు పాల్గొన్నారు..

గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి నోచుకోని బస్టాండ్..

- మరిపెడ బస్టాండ్ ప్రారంభోత్సవంలో

ప్రభుత్వ విప్, డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్

నవతెలంగాణ- మరిపెడ

గత బీఆర్ ఎస్ ప్రభుత్వంలో బస్టాండు అభివృద్ధికి నోచుకోకుండా పోయిందని ప్రభుత్వ విప్, డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. సోమవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ నూతన అంగులతో ఆధునీకరించిన బస్టాండ్‌ను ఆయన ప్రారంభించారు. అంతకుముందు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రైతు భరోసా ప్రకటించిన నేపథ్యంలో పాలాభిషేకం చేశారు. అనంతరం బస్టాండ్ ప్రారంభోత్సవం చేశారు. ఈసందర్భంగా ఆయన ప్రయాణికులను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మరిపెడ (బంగ్లా) బస్టాండ్ రూపురేఖలు మారుస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకొని దీనిని అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి, కాంగ్రెస్ కార్యకర్తలకు దక్కిందన్నారు. వర్షం వస్తే బస్టాండ్ అంతా బురదమయంగా ఉండేదని ఆర్టీసీ అధికారులతో చర్చించి సుమారు రూ.30 లక్షలతో సీసీ రోడ్లు టైల్స్ తో ఆధునీకరించడం జరిగిందన్నారు. ఈబస్టాండ్ అభివృద్ధిని ఆపాలని మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ అతని మనసులు కుట్రలు చేశారని వారు ఎన్ని కుట్రలు చేసినా బస్టాండ్ అభివృద్ధిని మాత్రం అడ్డుకోలేకపోయారని వారిపై మండిపడ్డారు. ఈపని జరిగితే ప్రజలు మాపై దుమ్మెత్తి పోస్తారనే భయంతో అడ్డుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు.



ఖమ్మం, సూర్యాపేట, వరంగల్, మహబూబాబాద్ కేంద్రాలకు జంక్షన్ కేంద్రంగా ఉన్న ఆర్టీసీ బస్టాండు 1984 నుండి 2023 వరకు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఈ బస్టాండు కుక్కలకు పందులకు నిలయంగా ఉందని ఆవేదన చెందారు. నేను మూడో తరగతిలో చూసిన బస్టాండ్ ఎమ్మెల్యే అయినాక కూడా అలానే కనిపించడం బాధాకరమన్నారు. ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తల కోరిక మేరకు ఎన్ని ఆటంకాలు వచ్చినా అభివృద్ధి చేసి చూపిస్తామని చెప్పినట్లుగానే తక్కువ కాలంలోనే పనులు పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గం లో ఇప్పటికే రూ:200 వందల కోట్లతో పలు అభివృద్ధి పనులు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆర్థిక శాఖ మంత్రి అనుమతులతో మరిపెడలో వంద పడకల హాస్పటల్ నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. డోర్నకల్‌లో వృత్తి నైపుణ్యత కాలేజీని నెలకొల్పి ఆప్రాంత యువతి యువకులకు ఉపాధి కల్పించాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందని తెలిపారు. నరసింహుల పేట మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మండలానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేసినట్లు ఆయన వివరించారు. డోర్నకల్, మరిపెడ మున్సిపాలిటీల అభివృద్ధికి రూ.70 కోట్ల అంచనా వ్యయంతో పనులు జరుగుతున్నాయన్నారు. అన్నారు. పట్టణ ప్రజలకు అందరికీ తాగునీరు అందించాలనే లక్ష్యంతో రూ.25 కోట్ల అమసర్ పథకం ద్వారా పనులు జరుగుతున్నాయన్నారు. బస్టాండ్ రూపురేఖలు మారిన తర్వాత బస్సుల కొరత ఉంటే సహించమని ఆర్టీసీ డీఎం ను ఆయన కోరారు. ఆర్టీసీ శాఖ మంత్రితో మాట్లాడినట్లు త్వరలోనే డోర్నకల్ నియోజకవర్గంలో అన్ని రూట్లకు ఆర్టీసీ బస్సులు నడిచే విధంగా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్‌కే.తాజోద్దీన్, కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు గంధసిరి అంబరీష, రామ్ లాల్, కాలం రవీందర్ రెడ్డి, వి.శ్రీపాల్ రెడ్డి, ఎస్‌కే.అఫ్జల్, కొండం దశరథ, గుండగాని వెంకన్నవేణు, కుడితి నరసింహారెడ్డి, సురేందర్‌రెడ్డి, ఉపేందర్, విజయ్, ఆర్టీసీ డీఎం శివప్రసాద్, గోపి శ్రీనివాస్, పాపిరెడ్డి, తదితరులు ఉన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి



- కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, సంబంధిత జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత శాఖల వారికి పంపి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ సోమవారం వివిధ సమస్యలపై మొత్తం (99) దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో డీసీవో వెంకటేశ్వర్లు, డీఆర్‌డీవో పీడీ మధుసూదన రాజు, జడ్పీ సీఈఓ పురుషోత్తం, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, సీపీవో సుబ్బారావు, డీహెచ్ఓ మరియన్న, గ్రౌండ్ వాటర్ అధికారి వేముల సురేష్, డీఏవో విజయ నిర్మల, అన్నీ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలనాధికారి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా..

- ఎమ్మెల్యే భూక్యమురళీనాయక్ హామీ

నవతెలంగాణ-మహబూబాబాద్

సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను నిరసన దీక్ష విషయాలను సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. మహబూబాబాద్‌లో గత 27 రోజులుగా సమ్మె చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగుల దీక్షా శిబిరానికి ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ వెళ్లి సంఘీభావం తెలిపి మాట్లాడారు సంఘం అధ్యక్షులు మహంకాళి వీరన్న ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించగా ఎమ్మెల్యే మాట్లాడారు. గతంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేస్తున్న కాలంలో వారి జిల్లా కేంద్రాలలో మన కాంగ్రెస్ నాయకులంతా వెళ్లి వారికి సంఘీభావం తెలియజేయడం జరిగిందన్నారు. అందులో భాగంగానే ముఖ్యమంత్రి వరంగల్‌లో సమ్మె శిబిరం వద్దకు వెళ్లి రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యను పరిష్కరిస్తామని చెప్పినట్లు తెలిపారు. సీఎం మాట మీద నమ్మకం ఉందని తాను హైదరాబాద్ వెళుతున్నానని ఈసమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులకు న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం కూడా సానుకూలంగానే ఉందని ఆర్థిక లోటు మూలంగా మరి కొంత సమయం పట్టవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు శాంతన్ రామరాజు, కేజీబీవీల ప్రత్యేక అధికారులను పీజీసీఆర్టీలు, స్టాఫ్, సమగ్ర శిక్ష ఉద్యోగులు, వివిధ విభాగాల ఉద్యోగులు బాబులాల్, ప్రభాకర్, సుధాకర్, భిక్షపతి, నవీన్, ఉదయ్, కల్పన, రాజేశ్వరి, సీతక్కలు పాల్గొన్నారు.



సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-గూడూరు

సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, నిరుపేదల ఆరోగ్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. సోమవారంమండలం బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన పలువురికి ఎమ్మెల్యే మురళీనాయక్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. మహబూబా బాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఈచెక్కులను గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగె సతీష్‌గౌడ్ సమక్షంలో అందజేశారు. బానోత్ విజయశాంతి, పింగిలి కవిత, బానోతు అనసూయలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందించారు. ఈకార్యక్రమంలో నాయకులు బొల్లి సారయ్య, భూపతి శ్రీను, కారింగుల శ్రీను, ధారావత్ కీర్య, బాలు, వీరన్న, శ్రీను, బాబ్లా, పింగిలి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

శ్రీవీరభద్రస్వామి దేవస్థానంలో వేలం పాటలు

నవతెలంగాణ -కురవి



శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం ఒక సంవత్సరం కి గాను తలనీలాలు పోగు చేయు హక్కు పొందుటకు గాను సోమవారం ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి ధర్మకర్తల సమక్షంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రావణపు సత్యనారాయణ బహిరంగ వేలం నిర్వహించగా హైదరాబాదు వాస్తవ్యులు ఇ.నవీన్ రూ.31,50,000లకు సీల్ టెండర్ ద్వారా టెండర్ దక్కించుకున్నారు. శ్రీవీరభద్ర స్వామి ఆలయ తూర్పు రాజగోపురం ప్రక్కన కొబ్బరికాయలు, పూజా సామాగ్రి అమ్ముకొనుటకు రూ.85,000లకు గాను కురవి వాస్తవ్యులు నిలుగొండ రాజు, దక్కించుకున్నారు. ఈకార్యక్రమంలో ధర్మకర్తలు బాలగాని శ్రీనివాస్, చిన్నం గణేష్, భిక్షపతి (రజిత, జనార్దన్‌రెడ్డి, పర్యవేక్షణ అధికారి ఆర్ సమత తదితరుల సమక్షంలో వేలం నిర్వహించారు.

ప్రజల గొంతుకగా నిలుస్తున్న నవతెలంగాణ దినపత్రిక

క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-గార్ల:

కార్మికులు, పేదలు, మధ్యతరగతి తదితర వర్గాల ప్రజల గొంతుకగా నవతెలంగాణ దినపత్రిక నిలుస్తుందని గార్ల-బయ్యారం సీఐ బి.రవికుమార్, పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్‌లు అన్నారు. నవతెలంగాణ దినపత్రిక-2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను స్థానిక బిఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో సోమవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రజలు పేదలు, కార్మికులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వానికి తెలియజేస్తూ వారి సమస్యల పరిష్కారానికి నవతెలంగాణ పత్రిక కృషి చేస్తుందని చెప్పారు. సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా నిలిచిన పత్రికల మీద ఉన్న గౌరవాన్ని కాపాడుకుంటూ ప్రజల సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయడానికి పత్రికలు ముందుండాలని సూచించారు. అనంతరం నవతెలంగాణ దినపత్రిక జర్నలిస్టు వెంకట్ మాట్లాడుతూ నవతెలంగాణ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌కు సహకరించిన ప్రకటనకర్త లకు, పాఠకులకు, అధికారులకు, వ్యాపారస్తులకు, రాజకీయ పార్టీల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్సై ఎస్‌కే.రియాజ్‌పాషా, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అలువాల సత్యవతి, సొసైటీ వైస్ చైర్మన్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్, మాజీ ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, పంచాయతీ కార్యదర్శి ఎ.కిషన్ నాయక్, ప్రముఖ గోల్డ్ షాపు వ్యాపారస్తులు తునగర్ విజయ్, ప్రజా సంఘాల జిల్లా, మండల నాయకులు కె.ఈశ్వర్‌లింగం, బి.హరినాయక్, జేవీ మండల అధ్యక్షుడు ఎం.సుందర్ కుమార్, ఎం.శ్రీనివాస్, ఎ.వీరాస్వామి, వి.కొండయ్య, ఎస్.నాగరాజు, బి.అశోక్, బాబురావు తదితరులు ఉన్నారు.





ఏసీబీ ట్రాప్‌లో తొర్రూరు సీఐ జగదీష్

- తొర్రూరు పోలీస్‌స్టేషన్‌లో ఏసీబీ సోదాలు
- సీఐ కె.జగదీష్ అరెస్ట్
- పలు ఫైళ్లు, రికార్డులు స్వాధీనం
- వరంగల్ ఏసీబీ కోర్టులో సీఐ జగదీష్‌ను హాజరు పరుచుతాం
- మీడియా సమావేశంలో వరంగల్ ఏసీబీ డీఎస్పీ పి.సాంబయ్య

నవతెలంగాణ-తొర్రూరు

రేషన్ బియ్యం వ్యాపారి నుండి లంచం తీసుకున్న కేసులో తొర్రూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కె.జగదీష్‌ను వరంగల్ ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. పలు ఫైళ్లను, రికార్డులను స్వాధీనపరచుకున్నారు. వరంగల్ రేంజ్ ఏసీబీ డీఎస్పీ పి.సాంబయ్య మీడియా సమావేశంలో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సూర్యాపేట నుండి ఖమ్మం వైపు వెళ్తున్న పీడీఎస్ బియ్యం లోడ్ లారీని దంతాలపల్లి పోలీసులు అక్టోబర్ 3, 2024లో పట్టుకున్నారని, దీనిపై దంతాలపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు అయి, ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వీరిలో ఐదుగురు ఖమ్మంకు చెందినవారు కాగా, మరో వ్యక్తి ఆసిఫాబాద్‌కు చెందినవారు ఉన్నారని డీఎస్పీ సాంబయ్య వెల్లడించారు. ఇదిలా ఉండగా ఈకేసులో తొర్రూరు సీఐ కె.జగదీష్ బాధితుడు నుండి రూ.నాలుగు లక్షలు డిమాండ్ చేశాడని, అదే రోజు రూ.2 లక్షలు బాధితుల నుండి తీసుకున్నాడని, మిగిలిన డబ్బులు ఇవ్వాలని సీఐ ఒత్తిడి చేయగా బాధితుడు కిరణ్ కుమార్ వరంగల్ ఏసీబీ కార్యాలయంలో ఫిర్యాదు చేశాడని ఆయన వెల్లడించారు. ఆఫిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్‌లో సోదాలు నిర్వహించామన్నారు.

ఆడియో, వీడియోల పరిశీలన

పీడీఎస్ బియ్యం పట్టుకున్న కేసులో తొర్రూరు సీఐ జగదీష్‌కు, బియ్యం రవాణా దారునికి మధ్య జరిగిన సంభాషణ, సీఐ డబ్బులు డిమాండ్ చేసిన విషయం ఆడియో, వీడియో రికార్డుల ద్వారా నిర్ధారించామని ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపారు.

సీఐ కార్యాలయం, స్వగ్రామంలో సోదాలు..

పీడీఎస్ బియ్యం కేసుకు సంబంధించిన విషయంలో తొర్రూరు సీఐ కార్యాలయాన్ని, సీఐ ఇంటిలో, సీఐ స్వగ్రామమైన కొత్తగూడెం ఇంటిలో సోమవారం ఏకకాలంలో దాడులు నిర్వహించామని డీఎస్పీ తెలిపారు. ఈదాడుల్లో పలు ఫైళ్లను, రికార్డులను స్వాధీన పరచుకొని సీఐ జగదీష్‌ని అరెస్ట్ చేసి మంగళవారం (7/1/2025) రోజున వరంగల్ ఏసీబీ కోర్టులో హాజరు పరచనున్నట్లు ఏసీబీ డిఎస్పి పి.సాంబయ్య తెలిపారు. ఈదాడుల్లో వరంగల్ ఏసీబీ సీఐలు ఎల్.రాజు, ఎస్. రాజు సిబ్బంది పాల్గొన్నారు. ఏప్రభుత్వ ఉద్యోగి అయినా ప్రజల నుండి డబ్బులు డిమాండ్‌చేస్తే ఏసీబీ కార్యాలయంలో సంప్రదించాలని, లేదా 1064 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని డీఎస్పీ సాంబయ్య తెలిపారు.

తొర్రూర్ పోలీస్‌స్టేషన్ గేటుకు తాళం..




నవతెలంగాణ-తొర్రూరు

పీడీఎస్ బియ్యం పట్టుకున్న కేసులో తొర్రూరు సీఐ కె.జగదీష్ బాధితుల నుండి రూ.5 లక్షలు డిమాండ్ చేసి రూ.రెండు లక్షలు తీసుకొని రూ.మూడు లక్షలకు డిమాండ్ చేస్తుండగా బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. విషయం తెలుసుకున్న మీడియా ప్రతినిధులు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులు గేటు మూసివేశారు. పోలీస్ స్టేషన్ గేటు వేయడంతో మీడియా ప్రతినిధులు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది.

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజల సమస్యలను పోలీసు అధికారులు చిత్తశుద్ధితో పరిష్కరించాలని, బాధితులకు అండగా ఉంటూ, సమగ్ర విచారణ జరిపి ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్‌ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజాదివాస్ కార్యక్రమం సందర్భంగా వివిధ సమస్యలపై వచ్చిన 16మంది ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత పోలీస్‌స్టేషన్ల అధికారులతో మాట్లాడారు. పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించడంతో పాటు బాధితులకు న్యాయం చేయడంలో సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సివిల్ పంచాయతీలు సాధ్యమైనంత వరకు కోర్టులో పరిష్కరించుకోవాలని సూచించారు.

పంటలకు కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ నీళ్లివ్వాలి



నవతెలంగాణ-మహదేవపూర్

చిన్న కాళేశ్వరం లిఫ్ట్ నుండి పలిమేల మండల పంటలకు నీటి సరఫరా చేసి బీద రైతులను ఆదుకోవాలని సోమవారం రైతులు ప్రజావాణిలో జిల్లా సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఉమ్మడి మహాదేవపూర్ మండలంలో ఉన్నప్పుడే ప్రాజెక్ట్ శంకుస్థాపన చేశారని, ఇప్పుడు నాలుగు మండలాల్లో మాత్రమే సర్వే చేయడం సరికాదన్నారు. అధికారులు అవగాహనతో పునరాలోచించి పలిమేల మండలంలోని పెద్దవాగుపై రిజర్వాయర్ నిర్మించి ఒక టిఎంసి నీరు నిలువ చేసి మండలంలోని అన్ని గ్రామాల పంటపొలాలకు నీళ్లందించి తమ కష్టాలు తీర్చాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో పలిమెల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జివ్వాజి తిరుపతి, నాయకులు మడే సత్యనారాయణ, అలం సత్యనారాయణ, అనపర్తి కిష్టస్వామి, టింగా రాకేష్, మట్టి కామేష్, ఎట్టి వినోద్, పులిసే బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణిలో వచ్చిన సమస్యలు పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 36 వినతులు స్వీకరించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధత అధికారులకు ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజావాణిలో సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజల నుండి వచ్చిన 36దరఖాస్తులను పరిష్కరానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం చాలా ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించి, ఆ సమాచారం ప్రజావాణి వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, కాటారం సబ్‌కలెక్టర్ మయాంక్‌సింగ్, ఆర్డిఓ మంగిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



డిపెండెంట్ ఉద్యోగుల వయోపరిమితి పెంపు ఏఐటీయుసి పోరాట ఫలితం

-ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగుల వయోపరిమితి 35నుంచి40 సంవత్సరాలకు పెంచడం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) పోరాట ఫలితమేనని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. సోమవారం కెటికె ఓసి2లో ఏఐటీయూసీ అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ సామకృష్ణమూర్తి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇటీవల జరిగిన స్ట్రక్చర్ సమావేశంలోని విషయాలు కార్మికులకు వివరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. డిపెండెంట్ ఉద్యోగాల వయోపరిమితి 40 సంవత్సరాలకు పెంచడం జరిగిందని అది ఏఐటీయూసీ పోరాటల వల్లనే సాధ్యమైంద అన్నారు. సింగరేణిలో నూతన గనుల ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. గుర్తింపు సంఘంగా గెలిచిన అనతి కాలంలోనే పలు డిమాండ్లను సాధించడం జరిగిందన్నారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తప్పకుండా నెరవేరుస్తుందని, యూనియన్ చేసే పోరాటాలకు కార్మికులు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గురిజేపల్లి సుధాకర్ రెడ్డి, మైనింగ్ సబ్ కమిటీ ఇన్చార్జ్ తోట రామచందర్,పి.నారాయణ, మల్లేష్,కె శ్రీనివాస్, పర్వతాలు, రాజమౌళి, సేఫ్టీ కమిటీ, మైనింగ్ కమిటి, కార్మికులు పాల్గొన్నారు.



నూతనోత్సాహంతో పని చేయాలి

జిల్లా ఎస్పి శ్రీ కిరణ్ ఖరే

జిల్లా పోలీసు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-భూపాలపల్లి

నూతన సంవత్సరంలో పోలీసు అధికారులు, సిబ్బంది నూతన ఉత్సాహంతో, నిర్దేశిత లక్ష్యం దిశగా పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా కార్యాలయంలో ఎస్పి ఆధ్వర్యంలో అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, మినిస్టీరియల్ అధికారులు, సిబ్బంది తదితరులతో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పి మాట్లాడుతూ... పోలీసు ఉద్యోగం అనేది ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు కషిచేసినప్పటికీ తగినంత గుర్తింపు లభించని సందర్భాలు కూడా ఉంటాయని, అయినా మన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తించాలని సూచించారు. అధికారులు మరియు సిబ్బంది వివిధ రకాల సమస్యలతో న్యాయం కోసం స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా వినాలని, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.రాష్ట్రంలో త్వరలోనే స్థానిక సంస్థలు మరియు పంచాయతీలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇప్పటినుండే తమ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు ఎదురుకాకుండా ముందస్తు భద్రతా చర్యలు ఇతర జాగ్రత్త చర్యలు మొదలుపెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి, ఎస్పీలు బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, డిఎస్పీలు సంపత్‌రావు, రామ్మోహన్‌రెడ్డి, నారాయణనాయక్, డిపిఓ ఏవో ఫర్హానా, ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి చేతుల మీదుగా నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మహదేవపూర్

హైదరాబాద్‌లో మినిస్టర్ క్వార్టర్‌లో సోమవారం ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు, దుద్దిళ్ల శ్రీనుబాబు చేతుల మీదుగా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఎరవెల్లి విలాస్‌రావు రూపొందించిన నూతన సంవత్సర-2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విలాస్‌రావు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

నవతెలంగాణ-మహదేవపూర్

కాళేశ్వరం సబ్‌స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని ఏఈ శ్రీకాంత్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- ఎకరాకు రూ.12వేల రైతు భరోసా ఇస్తాం..
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక విధ్వంసం
- రూ.7లక్షల కోట్ల అప్పులల్లో ఉన్నా ప్రజలకిచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం..
- టేకుమట్ల బస్టాండ్ కూడలిలో రైతు భరోసా సంబురాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



నవతెలంగాణ-టేకుమట్ల

ప్రజాప్రభుత్వ పాలనలోనే అన్ని గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని, ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించి పలు అభివృద్ధి పనులకు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శంకుస్థాపలు, ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా రాఘవరెడ్డిపేట గ్రామంలో రూ.12లక్షలతో నూతనంగా నిర్మించనున్న అంగన్వాడి బిల్డింగ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆరెపల్లి గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అదేవిధంగా, రూ.304 లక్షలతో వెల్లంపల్లి గ్రామం నుండి ఎంపేడు గ్రామం వరకు నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.10 లక్షలతో ఎంపేడు గ్రామంలో రైతులు పొలాలకు వెళ్లే ఆయకట్టు రోడ్డును ప్రారంభించారు. వెలిశాల గ్రామంలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. టేకుమట్ల మండల కేంద్రంలోని యం.ఆర్.సి బిల్డింగ్‌లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 30మంది కళ్యాణలక్ష్మీ లబ్ధిదారులకు రూ.30,03,480 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క పేద ప్రజలకు అందేలా చూస్తానని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ప్రజాప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేస్తుందని తెలిపారు. ఎన్నికల సమయంలో మండలానికి ఇచ్చిన అన్ని హామీలను త్వరలోనే నెరవేస్తామని, మండల అభివద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, అధికారులు పాల్గొన్నారు.

కోటగుళ్లు, గణపసముద్రం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి

సాస్కి పథకంలో చేపట్టే పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
రాష్ట్ర పర్యాటక, యువజన సర్వీసుల శాఖ, కార్యదర్శి పురావస్తు శాఖ డైరెక్టర్ స్మితా సబర్వాల్



నవతెలంగాణ-గణపురం

జిల్లాలో ముఖ్య పర్యాటక ప్రాంతాలైన కోటగుళ్ళు గణప సముద్రం సరస్సు అభివద్ధికి ప్రణాళికను సిద్ధం చేయాలని రాష్ట్ర పర్యాటక, యువజన సర్వీసుల శాఖ, కార్యదర్శి పురావస్తు శాఖ డైరెక్టర్ స్మిత సబర్వాల్ అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ జిల్లా పక్షాన ఆమెకు ఘన స్వాగతం పలికి మొక్కను అందజేశారు. సోమవారం ఆమె పర్యటకశాఖ ఎండి ప్రకాష్‌రెడ్డి భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యటకశాఖ, పురావస్తు శాఖ అధికారులతో కలిసి కోటగుళ్లను మొదట సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఆలయ విశిష్టత ఆలయానికి సంబంధించిన భూముల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సాస్కి పథకంలో కోట గుళ్ళ గణప సముద్రం సరస్సు చేర్చడం జరిగిందని అందుకు కేటాయించిన నిధులతో త్వరితగతిన పనులు చేపట్టి పర్యాటకులకు అందుబాటులోకి తేవాలన్నారు. మంజూరైన నిధులతో చేపట్టే పనులకు ప్రణాళికలు సిద్ధం చేసి తమకు తెలపాలన్నారు. కొటగుళ్ళు గణపసముద్రం అభివృద్ధి కోసం తయారు చేసిన నమూనాలను అధికారులు ఆమెకు చూపించి వివరించారు. ఈ సందర్భంగా కోటగుళ్ల ఆలయం పక్షాన ఆలయ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఆమెను ఘనంగా సన్మానించి ఆలయ చిత్రపటాన్ని కలెక్టర్ చేతుల మీదుగా బహుకరించారు. అనంతరం అధికారులతో కలిసి గణప సముద్రం సరస్సు కట్టను పరిశీలించారు. ఈ సందర్భంగా కట్టపై నిర్మించే రోడ్డు, కాటేజీలు బోటింగ్ తోపాటు సాస్కీ పథకంలో చేపట్టే పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం హెరిటేజ్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ లక్ష్మీ పర్యాటక అభివద్ధి సంస్థ ఇంజనీర్స్ జనరల్ మేనేజర్, ప్రాజెక్టు కన్సల్టెంట్స్ సత్యనారాయణమూర్తి క్షేత కన్సల్టెన్సీ, కేంద్ర పురావస్తు శాఖ అధికారులు డాక్టర్ హెచ్‌ఆర్ దేశాయ్, డిప్యూటీ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్, డాక్టర్ రోహిణి పాండే, సిస్టెంట్ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్, ఎం నవీన్ కుమార్, వరంగల్ సబ్ సర్కిల్ ఇంచార్జి, డైరెక్టర్ హెరిటేజ్ తెలంగాణ, రాములు నాయక్, డిప్యూటీ డైరెక్టర్ మల్లు నాయక్, అసిస్టెంట్ డైరెక్టర్ వరంగల్ నర్సింగ్, అసిస్టెంట్ డైరెక్టర్ (ఇంజనీరింగ్), ఆర్డీఓ వెంకటేష్ , పర్యాటక అభివద్ధి సంస్థ ఇంజనీర్స్ డి ఈ ధనరాజ్, పర్యాటక శాఖ తరఫున డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ భూపాలపల్లి ఇరిగేషన్ ఈఈ బసవ ప్రసాద్ గౌడ్, గణపురం తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఎంపీడీవో ఎల్ భాస్కర్ అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్, రెవిన్యూ పంచాయితి రాజ్, ఇరిగేషన్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థను రూపు మాపాలి

ఆపరేషన్ స్మైల్-ఎక్స్ఐని ను విజయవంతం చేయాలి
చిన్న పిల్లలతో వెట్టిచాకిరి చెపిస్తే క్రిమినల్ కేసులు తప్పవు
జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



నవతెలంగాణ-భూపాలపల్లి

బాలకార్మిక వ్యవస్థను రూపుమాపడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. ఈ నెల 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ స్మైల్-ఎక్స్ఐని ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేసి విజయవంతం చేయాలని ఎస్పీ వివిధ డిపార్మెంట్‌లకు చెందిన అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో గోడ పత్రిక ఆవిష్కరించి వివిధ శాఖల అధికారులతో బాల కార్మికుల విముక్తి కోసం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ ఆపరేషన్ స్మైల్-ఎక్స్ఐలో పాలుపంచుకొంటున్న ప్రతిఒక్క అధికారి సమన్వయంతో పక్కా ప్రణాళిక రుపొందించుకోని బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా విధులు నిర్వహించాలన్నారు. ప్రతీ ఒక్కరి జీవితంలో బాల్యం అమూల్యమైనదని, దాన్ని అనుభవించటం ప్రతీ పౌరుని హక్కు అన్నారు. క్షణికావేశంలో కొందరు పిల్లలు తొందర పాటులో చిన్న చిన్న విషయాలకే తల్లి దండ్రులను విడిచి ఇంటికి దూరంగా ఉంటున్నారని, ఈ అవకాశాన్ని ఆసరాగా తీసుకొని కొందరు వారిని ప్రమాదకర పనుల్లో వారితో పనులు చేయిస్తూ వారి జీవితాలతో ఆడుకుంటున్నారని అన్నారు. అలాంటి వారిని గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.తప్పిపోయిన పిల్లలను వెతికి 'దర్పణ్ ' అప్లికేషన్ ద్వారా వారిని గుర్తించి,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచి తిరిగి తల్లి దండ్రుల వద్దకు చేర్చి వారి శోకాన్ని తీర్చాలన్నారు. బిక్షాటన చేస్తున్న వారి గురించి, బాలకార్మికుల గురించి ఎప్పటి కప్పుడు సమాచారం ఇవ్వడానికి చైల్డ్ హెల్ప్ లైన్ కు చెందిన 1098,112 నెంబర్ల గురించి ప్రజల్లో విస్తత ప్రచారం చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ బోనాల కిషన్, ఇన్చార్జి డీఈవో లక్ష్మణ్, డీసీపీవో వెంకట స్వామి, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, డీ సీ ఆర్బి ఇన్స్పెక్టర్ రమేష్, సి డబ్ల్యూ సి మెంబర్ దామోదర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వినోద, వివిధ డిపార్మెంట్ ల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు తెల్లరేషన్ కార్డు ఇవ్వాలి

- సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సమ్మయ్య



నవతెలంగాణ-కోల్ బెల్ట్

సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డులు భూపాలపల్లి ఏరియా సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండేటి సమ్మయ్య డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కష్ణ కాలనీ (ప్లాట్స్)లో సోమవారం బందెల భూమయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో సమ్మయ్య మాట్లాడుతూ సింగరేణి లో సుదీర్ఘకాలం పని చేసి రిటైర్ అయిన కార్మికులు చాలీచాలని పెన్షన్తో దుర్భర జీవితాలు గడుపుతున్నారని, 1998లో మొదలైన పెన్షన్ ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి పెంచాలని నిబంధన ఉన్నప్పటికీ గత 25సంవత్సరాలు అయిపోయినప్పటికీ సింగరేణి యాజమాన్యం ఇంతవరకు పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస పెన్షన్ 15000 ఉండాలని బేసిక్ లో 50శాతం డిఏతో కూడిన పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. సిపిఆర్ఎంఎస్ కార్డును ఎనిమిది లక్షల నుండి 25 లక్షలకు పెంచాలని, విధి నిర్వహణలో వికలాంగులైన మాజీ కార్మికులకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి మాజీ కార్మికులకు మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలని, 11వేజ్ బోర్డులో దిగిపోయిన కార్మికులకు వెంటనే పెన్షన్ రివైజ్ చేసి ఏరియర్సతో సహా చెల్లించాలని, సింగరేణికి వచ్చిన లాభాల నుంచి రిటైర్డ్ కార్మికులకు కొంత సంక్షేమ నిధి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కొండపాక సాంబయ్య సెకరెటరీ, మాడుగుల సమ్మిరెడ్డి ఉపాధ్యక్షులు, ఆషాడపురంగయ్య జాయింట్ సెక్రెటరీ, మరే పెళ్లి రామస్వామి ఆర్గనైజింగ్ సెక్రెటరీ , పోసిరెడ్డి మోహన్ రెడ్డి, లక్ష్మారెడ్డి , ముస్క రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా మోత్కూరి కోటి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా మోత్కూరి కోటి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాలుగవ మహాసభలు సిద్దిపేటలో నిర్వహించారు.ఈ మాహసభలో రాష్ట్ర కమిటీ సభ్యుడుగా మోతుకూరి కోటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ ఇవ్వాలని,అన్ మ్యాన్ కార్మికులను ఆర్టిజన్‌గా గుర్తించి సంస్థలో విలీనం చేయాలని, పిస్ రేటు కార్మికులకు కనిస వేతనాలు అందించాలని,విద్యుత్ ఉద్యోగులందరికీ ఈపీఎఫ్ టు జిపిఎఫ్ వర్తింపచేసి, చండీగర్ ఉత్తర ప్రదేశ్ విద్యుత్ సంస్థల ప్రవేటీకరణలను ఆపాలని రాష్ట్ర మహాసభలు ఈ తీర్మానాలన్నీ ఈ రాష్ట్ర కమిటీ నాల్గవ మాహసభలో తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా మోతుకూరి కోటి మాట్లాడుతూ... విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలని అన్ మ్యాన్ కార్మికులను ఆర్టిజన్‌గా గుర్తించాలన్నారు.



చిన్నారికి మాజీ జెడ్పీటీసీ ఆశీర్వాదం

నవతెలంగాణ-టేకుమట్ల

భూపాలపల్లిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో సోమవారం భూపాలపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు కోసిక సాయి చరణ్ అఖిల-దంపతుల కుమార్తె రన్విత యాదవ్ మొదటి సంవత్సరం పుట్టినరోజు వేడుకల్లో మాజీ జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, ఉపాధ్యక్షులు మోతే రాజమౌళి, మాజీ వైస్ ఎంపీపీ సట్ల కొమరయ్య, మండల నాయకులు కూర వెంకట్రాజిరెడ్డి, చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపల్లి కిరణ్‌రావు, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు పోసాని కోటేశ్వరరావు, గంధం సారయ్య మండల యూత్ నాయకులు పోనంనేని ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.



పంతకాని శ్రీనివాస్‌కు ఎంజేపీ జాతీయ అవార్డు

నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రానికి చెందిన బీసీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, బీసీ ఉద్యమకారుడు పంతకాని శ్రీనివాసు కు బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జాతీయ అవార్డును అందజేసినట్లు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ తెలిపారు.ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 8వ జాతీయ సదస్సులో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన బహుజన సాహిత్య అకాడమీ ప్రతినిధుల సమక్షంలో బహుజన సాహిత్య అకాడమీ సెలక్షన్ నేషనల్ కమిటీ చైర్మన్ నల్ల రాధాకృష శ్రీనివాస్‌కు అవార్డును అందజేశారు. అనంతరం బీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకష్ణ మాట్లాడుతూ పంత కానీ శ్రీనివాస్ బీసీ ఉద్యమంలో కీలకంగా పని చేస్తూ బీసీల హక్కుల కోసం చేస్తున్న పోరాటాన్ని, కృషిని గుర్తించి మహాత్మ జ్యోతిబాపూలే జాతీయ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. అనంతరం అవార్డు గ్రహీత పంతకాని శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అవార్డు తనపై మరింత బాధ్యత పెంచిందని, రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టి బీసీల ఐక్యతకు, బీసీల రాజ్యాధికారం కోసం కృషి చేస్తానని తెలిపారు.



మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్‌రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ ఆదేశాల మేరకు సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో జనవరి 26వ తేదీ నుంచి రాష్ట్రంలో అమలు చేయబోతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంబరాల కార్యక్రమంలో బాణాసంచా పేల్చి స్వీట్లు పంచుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లు దాట్ల శ్రీనివాస్, ముంజల రవీందర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పల రాజేందర్, పీసీసీ సభ్యులు చల్లూరి మధు,కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ మహిళా నాయకులు పాల్గొన్నారు.



నిరుపేద మహిళకు అండగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్

. నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన నిరుపేద మహిళ పత్తి విజయ ఏడాదిగా కిడ్నీలో రాళ్ల సమస్యతో బాధ పడుతుంది. వైద్య ఖర్చులకు డబ్బులు లేకపోవడంతో విషయం తెలుసుకున్న జయశంకర్ ఫౌండేషన్ వారికి ఫోన్ చేసి బాధిత మహిళ పరిస్థితిని వివరించగా వెంటనే స్పందించిన మహాదేవపూర్ మండలానికి చెందిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి పత్తి విజయకు ఆపరేషన్ చేయిస్తానని భరోసా కల్పించారు. హన్మకొండలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో విజయకు ఆపరేషన్ చేయించారు. దీంతో గ్రామస్తులు చైర్మెన్ అయిలి మారుతికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోషన్న, రేగొండ మండల ఇంచార్జ్ ఆకుల ప్రతాప్, చిట్యాల మండల్ ఇన్చార్జ్ లౌడియ రాజునాయక్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెంట సదానందం తల్లి 11వ రోజు దినం సందర్భంగా సోమవారం వారి కుటుంబాన్ని యాదండ్ల రామన్న యాదవ్, మాజీ ఎంపీపీ ఆత్మకూరి స్వామియాదవ్, కాటారం డివిజన్ అధ్యక్షులు బోయిని రాజన్నయాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి కన్నెవేనా ఐలయ్యాయాదవ్, మహదేవపూర్ మాజీ మండల అధ్యక్షులు పరామర్శించి మనోధైర్యం కల్పించారు.

ఆధార్‌కేంద్రం, బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

నవతెలంగాణ-టేకుమట్ల



టేకుమట్ల మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం, బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ సోమవారం సీపీఐఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం లేకపోవడంతో ఆధార్‌లో తప్పులు దొర్లినవారు, చిన్నపిల్ల పేర్లు నమోదు చేసేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. దీంతో పాటు పరకాల-మొగుళ్లపల్లి వయా నవాబుపేట, సుబ్బక్కపల్లె, సోమనపల్లి, అంకుషాపూర్, టేకుమట్ల మండల కేంద్రం వరకు బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించగా ఆయనకు మల్లేష్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు గంధం శంకర్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలను విధిగా పాటించాలి

ఎస్ఐ తాజుద్దీన్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



రోడ్డు భద్రత నియమాలు డ్రైవర్లు విధిగా పాటించాలని ఎస్సై తాజుద్దీన్ అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో సోమవారం ఆటో ట్రాక్టర్ డీసీఎం టాటా ఏసిడ్రైవర్లకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించకుండా మాదకద్రవ్యాలకు మద్యంకు బానిసై ప్రమాదకరంగా అతివేగంగా వాహనాలు నడుపుతూ రోడ్ల ప్రమాదానికి గురవుతున్నారని తెలిపారు. భద్రత నియమాలు పాటించకుండా రోడ్డు ప్రమాదాలకు గురి అయితే తమ కుటుంబాలు పరిస్థితి ఏ విధంగా ఉంటుందో డ్రైవర్లు అర్థం చేసుకోవాలన్నారు. అలాంటి పరిస్థితులు రాకుండా ఉండాలంటే రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ఐ . పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ స్మైల్ ని విజయవంతం చేయాలి

జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ తిరుపతి శాస్త్రాల

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైట్స్ ఆఫ్ చిల్డ్రన్స్ కైలాస్ విద్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్జీవో జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శాస్త్రాల తిరుపతి సోమవారం ఒక ప్రకటనలో సూచించారు. నేటి బాలలే రేపటి పౌరులు భవిష్యత్ తరాలు మీద భారతదేశం గొప్ప పునాది కావాలంటే బాల కార్మికుల నిర్మూలన జరగాలని తప్పిపోయిన పిల్లలు అక్రమ రవాణాకు గురైన పిల్లలు అసంఘటిత కార్యకలాపాలకు గురి అయ్యే అవకాశాలు ఉన్నాయని. చిన్నారులను గుర్తించి పునరావాసం కల్పించేందుకు చేస్తున్న ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాగాస్వామి అయి బాల కార్మికుల నిర్మూలన ప్రతి భారతీయుడు బాధ్యత అంటూ అందుకు ప్రతి ఒక్కరు అలాంటి చిన్నారులను గుర్తించి పని విముక్తి కలిగించాలని సూచించారు.



హామీలు అమలు చేస్తుంటే అడ్డు కాలేస్తున్న బీఆర్ఎస్

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి

నవతెలంగాణ-చిట్యాల

రైతులకు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుంటే ఓర్వలేని బీఆర్ఎస్ అడ్డుకాలేస్తూ అసత్య ఆరోపణలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసే పని కట్టుకుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26వ తేదీ నుంచి రాష్ట్రంలో అమలు చేయబోతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి మాట్లాడుతూ గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.7లక్షల కోట్ల అప్పులు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సిగ్గు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకిచ్చిన హామీలను అమలు చేస్తుంటే కక్షపూరిత ధోరణితో రాష్ట్రంలో అ పార్టీ జిల్లా, మండల కేంద్రంలో ధర్నాలు చేయడం సిగ్గు చేటన్నారు. కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శిలు గడ్డం కొమురయ్య, గుండేపురెడ్డి రవీందర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు అల్లకొండ కుమార్, ఓబిసి మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్‌గౌడ్,ఎస్టీ సెల్ మండల నాయకులు పర్లపల్లి కుమార్, జూకల్ గ్రామ శాఖ అధ్యక్షులు నరేందర్, యూత్ నాయకులు కిరణ్, నాగరాజు, శివ, చిరంజీవి, రాకేష్, సరిగమల సాది, పుల్ల సమ్మయ్య నాయకులు పాల్గొన్నారు.



నేడు దండోరా యాత్ర ప్రారంభం

నవతెలంగాణ-మహదేవపూర్


మహదేవపూర్ మండల కేంద్రంలో నేడు జరగబోయే రథయాత్రలు విజయవంతం చేయాలని రాష్ట్ర నాయకులు మంద కుమార్‌మాదిగ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలి నుండి అంబేద్కర్ వరకు ప్రారంభ యాత్రను మొదలుపెట్టారు. ఈ సందర్భంగా మంద కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణను చేయకుండా జాప్యం చేస్తున్నారని ఇప్పటికైనా కమిషన్ వేసి పాలయాపన చేయకుండా వర్గీకరణ తక్షణమే చేయాలని డిమాండ్ చేశారు. నేడు మహదేవపూర్‌లో జరిగే కళాకారుల రథయాత్రకు గ్రామాల్లోని ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంబాల చంద్రమౌళి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్‌మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షులు జిల్లెల్ల నాగరాజు, సీనియర్ నాయకులు నల్లబుగా ధర్మయ్య, లింగాల సమ్మయ్య, తుడిచర్ల దుర్గయ్య, అత్కూరు సారయ్య, కొలుగూరి రాజయ్యమాదిగ, యువసేన మండల అధ్యక్షులు మంథని రవితేజ, నాయకులు తదితరులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అబద్ధాలతో ఇంకెన్నాళ్లుకాలం గడుపుతరు

శ్రీధర్‌బాబుకు రాజ్యాంగం వర్తించదా?

బీఆర్ఎస్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గీత

నవతెలంగాణ మహదేవపూర్



ఇసుకను అక్రమంగా కొల్లగొడుతూ అది బీఆర్ఎస్ వాళ్లవే అనడం సిగ్గుచేటని, ఇసుక అక్రమ రవాణా బీఆర్ఎస్ వాళ్లే చేస్తే తక్షణమే నిలిపేయాలని బీఆర్ఎస్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గీత సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇసుక అక్రమ రవాణాపై మాట్లాడితే మంత్రి శ్రీధర్‌బాబును విమర్శించే స్థాయి కాదని అంటున్న నాయకులకు, మంత్రి శ్రీధర్‌బాబుకు రాజ్యాంగం వర్తించదా అని ప్రశ్నించారు. తాము అడుగున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక కాంగ్రెస్ నాయకులు వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఒకవైపు కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను ఎండబెట్టి ఎడారిలా మార్చి ఇసుకను అక్రమంగా దోచుకెళ్లడమే కాకుండా కాళేశ్వరం కూలిందని చేసిన తప్పుడు ఆరోపణలను నిజం చేయడానికి అన్నారం ప్రాజెక్ట్ దిగువన వందలాది లారీలతో ఇసుకను తోడేస్తున్నారని విమర్శించారు. అన్నారం బ్యారేజీకి ఎలాంటి ప్రమాదం వాటిల్లినా దానికి శ్రీధర్‌బాబే బాధ్యత వహించాలని ఆమె ఆరోపించారు. మహదేవ్‌పూర్‌లో ఒక నాయకుడు షాడోలా వ్యవహరిస్తూ కిందిస్థాయి నాయకులకు స్క్రిప్టులు రాసిచ్చి తాను మాత్రం వెనుకుండి రాజకీయం నడుపుతున్నాడని, దమ్ముంటే ఆ నాయకుడు తాము అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఘనంగా బడే నాగజ్యోతి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ములుగు

ములుగు మాజీ జడ్పీ చైర్ పర్సన్, బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జీ బడే నాగజ్యోతికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం బడి నాగజ్యోతి జన్మదినం కావడంతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు, పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు ఆమెను జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. క్యాంపు కార్యాలయంలో పుట్టిన రోజు కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

అంగన్వాడీలను ప్రభుత్వం ఆదుకోవాలి

యూనియన్ జెండా ఆవిష్కరణ

సిఐటియు జిల్లా అధ్యక్షుడు దావూద్

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

అంగన్వాడీలను ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు దావూద్ తెలిపారు. మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం ముందు సోమవారంఅంగన్వాడీ యూనియన్ ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అంగన్వాడీ సిఐటియుయూనియన్ నాయకులు ఏం పార్వతి జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా దావూద్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఐసిడిఎస్ అనే పథకం ఆరు సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లల సమగ్ర అభివద్ధి ని ఉద్దేశించిన పథకం రెండు అక్టోబర్ నాటికి 50 సంవత్సరాలు పూర్తవుతుందన్నారు. ఇది 1975లో ప్రయోగాత్మకంగా 33 ప్రాజెక్టుల నుండి 2024 నాటికి 7075 ప్రాజెక్టులకు చేరుకుందని తెలిపారు. ఈ పథకాన్ని విజయవంతం చేసిన ఘనత దాదాపు 26 లక్షల మంది అంగన్వాడి టీచర్లు హెల్పర్స్‌కు దక్కుతుందన్నారు. ప్రస్తుతం శిశు బాలింత మరణాలు అనేక రెట్లు తగ్గాయని దావూద్ తెలిపారు. అంగన్వాడీ వర్కర్‌కు 125 రూపాయలు, హెల్పర్ కు 35 రూపాయలు ప్రారంభం నుండి నేటికీ ఎలాంటి



ఉద్యోగ భద్రత లేకుండా బతుకులీడుస్తున్నారన్నారు. కార్యక్రమంలో పూణేం రాధ, వెంకటేశ్వరి, సిఐటియు నాయకులు ఎస్కే అల్లావుద్దీన్, కృష్ణ పాల్గొన్నారు.

తాడ్వాయి : మండల కేంద్రంలోని ఐసిడిఎస్, సిడిపిఓ కార్యాలయం ఆవరణలో సోమవారం అంగన్వాడి ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిఐటియు యూనియన్ అంగన్వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి కురిందల సమ్మక్క ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి, సూర్యనేని భాగ్యమ్మ, రమాదేవి, రుక్మిణి, సరిత, సుమలత, టీచర్లు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ ఇచ్చి నైపుణ్యాన్ని పెంపొందించాలి

జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్

నవతెలంగాణ-ములుగు

శిక్షణను ఇచ్చి నైపుణ్యాన్ని పెంపొందిస్తే, నైపుణ్యంతో కూడిన ఆరోగ్య సేవలు ప్రజలకు అందజేస్తారని జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్ అన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశానుసారము సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ మీటింగ్ హాల్లో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షకులకు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష సమావేశాన్ని జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షకుల ఉద్దేశించి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పని చేస్తున్న ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తల విధి నిర్వహణ, నిర్దేశించిన ప్రణాళికలు షెడ్యూల్ ప్రకారం చేసేటట్లు చూసే బాధ్యత పర్యవేక్షకుల దేనినని, ఒకవేళ లోపాలు ఉన్నట్లయితే ,వాటిపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో శిక్షణను ఇచ్చి నైపుణ్యాన్ని పెంపొందిస్తే, నైపుణ్యంతో కూడిన ఆరోగ్య సేవలు ప్రజలకు అందజేస్తారని, పర్యవేక్షకులకు తెలిపారు. అసంక్రమిక వ్యాధులు హైపర్ టెన్షన్, మధుమేహ మీనింగ్ పరీక్షలు, సికిల్ సెల్ స్క్రీనింగ్ ఈ మాసం చివర్లో ,కంప్లీట్ చేయాలని పర్యవేక్షణకు సూచించారు. వ్యాధి నిరోధక



టీకాలు షెడ్యూల్ ప్రకారము నియమ నిబంధనలతో పిల్లలకు వ్యాక్సినేషన్ చేయాలని, చేసిన పనిని పోర్టల్ లో నమోదు చేసేటట్లు ఆరోగ్య కార్యకర్తలను కార్యోన్ముగులను చేయాలని పర్యవేక్షకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్. పవన్ కుమార్ ,డాక్టర్. రణధీర్ ,ఇంచార్జ్ డెమో సంపత్ ,ఏఎంఓ దుర్గారావు, పూర్ణ సంపత్ రావు, డిపిహెచ్ఎన్ శకుంతల, ఇంచార్జ్ ఎస్ఓ స్వరూప రాణి, హెల్త్ ఎడ్యుకేటర్ అరుణ ,ఎం సి హెచ్ కోఆర్డినేటర్ సురేష్ బాబు ,డిడిఎం ప్రవీణ్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షకులు పాల్గొన్నారు.

పెంచిన హమాలీ చార్జీల జీవో విడుదల చేయాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్

నవతెలంగాణ-ములుగు

సివిల్ సప్లై, జీసిసి హమాలీ కార్మికులకు పెంచిన హమాలీ చార్జీల జీవో విడుదల చేయాలని నేటికీ ఆరు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల స్టాక్ పాయింట్ల వద్ద సమ్మెలో నిరవధిక నిరాహార దీక్షలు చేస్తున్న , వారు సోమవారం కలెక్టర్ కార్యాలయల వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్‌కి వినతి పత్రాలు అందించే కార్యక్రమంలో బాగంగా ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటియుసి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ సమ్మె విషయంలో ప్రభుత్వం కానీ జిల్లా అధికారులు కానీ పుట్టించు కోక పోవడం చాలా అన్యాయం అన్నారు. రెండు సంవత్సరాలకు ఒకసారి పెంచవలసిన ఎగుమతి దిగుమతి చార్జీలను పెంచకుండా పోరాటాలు చేసాక 1 జనవరి 2024, నాడు గతంలో ఉన్న రూ,, 26కు గాను 29గా పెంచారు, కానీ జీవో విడుదల చేయలేదు. కనుక జీవోను వెంటనే విడుదల చేయాలని డిమాండ్



చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కన్వీనర్ యండి అంజద్ పాష, సిపిఐ ములుగు మండల కార్యదర్శి ముత్యాల రాజు, ఇంజం కొమురయ్య, తెలంగాణ సివిల్ సప్లై జీసిసి హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కేతపాక సుమన్, ప్రధాన కార్యదర్శి ధానం భిక్షపతి, ఉపాధ్యక్షులు పోదెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వనదేవతలను దర్శించుకున్న పిఆర్టియు బృందం

నవతెలంగాణ-తాడ్వాయి

మేడారంలోని సమ్మక్క- సారలమ్మ వనదేవతలను సోమవారం పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం నేతలు మడి భిక్షపతి, కాంగ్రెస్ మహిళా నాయకురాలు మడి పూర్ణిమ, ఎడ్ల ఉపేందర్‌రెడ్డి పిఆర్‌టియు అసోసియేట్ ప్రెసిడెంట్ ఎడ్ల ఉపేందర్‌రెడ్డి, అప్‌స్టేట్ సెక్రటరీ చిదురాల సుధాకర్, అసిస్టెంట్ ప్రెసిడెంట్ మల్లాది జనార్దన్‌రెడ్డి దర్శించుకున్నారు. పూజారులు ఎండోమెంట్ అధికారులు ఆలయ సాంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలతో ఆహ్వానించారు. సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలకు ఇష్టమైన పసుపు కుంకుమ చీరే సారే సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. అనంతరం పూజారులు పిఆర్‌టియు ఉపాధ్యాయ బృందానికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, అమ్మవారి ప్రసాదం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడారంలోని వనదేవతలను దర్శించుకోవడం ఎంతో ఆహ్లాదకరంగా ఉందన్నారు. పాఠశాల క్షేత్రస్థాయిలో అభివృద్ధి జరగలని,



కిందిస్థాయి విద్యార్థులను అత్యంత సైక్ ఎదిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలనిపేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేలా ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు. వారి వెంట పిఆర్‌టియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ దేవర్లకు విడిది సత్రాన్ని ఏర్పాటు చేయాలి

ఆదివాసి నాయకపోడు జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్

నవతెలంగాణ-ములుగు

ఆదివాసి నాయకపోడు ములుగు జిల్లా కొత్త సురేందర్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదివాసీ నాయకపోడ్ ములుగు జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ మాట్లాడుతూ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆదివాసి నాయకపోడ్‌ల ఆరాధ్య దైవం శ్రీ లక్ష్మీ దేవర్లు మహా జాతరకు రావడం జరుగుతుందన్నారు. లక్ష్మీ దేవర్లకు తొక్కుళ్ల చేయడం వల్ల నాయకపోడ్ పూజారులకు, నాయకపోడు జాతికి అరిష్టంగా జరుగుతున్నందువలన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో లక్ష్మీ దేవర్ల విడది సత్రాన్ని ఏర్పాటు చేసి ఆ సత్రంలో విడిది విడిచి అమ్మవార్లను దర్శించుకున్నట్లయితే మా నాయకపోడ్ జాతి వ్యవస్థకు అందరికీ ఆయురారోగ్యాలు భోగభాగ్యాలు ఉంటామని అన్నారు.



ములుగు జిల్లా కలెక్టర్ త్వరగా చొరవ తీసుకొని మినీ మేడారం మహా జాతరకు లక్ష్మీ దేవర్ల విడిది సత్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకుడు జిల్లా నాయకులు కొత్త సదయ్య ఆకుల మొగిలి ఆకుల రాజు కొత్త లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

'అచ్చునూరి'కి రాష్ట్రస్థాయి సేవా పురస్కార్ అవార్డు

నవతెలంగాణ-ములుగు

హైదరాబాద్, బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్ లో పండుగ సాయన్న స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణలో ఉన్న బహుజన, బీసీ కుల, విద్యార్థి, మహిళామణులకు, వివిధ సామాజిక సంస్థల్లో సేవలు అందిస్తున్న సామాజికవేత్తలకు, అభ్యుదయ వాదులకు "పండుగ సాయన్న ముదిరాజ్ రాష్ట్రస్థాయి సేవా పురస్కార్ అవార్డులు"



అందించారు. ఇందులో భాగంగా పండుగ సాయన్న స్మారక ట్రస్టు ఫౌండర్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి డాక్టర్ శివ ముదిరాజ్ చేతుల మీదుగా ములుగు జిల్లాకు చెందిన అచ్చునూరి కిషన్ ముదిరాజ్‌ను శాలువాతో సన్మానించి, పండుగ సాయన్న రాష్ట్రస్థాయి సేవా పురస్కార్ అవార్డు ఇచ్చారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ తనను గుర్తించి పండుగ సాయన్న రాష్ట్రస్థాయి సేవా పురస్కార్ అవార్డు ఇచ్చిన శివ ముదిరాజ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



దరఖాస్తులు సత్వరం పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ-ములుగు

ప్రజావాణి దరఖాస్తులను ఆలస్యం చేయకుండా సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సి .హెచ్. మహేందర్‌జితో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచొద్దన్నారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. జిల్లా అధికారులు తప్పనిసరిగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా శాఖలకు సంబంధించిన పూర్తి నివేదికలతో రావాలని పేర్కొన్నారు. ప్రజావాణిలో మొత్తం 49 వినతులు వచ్చాయి. సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, సిపిఓ ప్రకాష్, డిసిఎస్ఓ షా ఫైజల్ హుసేని, డి ఎం డి సి ఎస్ ఓ రాంపతి, డి సి ఓ సర్దార్ సింగ్, ఎల్డి ఎం జయ ప్రకాష్, డి డబ్ల్యూ ఓ శిరీష, ఎలక్ట్రిసిటీ డి ఈ నాగేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



లింక్ రోడ్లు నిర్మించాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-ములుగు

ములుగు మండలంలోని ఏజెన్సీ ప్రాంతమైన జగ్గన్నగూడెం నుండి కోటాయి రాంపూర్ వరకు నూతన రోడ్డు నిర్మించాలని ఏజెన్సీ ఆదివాసి గిరిజన ప్రజలకు రావణ సౌకర్యం ఏర్పాటు చేయాలని ములుగు మండలంలోని కొత్తూరు యాపల గడ్డ నుండి పోట్లాపూర్ వరకు రోడ్డు నిర్మించాలని, పోట్లాపూర్ నుండి కోనాపూర్ వరకు నల్లబెల్లి మండలం రోడ్డు నిర్మించాలని. పోట్లాపూర్ నుండి కొండాపూర్ వరకు రోడ్డు నిర్మించాలని, పత్తిపెల్లి నుండి నల్లవెల్లి మండలం మూడు చెక్కలపల్లి గ్రామం వరకు రోడ్డు నిర్మించాలని సీపీఐ ఆధ్వర్యంలో ప్రజావాణిలో భాగంగా సోమవారం ములుగు జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్‌జికి వినతిపత్రం అందించారు. ఈ నూతన రోడ్లను నిర్మించి ములుగు మండలం నల్లబెల్లి నర్సంపేట కొత్తగూడెం ప్రజలకు రావణా సౌకర్యం ఏర్పడి ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయనిసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండి అంజాద్ పాషా అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ముత్యాల రాజు సీనియర్ నాయకులు ఇంజన్ కొమురయ్య మండల కమిటీ సభ్యుడు భూక్య పరంసింగు నునావత్ సాంబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో విద్యుత్ శాఖ ఫోర్‌మెన్ నర్సయ్య మృతి

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండల విద్యుత్ శాఖ మాజీ సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ గణపాక నర్సయ్య (60) సోమవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందాడు. విద్యుత్ శాఖలో నిరంతర అత్యుత్తమ సేవలందించి, 2024 సెప్టెంబర్‌లో ప్రమోషన్‌పై ఏటూర్ నాగారం మండలానికి ఫోర్‌మెన్‌గా వెళ్లి విధులు నిర్వహిస్తున్నాడు. గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఆయన సొంత ఊరికి వచ్చి వైద్యం పొందుతూ మృతి చెందాడు. దాహన సంస్కారాలు ఆయన సొంతూరు జనగామ జిల్లా చేర్యాల మండలం శామీర్పేట లోనే జరిగాయి. కాగా తాడ్వాయిలో ఉద్యోగం చేస్తూ అందరి మనలను పొందాడు. ఆయన మతికి విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది వివిధ పార్టీల నాయకులు సంతాపం తెలిపారు.



చైనా మాంజాలను విక్రయించొద్దు

పస్రా ఎస్ఐ కమలాకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట



చైనా మాంజా అమ్మకాలు నిషేధం అని పసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ కమలాకర్ అన్నారు. సోమవారం పోలీస్ స్టేషన్‌లో పతంగుల విక్రయ దారులకు ఎస్ఐ కమలాకర్ తగు సలహాలు సూచనలు చేశారు. మండల పరిధిలో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, చైనా మాంజా విక్రయాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. చైనా మంజాతో మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉందన్నారు చైనా మాంజాతో తలెత్తే అనర్థాలపై అందరికీ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయని అన్నారు. చైనా మాంజాను రవాణా చేసిన, అమ్మిన సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషనులకు గాని, డయల్ 100 గాని ఫోన్ చేసి చెప్పాలని తెలిపారు.

వెంకటాపూర్ తాహసిల్దారుగా గిరిబాబు

నవతెలంగాణ-ములుగు (వెంకటాపూర్)



వెంకటాపూర్ తహసీల్దార్‌గా గిరిబాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన తాహసిల్దార్ సదానందం ఇటీవల పదవి విరమణ పొందారు. కాగా, తాడ్వాయిలో పని చేస్తున్న తాహసిల్దార్ గిరిబాబు బదిలీపై వెంకటాపూర్ వచ్చారు.అంతకుముందు రామప్పకి చేరుకొని రామ లింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ గిరిబాబు మాట్లాడుతూ మండల ప్రజల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని పెద్దపల్లి గ్రామానికి చెందిన గౌడ సంఘం నాయకులు పైడిపల్లి స్వామి, రమేష్‌గౌడ్ తల్లి ప్రమీల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం జరిగిన దశదిన కర్మకి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్‌గౌడ్ నాయకులతో కలిసి హాజరై మృతురాలు చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాసం కొమురయ్య మండల ప్రధాన కార్యదర్శి బండి రవీందర్‌గౌడ సంఘం అధ్యక్షుడు బండి శ్రీనివాస్‌గౌడ్,ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు నాంపల్లి వీరేశం, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

బిట్స్ లో ఘనంగా వింటర్ డే సెలబ్రేషన్స్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో శీతాకాలాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వింటర్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. విద్యార్థులందరూ శీతాకాలంలో ధరించే దుస్తులను ధరించి, శీతాకాలంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ.. శీతాకాలంలో విద్యార్థులు చలి తీవ్రతను తట్టుకొని ఏ విధంగా ఉండాలో, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఎలాంటి దుస్తులు ధరించాలో అవగాహన కలిగించేలా విద్యార్థులందరు చక్కని ప్రదర్శన చేశారని, ఈ ప్రదర్శన విజయవంతం కావడంలో సహకరించిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. చలికాలంలో చలి తీవ్రత తట్టుకోవడానికి విద్యార్థులు ఉన్ని దుస్తులు ధరించాలని, చర్మం పగలకుండా ఉండడానికి వాజ్ లెన్ లాంటి పదార్థాలు వాడాలని ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని శీతాకాలంలో లభించే ఆపిల్, ఉసిరి, డ్రాగన్ ఫ్రూట్,స్వీట్ పొటాటో మరియు రేగు పండ్లు తినాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



రిజర్వేషన్ పెంచిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలి

ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు తీగల జగ్గయ్య

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలని ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు తీగల జగ్గయ్య అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఓబీసీ మోర్చా ఆది నాయకత్వం పిలుపుమేరకు బిహెచ్ఎంఎస్ కార్యాలయం నందు ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంబాల రాజయ్య, జిల్లా అధ్యక్షులు తీగల జగ్గయ్య ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఆది నాయకత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా ప్రకటన చేయడం జరిగిందని, కులగన చేసి నప్పటికీ రిజర్వేషన్స్ ప్రకటించకుండా ఎన్నికల ప్రక్రియ కొనసాగ్నుతోందని. ఈ విషయంలో బీసీలకు అన్యాయం జరుగుతే రానున్న రోజుల్లో బీసీల ఆగ్రహానికి గురి కావడం తప్పనిసరి అవుతుందని. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పెంచిన తర్వాతనే ఎన్నికల నిర్వహించాలని లేనిచో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని లేదంటే అన్ని కుల సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలతో కలిసీ పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయడానికి బిజెపి పార్టీ ముందుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాంబశివరావు, ఓబీసీ జిల్లా నాయకులు దొంగల రాజేందర్ , గట్ల శ్రీనివాస్, రవి, వేణు, బిజెపి పట్టణ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.



రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

ఎస్సై శ్రవణ్ కుమార్

నవతెలంగాణ-చిట్యాల

ప్రాణం చాలా విలువైందని రోడ్డు మీద వెళ్లే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్త పడాలని ఎస్సై శ్రవణ్‌కుమార్ అన్నారు. సోమవారం రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని పలు ప్రాంతాల్లో చిట్యాల పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ జి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు మీద వెళ్లే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ తమ ప్రయాణాన్ని సురక్షితంగా సాగించాలని సూచించారు. ప్రయాణికులు తమ గమ్యస్థానాలకి వాహనాలపై వెళ్లేటప్పుడు పాటించాల్సిన నియమాల గురించి వివరించారు.వ్యవసాయ కూలీలను ట్రాలీలలో సామర్థ్యానికి మించి తీసుకుని వెళ్ళకూడదని, ఒకవేళ అలా పట్టుబడితే జరిమానాలతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్క వాహనదారులు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. హై బీమ్ లైట్ల వాడకూడదని దాని వలన ఎదురుగా వచ్చే వాహనాలకు సరిగ్గా కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.గూడ్స్ వాహనాలు వాటి పరిమితిని మించి అధిక ఎత్తులో సరుకులు తీసుకువెళ్లకూడదని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ సమ్మిరెడ్డి, ఎస్ఐ మధుసూదన్, కానిస్టేబుల్స్ లాల్ సింగ్ లింగన్న నాగరాజు అస్లాం జానీ నవీన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ఎకరాకు రూ.15వేలు రైతుబంధు ఇవ్వాలి

భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-రేగొండ



ఎన్నికల ముందు అనేక హామీలను ఇచ్చి అధికంలోకి వచ్చాక హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి అన్నారు. సోమవారం రేగొండ మండల కేంద్రంలోని ఆ పార్టీ మండల అధ్యక్షులు అంకం రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి హాజరై ధర్నాలో పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గండ వెంకటరమణరెడ్డి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి వరంగల్ వేదికగా రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకి రైతు భరోసా రూ.15000 అందించాలని అన్నారు. ఎన్నికల ముందు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ఇప్పటివరకు రుణమాఫీ కాక చాలామంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే రెండు లక్షల రుణమాఫీని అందించాలని డిమాండ్ చేశారు. వరి ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాలంలో రైతుకు రైతుబంధు కింద ఎకరానికి రూ.10వేలు అందించామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చాక ఇప్పటివరకు ఒక రూపాయి కూడా రైతుకు అందించిన దాఖల లేవని తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్‌రెడ్డి ప్రతి రోజు రోజుకో మాట చెప్పుకుంటూ కాలం వెళ్లదీస్తుంది తప్ప ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. డీబీఎం-38 ద్వారా నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు, రైతుల సమస్యలను పరిష్కరించాలని, లేకుంటే రానున్న రోజుల్లో ధర్నాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రేగొండ టౌన్ అధ్యక్షులు కోలేపాక బిక్షపతి, హింగ మహేందర్, సామల పాపిరెడ్డి, మదాడి కరుణకర్‌రెడ్డి, కొలుగూరి రాజేశ్వరరావు, కుసుంబా రంజిత్ కుమార్, అబ్దుల్ రహీం, పగడాల ఐలయ్య ప్రశాంత్ రావు, మాడగని నరేష్, తడక శ్రీకాంత్, సమ్మయ్య, మైస సృజన్, రాజిరెడ్డి చంద్రాకర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, సమ్మిరెడ్డి, భద్రయ్య, రమణయ్య పాల్గొన్నారు.

చిట్యాల : కాంగ్రెస్‌ను గెలిపిస్తే 100రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ రేవంత్ సర్కార్ హామీల అమలులో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం రవీదంర్ అన్నారు. సోమవారం చిట్యాల మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతు భరోసా రూ.15వేలు చెల్లించాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లం రవీందర్ మాట్లాడారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రవీందర్రావు, ఎరు కొండ రాజేందర్, మండల ఉపాధ్యక్షులు కాట్రేవుల కుమార్, బిఆర్ఎస్ నాయకులు బైరం భద్రయ్య, ఐలయ్య, రమణాచారి, రవీందర్, రాజు, వీరస్వామి, పిట్ట సురేష్, బుర్ర శ్రీధర్‌గౌడ్, దొడ్డి శంకర్, సురేష్, రమేష్ శ్రీనివాస్, మహిళ నాయకురాలు శ్రీదేవి పాల్గొన్నారు.

గణపురం : రైతులకు న్యాయం చేసే వరకు పోరాటం ఆగదని, ఎకరాకు రూ.15వేలు, రైతులందరికీ రెండు లక్షల రుణ రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మోతే కరుణాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పరకాల-ములుగు ప్రధాన రహదారిపై ధర్నా చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహరావు, మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్‌లు నడిపెల్లి మధుసూదన్‌రావు, తోట మానస శ్రీనివాస్, పెంచాల రవీందర్, కట్ల ప్రశాంతి-శంకరయ్య, పోతుల అగమ్మ, రామంచ భద్రయ్య,మాజీ ఎంపీటీసీ లు మంద అశోక్ రెడ్డి, దాసరి రవి తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల : మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి నిరసనగా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, రైతుబంధు సమితి అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, మాజీ వార్డ్ మెంబర్లు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి : అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బలుగూరి తిరుపతిరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద బీఆర్ఎస్ నాయకులతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు నిరసనగా ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చిట్యాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్, మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు, నైనకంటి ప్రభాకర్‌రెడ్డి, రాములు, నాయకులు వెంకట్‌రెడ్డి, రాజుగౌడ్, కత్తి రాజు, రామ్‌రెడ్డి, నరెడ్ల రాజు, ఇంగ్లీ వీరన్న, అరెల్లి రమేష్, లక్ష్మణ్, వేశాల రాజు పటేల్, ముడుపు రవీందర్, చెక్క శ్రీధర్, రవీందర్రావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలలో జయశంకర్ జిల్లాకు పతకాలు

సత్తా చాటిన షావాలీన్ డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



రాష్ట్ర స్థాయి పోటీలలో జయశంకర్ జిల్లాకు పతకాలు సాధించి సత్తా చాటిన షావాలీన్ డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు.ఈనెల 5వ తేది ఆదివారం రోజున మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన షావాలీన్ డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు పాల్గొని బంగారు పతకాలు సాధించినట్లు అకాడమీ మాస్టర్ కరాటే శ్రీనివాస్ (మాదాసి) సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగ మాస్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ విరోనిక స్పారింగులో బంగారు పతకం, అవిక కటాస్ లో బంగారు, స్పారింగులో రజిత పతకం, మాదాసి విధిష దేవి కటాస్ లో బంగారు పతకం, స్పారింగులో రజిత పతకం, మ్యాగిన్య నిర్వానా కాటస్ లో వెండి పతకం, స్పారింగులో రజిత పతకం, దతిక పర్ణిక కాటస్ లో వెండి పతకం, స్పారింగులో రజిత పతకం, హరిణి కాటస్ లో బంగారు పతకం, స్పారింగులో వెండి పతకం, అజయ్ కటాస్ లో వెండి పతకం, విహాన్ రజిత పతకం, విశిష్ట కాటస్ లో బంగారు పతకం, సుహీరా కటాస్ లో రజిత పతకం, స్పారింగులో బంగారు పతకం, లవణ్ కటాస్ లో బంగారు పతకం, స్పారింగులో రజిత పతకం, అకిరా నందన్ కటాస్ లో బంగారు పతకం, స్పారింగులో వెండి పతకం సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను, కోచ్ గోసిక అశోక్ లను సీనియర్ గ్రాండ్ మాస్టర్ పులిపాక మోహన్ టోర్నమెంట్ ఆర్గనైజర్ రవి, మంచిర్యాల జిల్లా అల్ స్టైల్ అసోసియేషన్ అధ్యక్షురాలు నాగలక్ష్మి ప్రత్యేకంగా అభినందించినట్లు సీనియర్ మాస్టర్ శ్రీనివాస్ తెలిపారు.

మజీద్ కమిటీ అధ్యక్షులుగా మొహమ్మద్ హాబీబుద్దీన్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



మజీద్ నూతన అధ్యక్షులుగా మొహమ్మద్ హాబీబుద్దీన్‌ని జామ మస్జిద్ అబ్బాసియా మస్జిద్ ముతావల్లి మహమ్మద్ ఖాసిం అలీ సమక్షంలో నూతన కమిటీని ముస్లిం సోదరులు ఏకగ్రీవంగా ఎన్ను కోన్నారు. ఉపా ధ్యక్షులు అబ్దుల్ హాఫీజ్, ప్రధాన కార్యదర్శి మొహ మ్మద్ అక్కాని.ముఖ్య సలహా దారు లుగా మహమ్మద్ ఇర్ఫాని, మహమ్మద్ సాబీర్ ఖాన్,షేక్ జానీ మియా,మొహమ్మద్ సాజిద్, మొహమ్మద్ బబర్‌పాషా, కార్యదర్శులుగా మహమ్మద్ అన్వర్ పాషా, మొహమ్మద్ అక్రమ్ ఖాన్, సహాయ కార్యదర్శులుగా ఎస్.కె యాకూబ్, ఏస్.కె నజీమొద్దీన్,మహ్మద్అబ్దుల్ కలాం. కోశాధికారిగా సయ్యద్ మోహిద్ అలీ కార్యవర్గ సభ్య లుగా సయ్యద్ హమీద్, మహమ్మద్ యాకుబ్ ఖాన్,ఎండి రఫీక్, సయ్యద్ సయ్యద్, ఎండి షాహిద్ లను ఎన్నుకున్నారు.

యువత వ్యాపార రంగంలో రాణించాలి

విప్ రామచంద్రునాయక్



నవతెలంగాణ- మరిపెడ

యువత వ్యాపార రంగంలో రాణించాలని, దీంతో స్వతంత్రంగా ఆర్థిక అభివృద్ధి సాధించడానికి దోహదపడుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. సోమవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక మహబూబాబాద్ క్రాస్ రోడ్డులో మహబూబ్ ఐరన్, అండ్ సిమెంటు దుకాణాన్ని ఆయన ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎస్కే.తాజోద్దీన్, మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎస్కే.అఫ్జల్, పట్టణ నాయకులు బోడ రవి, ప్రొప్రైటర్ ఎస్కే.నిజాముద్దీన్, మదం తదితరులు పాల్గొన్నారు.

ప్రజాగొంతుకగా నవతెలంగాణ పత్రిక

క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కొత్తగూడ

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్ల నారాయణరెడ్డి ప్రజా సమస్యలను వెలికితీయడంలో నవతెలంగాణ దినపత్రిక ముందుంటుందని, ప్రజా గొంతుకగా ముందు వరుసలో ఉంటుందన్నారు. నవతెలంగాణ దినపత్రిక విలేఖరి తాటి సుదర్శన్‌ను అభినందించారు. ఈకార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర కో-కన్వీనర్ ఆగబోయిన రవి, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ నాయక్, బిజెపి మండల అధ్యక్షులు యాదగిరి మురళీ, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తోటకూరి మధు, చట్టం విలేఖరి సల్మాన్ పాషా, మన తెలంగాణ విలేఖరి శ్రీనివాస్, కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ ఉబ్బని శ్రీహరి, న్యూ డెమొక్రసీ నాయకులు జీవన్, బిఆర్ఎస్ యువ నాయకులు బంగారి నరేష్ లు పాల్గొన్నారు. నవతెలంగాణ క్యాలెండర్‌ను అటవీ క్షేత్రాధికారి వారి కార్యాలయంలో ఎఫ్ఆర్వో వజహత్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది. సెక్షన్ ఆఫీసర్ పద్మారావు, బీట్ ఆఫీసర్ లవన్‌కుమార్ లు పాల్గొన్నారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండల కేంద్రంలో పలు ప్రభుత్వ అధికారులు పార్టీ నాయకులు నవతెలంగాణ క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. వేర్వేరుగా జరిగిన ఈకార్యక్రమాలలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి, మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండీ.యాకుబ్‌పాషా, మాజీ ఎంపీపీ నునావత్ రమేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిసిరి శివ, వివిధ అధికారులు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్వేత, పోలీస్ స్టేషన్ సీఐ బాబురావు,ఎ స్ఐ గిరిధర్ రెడ్డి, ఎస్టీవో కార్యాలయంలో ఎస్టీవో రఫీ, అటవీ శాఖ కార్యాలయంలో ఎఫ్ఆర్ఓ సురేష్, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ భిక్షపతి, ఎస్సై రాజేశ్వరి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో నీలోఫర్ ఆజ్మీలు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

మండలంలో కలెక్టర్ పర్యటన..

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన



నవతెలంగాణ-కురవి

అయ్యగారిపల్లి గ్రామం, కురవి మండల కేంద్రంలో కలెక్టర్ అద్వైత్ కుమార్ సోమవారం పర్యటించారు. ఈసందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈసర్వే ను ప్రభుత్వం సూచించిన షెడ్యూల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లు లేకుండా డాటా ఎంట్రీ చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే వివరాలను వెంటవెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు. కలెక్టర్ వెంట కురవి తాహసీల్దార్ సునీల్ రెడ్డి, ఎంపీడీవో కె.వీరబాబు, పంచాయతీ కార్యదర్శి ఎస్. విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కిన్నెర మల్లయ్యకు సావిత్రిబాయి పూలే ఎక్సలెంట్ జాతీయ అవార్డు ప్రధానం



నవతెలంగాణ-కురవి

మండల కేంద్రానికి చెందిన దళిత నాయకుడు కిన్నెర మల్లయ్యకు ఆదివారం సావిత్రిబాయి పూలే 134 జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని హైదరాబాద్ చిక్కడపల్లి లోని త్యాగరాయ గానసభ ఆడిటోరియంలో హోప్ స్వచ్ఛంధ సేవా సమితి సింధు అకాడమీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే ఎక్సలెంట్ జాతీయ అవార్డును కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి, ఫిల్మ్ మహా అకాడమీ చైర్మన్ ప్రతాపని రామకృష్ణ గౌడ్, దైవాజ్ఞ శర్మ, ఎం.శోభారాణి, సినీనటుడు మాణిక్, నిర్వాహకులు దైద వెంకన్న, అనిత దంపతుల చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో దళిత రత్న, దైద భద్రయ్య, సింధు అకాడమీ సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ముసలమ్మ సన్నిధిలో.. జ్యోతక్క జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కొత్తగూడ

మండలంలోని శ్రీగుంజేడు గ్రామంలో ముసలమ్మ సన్నిధిలో బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బడే నాగజ్యోతి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బర్త్ డే కేక్ కట్ చేసి ముసలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో నెహ్రూ నాయక్, మండలపార్టీ నాయకులు భూపతి తిరుపతి, మాజీ ఎంపీటీసీ ననుబోతుల లింగన్న బంగారి నరేష్, అజ్మీరా రాజన్న, బానోతు రవీందర్, బానోత్ నరేష్, బానోత్ రమేష్, రావోజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్‌కు శుభాకాంక్షలు

నవతెలంగాణ- మరిపెడ



డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, డాక్టర్ జాటోతు రామ చంద్రు నాయక్‌కు మరి పెడ తహసిల్దార్ డి. సైదులు, ఎంపీడీవో కె.విజయలు శుభాకాంక్షలు తెలిపారు. సోమ వారం మరిపెడ మం డల కేంద్రంలోని స్థానిక ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో ఎమ్మెల్యేను వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు పట్టణ వ్యాపారస్తుల వర్తక సంఘం , ఫెస్టిసైడ్స్ అండ్ ఫెర్టిలైజర్ అసోసియేషన్ రెవెన్యూ, పంచాయతీ ఉద్యోగులు, వేర్వేరుగా శుభాకాంక్షలు తెలుపుతూ బొకే అంద చేశారు.

కరాటేలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలు

నాలుగు గోల్డ్ మెడల్స్ కైవసం



నవతెలంగాణ-బయ్యారం:

మండలంలోని ఉప్పలపాడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని విద్యార్థినిలు తమ ప్రతిభ కనబరిచి కరాటేలో నాలుగు గోల్డ్ మెడల్స్ సాధించినట్లు పీఈటి విజయనిర్మల తెలిపారు. ఈ నెల 5వ తేదీన ఖమ్మంలో జరిగిన ఓపెన్ నేషనల్ కరాటే చాంపియన్‌షిప్ కరాటే లోని కటా విభాగంలో ఆపాఠశాలకు చెందిన రక్షిత, మానస, దీక్షా, కావేరి విద్యార్థినిలు నాలుగు గోల్డ్ మెడల్ సాధించినట్లు తెలిపారు. సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థినిలకు మెమోరాండం అందజేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలను సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఉప్పలయ్య, చారి, గ్రామస్థులు, తోటి విద్యార్థినివిద్యార్థులు అభినందించారు.

సమస్యలు పరిష్కరించడంలో పాలకులు విఫలం

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్



నవతెలంగాణ-మహబూబాబాద్

వివిధ రంగాల కార్మికుల, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందాయని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ విమర్శించారు. సోమవారం పెరుమాండ్ల జగన్నాథం భవనంలో సీఐటీయూ జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత స్కీం వర్కర్లకు బడ్జెట్‌లు తగ్గిస్తూ, ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తూ, పెట్టుబడీదారులకు, కార్పొరేట్లకు అనుకూలంగా చట్టాలు మారుస్తూ, సామాన్య పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలపై అధిక ధరలు పెంచి పేదల, కార్మికుల నడ్డి విరుస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిన ఉద్యోగుల, కార్మికుల సమస్యలను పరిష్కారం చేయలేదన్నారు. సమస్యలను పరిష్కరించాలని లేనిఎడల ఆందోళనలు చేయక తప్పదని హెచ్చరించారు. ఈసమావేశంలో సీఐటీయూ జిల్లా ఆఫీసు బేరర్స్ సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, తాడబోయిన శ్రీశైలం, గుగులోత్ సరోజ, ధార స్నేహబిందు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు మహబూబాబాద్ విద్యార్థులు



జెండా ఊపి బస్సును ప్రారంభించిన కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్ల పోలేపల్లి సెజ్‌లో 6వ తేదీ నుండి 9వ తేదీ వరకు జరగబోయే రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ లో పాల్గొనుటకు జిల్లాస్థాయిలో విజేతలైన 8 ఇన్‌స్పైర్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన విద్యార్థులు రాష్ట్ర బాల వైజ్ఞానిక ప్రదర్శనలో విజేతలైన 13 ఎగ్జిబిట్ లకు సంబంధించిన విద్యార్థులు, గైడ్ ఉపాధ్యాయులు మొత్తం 37 మంది రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ లో పాల్గొనుటకు సోమవారం ఉదయం కలెక్టరేట్ ప్రాంగణం నుండి బయలుదేరారు. ఈ సందర్భంగా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ విద్యార్థులందరూ మీ ఎగ్జిబిట్‌లను చక్కగా ప్రదర్శించి రాష్ట్రస్థాయిలో కూడా విజేతలు కావాలని తెలియజేస్తూ జెండా ఊపి విద్యార్థుల బస్సును ప్రారంభించారు. ఈకార్యక్రమంలో డీఈవో డాక్టర్ ఎ.రవీందర్‌రెడ్డి జిల్లా స్థాయిలో విజేతలైన మీరందరూ కూడా రాష్ట్రస్థాయిలో కూడా మహబూబాబాద్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అభిలాషించారు. ఈకార్యక్రమంలో డీపీఆర్వో రాజేంద్రప్రసాద్, జిల్లా సైన్స్ ఆఫీసర్ బి.అప్పారావు, హెడ్మాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు లచ్చిరాం, ప్రధానోపాధ్యాయులు సంకబద్రి నారాయణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన



నవతెలంగాణ-మహబూబాబాద్

గత 31 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన వ్యక్తం చేశారు.. అనంతరం ఆయన రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కో-కన్వీనర్లు గుగులోతు సూర్యప్రకాష్, గంధసిరి జ్యోతి బసు, జిల్లా నాయకులు మహేష్, వినయ్, రాకేష్, ప్రవీణ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు పెంచిన రేట్లు అమలు చేయాలి

మానుకోటలో భారీ ర్యాలీ ధర్నా వినతిపత్రం

నవతెలంగాణ-మహబూబాబాద్

సివిల్ సప్లై హమాలీ కార్మికుల పెంచిన ఎగుమతి దిగుమతి రేట్ల జీవో వెంటనే అమలు చేయాలని సోమవారం మహబూబాబాద్ లో పెంచిన ఎగుమతి దిగుమతి రేట్ల జీవో అమలు చేయాలని కోరుతూ ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సివిల్ సప్లై హమాలీ కార్మికులు జిల్లా వ్యాప్తంగా అన్ని గోదాం పాయింట్ల నుండి మానుకోట జిల్లా కేంద్రానికి చేరుకొని స్థానిక ఓసి క్లబ్ నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించారు. కలెక్టర్ అద్విత్ కుమార్ సింగ్ కు వినతిపత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి.అజయ్ సారధిరెడ్డి ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్, వంకాయలపాటి జకరయ్య, రాంబాబు, రాంబాబు, నారాయణ, సతీష్, సైదులు లక్ష్మీనారాయణ, చొప్పరి శేఖర్ బాలకృష్ణ పెరుగు కుమార్, ఆర్. శ్రీను, టి.వెంకన్న, లచ్చమ్మ కె.వెంకన్న, భిక్షం, యాకయ్య, తిరుపతి, నగేష్, అంజి, సాంబయ్యకుమార్, వికాస్, మేక వెంకటేష్, డి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాటం ఆగదు

బీఆర్ఎస్ నాయకుల ధర్నా

నవతెలంగాణ-తొర్రూరు

ప్రజలకు అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఏ ఒక్క హామీ అమలు చేయలేదని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాడుతామని టిఆర్ఎస్ తొర్రూర్ మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు అన్నారు. రాష్ట్ర పార్టీ, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం తొర్రూరు జాతీయ రహదారిపై స్థానిక బస్టాండ్ సెంటర్‌లోర్యాలీ నిర్వహించి, ధర్నా చేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు, మండల మాజీ జడ్పీటీసీ, జిల్లా ఫ్లోర్‌లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్, తొర్రూర్ మండల పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శులు నలమాస ప్రమోద్, కుర్ర శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కాలునాయక్, మాజీ కో-ఆప్షన్ ఎస్కే.అంకుష్ ఫ్యాక్స్, మహిళా నాయకురాలు కల్లూరి కళావతి, డైరెక్టర్ జనార్ధన్ రాజు, రాయిశెట్టి ఉపేందర్, రాయిశెట్టి వెంకన్న, కర్నె నాగరాజు, గుగులోతు శంకర్, ముద్దం వీరారెడ్డి, వెంకన్న దామోదర్‌రెడ్డి, లేగల వెంకట్‌రెడ్డి, మంగళంపల్లి ఆశయ, తూర్పాటి రవి తదితరులు పాల్గొన్నారు.

భూమి లేని పేదలకు రూ.12 వేలు చెల్లించాలి

ఎంపీడీవోకు వినతి

నవతెలంగాణ-గార్ల:

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణా ఉపాధి హామీకార్డులతో సంబంధం లేకుండా ప్రభుత్వం భూమి లేని పేదలకు రూ.12వేలు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వంగూరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. భూమి లేని పేదలకు ప్రభుత్వం ఇస్తామన్న రూ.12 వేలు లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని వ్యకాస ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో మంగమ్మకు వినతి పత్రం అందించారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు కుంట రామకృష్ణ, వి.వీరభద్రం, దుర్గారావు, వి.కొండయ్య ఎ.వీరాస్వామి, ఎస్.నాగరాజు, సీహెచ్.కొండయ్య తదితరులు ఉన్నారు.



ఎన్నికల హామీలను తక్షణమే అమలు పరచాలి: సీపీఐ(ఎం)



నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తక్షణమే అమలు చేయా లని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు, సీపీఐ(ఎం) కేసముద్రం మండల కార్యదర్శి గుడిశాల వెంకన్నలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా సోమవారం కేసముద్రం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు చాగంటి కిషన్, కావటి నరసయ్య, నీరుటి జలంధర్, అల్వుగొండ సావిత్ర, పొన్నాల జ్యోతి, శ్రీను, సారయ్య సుగుణమ్మ నాగమ్మ, వెంకటమ్మ మున్ని, ఇమ్రాన్, సౌంధర్య, వెంకటలక్ష్మి లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొత్త వైరస్.. జాగ్రత్తలు పాటించండి

శంతన్ రామరాజు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి



నవతెలంగాణ-మహబూబాబాద్

కొత్త వైరస్ ముప్పు ముంచుకొస్తోంది జాగ్రత్తలు పాటించండని, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు ఒక ప్రకటన ద్వారా ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రపంచాన్ని స్మశానంలా మార్చిన కోవిడ్ మహమ్మారికంటే ప్రమాదకరమైన చైనా హెచ్ఎంపీవీ వైరస్ తన ప్రయాణాన్ని మొదలుపెట్టిందని ఆందోళన వ్యక్తంచేశారు. కరోనా కంటే అత్యంత ప్రమాదకరమైన వైరస్‌గా భారత వైద్య పరిశోధన మండలి ఐసీఎంఆర్ తెలిపిందన్నారు. కొత్త వైరస్ పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు.

రైతులను కాంగ్రెస్ మోసం చేస్తుంది

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య



నవతెలంగాణ-పెద్దవంగర:

రాష్ట్ర రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల మోసం చేస్తుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. రైతు భరోసా పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిన మోసానికి నిరసనగా సోమవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, సీనియర్ నాయకులు పాలకుర్తి యాదగిరి రావు, దుంపల సమ్మయ్య, సుధగాని మనోహర్, వేముల రఘు, రసాల సమ్మయ్య, మాజీ సర్పంచ్‌లు చింతల భాస్కర్, ధరావత్ రాజేందర్, పటేల్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు కృష్ణమూర్తి, నిమ్మల విజయ, ఆరుట్ల వెంకటరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిలుక భిక్షపతి, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రైతులకు రైతు భరోసా సాయం కింద ఎకరాకు రూ.15వేలు ఇస్తామని హామీ ఇచ్చి, నేడు అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు 2 పంటలకు రైతులకు సహాయం అందించక పోగా ఇప్పుడు ఎకరాకు రూ.12వేలు మాత్రమే ఇస్తామంటూ మాట మార్చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ రైతులకు మద్దతుగా కేసముద్రం మండలం లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి రైతుకు ఎకరాకు రూ.15వేలు, కౌలు రైతులకు, రైతు కూలీలకు పెట్టుబడి సాయం చేయాలని, లేనియడల రైతుల పక్షాన పోరాటం చేస్తామనిన్నారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నజీర్‌అహ్మద్, కార్యదర్శి కముటం శ్రీనివాస్, దార్ల రామ్మూర్తి, మోడం రవీందర్‌గౌడ్ ,మాజీ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచ్‌లు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

రక్షణ శాఖామంత్రిని కలిసిన జాటోతు హుస్సేన్‌నాయక్



నవతెలంగాణ-గూడూరు

భారత రక్షణ శాఖామంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను ఢిల్లీలోని వారి కార్యాలయంలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు నాయక్ మర్యాదపూర్వకంగా సోమవారం కలిశారు. జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మన్ అంతర్ సింగ్ ఆర్యతో సహచర సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు బాంధవుడు

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



నవతెలంగాణ-పెద్దవంగర:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు బాంధవుడని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పై ప్రకటన చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే, చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బానోతు గోపాల్ నాయక్, ముత్యాల పూర్ణచందర్, సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, జాటోతు వెంకన్న, సతీష్, దుంపల శ్యామ్, నెహ్రూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-చిన్నగూడూరు

చిన్న గూడూరు మండల కేంద్రంలోని సోమవారం దాశరధి విగ్రహ ప్రాంగణంలో సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసాకు రూ.12వేలు జమ అమలు చేసిన నేపథ్యంలో భాగంగా మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. ఈకార్యక్రమానికి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కమలాకర్ హాజరై మాట్లాడారు. రైతు శ్రేయస్సు రాజ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోనుందన్నారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు సుధగాని నగేష్, పట్ల కిరణ్, సీనియర్ నాయకులు బిక్కు, మాజీ వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, మార్కెట్ కమిటీ మెంబర్ ఆవుల భిక్షపతి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆదాం, యూత్ అధ్యక్షులు దాసరి రాజు ముదిరాజ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు జహంగీర్, చిన్నగూడూరు గ్రామ అధ్యక్షులు భత్యం రమేష్, మహిళా సెల్ అధ్యక్షులు శోభ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జంపాల శ్రీనివాస్, చాట్ల రామచంద్రు, మధ్యల రమేష్, నాయకులు దాచారి శ్రీను, రాములు, సీనియర్ నాయకులు గంగరబోయిన శ్రీను, నిరంజన్, పులి వెంకన్న, ఉపేందర్, మోహన్, వెంకన్న కొండ యాకన్న, రవి, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బ్లాక్ స్థాయి క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ-తొర్రూరు

నెహ్రూ యువ కేంద్రం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈపోటీలో భాగంగా వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు. బాలికల క్రీడావిభాగం నుండి కబడ్డీ, షటిల్, రన్నింగ్ 200 మీటర్లు, బాలుర విభాగం నుండి వాలీబాల్, షటిల్, రన్నింగ్ క్రీడలు ప్రారంభించారు. ఈ క్రీడల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులు ఆటలలోనే కాకుండా అన్ని విభాగాల్లో మంచి నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి, పీఈటి గీత, మల్లయ్య రాజు, నర్మదా, సునీత, శివ, నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్ననాయక్, కార్యదర్శి లునావత్ అఖిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ



నవతెలంగాణ-గార్ల:

మండల కేంద్రం లోని గిరిజన ఆశ్రమ పాఠశాల కు చెందిన 32 మంది విద్యార్థునులు స్కాట్ అండ్ గైడ్‌కు ఎంపిక కాగా పాఠశాల హెచ్ఎం సిద్ధబోయిన జోగయ్య చేతుల మీదుగా సోమవారం దుస్తులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో ముందుండాలని చెప్పారు. సంబంధిత ఉపాధ్యాయుల మార్గదర్శకంలో మెళకువలను నేర్చుకొని మరింత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు స్కాట్ అండ్ గైడ్‌లో పలు సూచనలను " వివరించారు. ఈకార్యక్రమంలో గైడ్‌లు మాళోతు రుక్మిణీ, ఈసం పద్మ, బి.చిట్టి, హాస్టల్ వార్డెన్ రాధికా, ఉపాధ్యాయులు ఎల్లయ్య, హన్మంతు, వీరన్న, దేవులా తదితరులు ఉన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కొత్తగూడ

మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కేంద్రంలో పీఆర్‌టీయూ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇర్ప చంద్రయ్య, సువర్ణ పాక క్రిష్ణల ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ , గంగారం ఎంఈఓ ఆరోజు రమాదేవిలు నూతన సంవత్సర పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలలో, ఎహెచ్ఎస్ పాఠశాలలో, గురుకుల పాఠశాలలలో క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు ధనసరి అంజయ్య , రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈసం బాబురావు, రాష్ట్ర కార్యదర్శి సంపత్ రావు, జిల్లా బాధ్యులు జోగ సంపత్ ,పెనక రామస్వామి, మండల బాధ్యులు జాడి ప్రభాకర్, వాసం పాపయ్య , గుమ్మడి లలిత, గంగారం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లక్ష్మీనారాయణ, విజేందర్, సమ్మయ్య, బిజ్జ అశోక్, నామాల మోహన్ పడిగ రవి, ఆలూరి శంకరయ్య భారతి , అరుణ , ధనసరి స్వరుప, రాజేంద్ర మేడం, సిద్ధబోయిన నాగేశ్వరావు , సువర్ణ పాక సుబ్బారావు, సూరయ్య , సనప రామచంద్ర , రాజు, ఏంపెల్లి క్రిష్ణ, హచ్యాలు పాల్గొన్నారు. ..

భూమిలేని నిరుపేదలకు రూ.12 వేలు ఇవ్వాలి

నవతెలంగాణ- మరిపెడ

భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా గ్రామ సభలో లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రతి ఏటా రూ.12 వేలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం మరిపెడ తాహసిల్దారు డి.సైదులుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో సంఘం ప్రతినిధి బృందం బోడ పట్ల రాజశేఖర్, వెంకటేశ్వర్లు, ఎల్లయ్య రాములు, మహేష్, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
వరంగల్
మంగళవారం | జనవరి 07 2025 | www.navatelangana.com

కార్మిక భవనాన్ని కూల్చినవారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ



లక్ష్మీపురంలోని ఆజంజాహి మిల్లు కార్మిక భవనాన్ని కూల్చిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వివిధ పార్టీల, సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మిల్లు కార్మిక భవన ప్రాంతంలో స్థల పరిరక్షణ కమిటీ ఫ్లెక్సీ, ప్లేకార్డ్స్ ప్రదర్శిస్తూ భవనాన్ని కూల్చిన స్థలంలో నూతన భవనాన్ని నిర్మించాలని, కమర్షియల్ కాంప్లెక్స్‌కు ఇచ్చిన అనుమతిని రద్దు చేయాలని నినాదాలు చేశారు. మంత్రి కొండా సురేఖ నూతన కార్మిక భవన నిర్మాణానికి రూ.10 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో అకేన వెంకటేశ్వర్లు, చెరువుల పరిరక్షణ సొసైటీ అధ్యక్షుడు పెరుమల్ల లక్ష్మణ్, కాశిబుగ్గ జేసీ కన్వీనర్ డాక్టర్ కొనతం కృష్ణ, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్, మాజీ మేయర్ రాజేశ్వర్‌రావు వరంగల్ ప్రింటర్స్ అసోసియేషన్ ప్రతినిధి మాటేటి అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణను మోసం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమే

నవతెలంగాణ- పర్వతగిరి

గత బీఆర్ఎస్ ప్రభుత్వమే తెలంగాణను మోసం చేసిందని, ఏ ఒక్క హామీని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలు పక్కాగా అమలు చేస్తుందని, బడుగు, బలహీన వర్గాలకు ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పారు. గతంలో పాలించిన టిఆర్ఎస్ ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమీ అమలు చేయలేదని విమర్శించారు. ఈసమావేశంలో తిరుపతి, అధ్యక్షులు గడ్డం జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐలయ్య, దండేపల్లి సైదులు, బోట్ల వెంకటేశ్వర్లు, కనకరాజు, వీరస్వామి, రమేష్ నాయక్, సీనియర్ నాయకులు బొబ్బల మోహన్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరుకుడు రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగ సాంబయ్య, మాజీ సర్పంచ్ వెంకట్రావు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

సివిల్ సప్లై హమాలి రేట్ల జీవోను విడుదల చేయాలి



నవతెలంగాణ-వరంగల్

సివిల్ సప్లై రేట్ల ఒప్పందం జీవో విడుదల చేసి పెరిగిన రేట్ల ప్రకారం బకాయిలను విడుదల చేయాలని సివిల్ సప్లై రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వరుడు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్‌లు అన్నారు. ఎం ఎల్ ఎస్ పాయింట్ గోడౌన్ లో పనిచేసే హమాలీ కార్మికులు సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ ముట్టడించి రెవెన్యూ అధికారి విజయలక్ష్మికి పలు డిమాం డ్లతో కూడిన మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి మియాపురం గోవర్ధన చారి, కొత్తగట్టు నరసింహం, బక్కెర కిషోర్, తుప్పతి కుమారస్వామి, గొర్రె కుమారస్వామి, మిట్టపల్లి సురేందర్, రాయరాకుల సతీష్, కొలువుల సాంబయ్య, తుప్పతి రమేష్, ఎల్లబోయిన శ్రీను, సిలువేరు బాబు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇల్లస్ట్రద యార్డులో సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబిడి రాజిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొశాల వెంకన్న గౌడ్, టెంపుల్ చైర్మన్ మైదం బుచ్చి మల్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అబద్ధపు హామీలతో రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్..

బీఆర్ఎస్ నాయకుల ధర్నా, రాస్తారోకో..

నవతెలంగాణ- చెన్నారావుపేట





అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, ఎన్నికల సమయంలో రైతు భరోసా కింద రూ.15 వేలు అందిస్తామని చెప్పి రూ.12 వేలకు తగ్గించి ఇవ్వడం రైతులను మోసం చేయడమేనని బిఆర్ఎస్ మండల నాయకులు అన్నారు. సోమవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యేపెద్ది సుదర్శన్ రెడ్డి రెడ్డి ఆదేశాల మేరకు చెన్నారావుపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రధాన రహదారిపై కూర్చొని ధర్నా, రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి, మాజీ సర్పంచ్‌లు కుండె మల్లయ్య, అనుముల కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ ధారావత్ శ్రీను, అమ్మ రాజేష్, కుసుమ నరేందర్, ములుక సాంబయ్య, కందకట్ల సాంబయ్య, బానోతు గణేష్, మూడు రమేష్, బోడ మురళీనాయక్, బుర్ర సుదర్శన్, గుర్రం రవి, గుగులోతు బాలాజీ, కిరణ్, రమేష్, బోడ రవి నాయక్, స్వామి, మంద చిన్ను, నవీన్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి:

కాంగ్రెస్ అంటేనే ఓ మోసం, దగా, నయ వంచన అని బీఆర్ ఎస్ పార్టీ పర్వతగిరి మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు విమర్శించారు. మండల కేంద్రంలో సోమవారం బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసానికి వ్యతిరేకంగా, ఎన్నికల ముందు రైతు భరోసా రూ.15 వేలు ఇస్తానని వాగ్దానాలు చేసి ఇప్పుడు రూ.12 వేలు ఇస్తా అనడం దుర్మార్గమన్నారు.. ఈ ధర్నా కార్యక్రమంలో పర్వతగిరి సొసైటీ చైర్మన్ మనోజ్‌కు మార్, పర్వతగిరి మాజీ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు, మాజీ ఎంపీపీ లునావత్ కమల పంతులు, ఏర్పుల శ్రీనివాస్ యాదవ్, మాడుగుల రాజు, కర్మిల్ల మాధవరావు, చింతల శ్రీనివాస్ గౌడ్, బూర శ్యామ్‌గౌడ్, మధు, జడల కృష్ణ, జాటోత్ బద్రు, వీరన్న, మాసాని వెంకట్, ఐలయ్య, బాల్లె వెంక టరాజు, బోట్ల భాస్కర్, చిరుత విజయ్, పిట్టల రాజు, బోట్ల కిష్టయ్య, దబ్బెట నరేష్‌లు పాల్గొన్నారు.



గీతా కార్మికుడికి నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని సోమారం గ్రామానికి చెందిన నాళ్ళం యాకాంబ్రం తాటి చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నాడు. ఈక్రమంలో తెలంగాణ గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గట్టు నరేష్ గౌడ్ సోమవారం బాధితుడిని పరామర్శించి ఆయనకు మనో ధైర్యం కల్పించారు. ఈకార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు నాగపురి వెంకటేష్, రాజేష్, రాజు, రమేష్, నాయకులు పాల్గొన్నారు.

దిలీప్ కుటుంబానికి పరామర్శ.. ఆర్థికసాయం అందజేత..

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్లు గ్రామంలో మాసాని రవి రెండవ కుమారుడు మాసాని దిలీప్ ఇటీవల విద్యుత్ షాక్‌తో మరణించగా సోమవారం జాంబవ పొదుపు సంఘం సభ్యులందరూ దిలీప్ కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆర్థిక సాయం చేశారు. ఈకార్యక్రమంలో జాంబవ పొదుపు సంఘం అధ్యక్షులు మాసాని గోపాల్, కార్యదర్శి మాసాని భిక్షపతి, కోశాధికారి మాసాని యాకూబ్, మంకాల శ్రీనివాస్, మాసాని భాస్కర్, సుధాకర్, మాసాని భాస్కర్, గౌరారపు రాజు, మాసాని రవీందర్, వసిపాక డానియల్, మాసాని ఏలియా, భాస్కర్, జన్ను ఆదాం తదితరులు పాల్గొన్నారు.



సైక్లింగ్ పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు..

నవతెలంగాణ- చెన్నారావుపేట

ఎస్‌జీఎఫ్ఐ రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు అమీనాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ జ్యోతి సోమవారం తెలిపారు. ఆదివారం వరంగల్ లో జరిగిన జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి రోడ్ స్పీడ్ సైక్లింగ్ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థులు కొలువుల అర్చన, మాలోత్ సాగర్‌లు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ఐ సైక్లింగ్ పోటీలు హైదరాబాద్ లోని కీసరలో సోమవారం జరిగే క్రీడా పోటీల్లో పాల్గొన్నారని వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్ తెలిపారు. ఈసం దర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ జ్యోతితో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఐలమ్మ నగర్, సుందరయ్యనగర్, ఎన్టీఆర్ నగర్, ఎస్‌ఆర్‌నగర్, కారల్ మార్క్స్ నగర్ తదితర ప్రాంతాలలో సోమవారం స్నేహ గీతం ఫేస్ బుక్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో పేదలకు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా స్నేహగీతం అడ్మిన్ దుబ్బ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన కొంతమంది వ్యక్తులు కుల మతాలకు అతీతంగా కనీసం ముఖ పరిచయం కూడా లేనివారు ఫేస్‌బుక్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో సుమారు 220 కుటుంబాలకు చలికాలం నేపథ్యంలో దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో నీల రమాదేవి, రఘుబాబు, శ్రీనివాస్, శ్రీరామ్, కొత్తపల్లి సునీల్, భాస్కర్, రాజు, పాండు రంగరాజు, సలీం రాజశేఖర్, కుమారస్వామి, లింగస్వామి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ టీచర్లకు సన్మానం

నవతెలంగాణ-వర్ధన్నపేట

పదవీ విరమణ పొందిన అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు ఘనంగా సన్మానం చేశారు. వర్ధన్నపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని వర్ధన్నపేట, పర్వతగిరి, సంగెం, రాయపర్తి, గీసుగొండ మండలాల పరిధిలోని అంగన్ వాడి కేంద్రాలలో పదవి విరమణ పొందిన టీచర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో ఐదు మండలాలకు చెందిన ఏడుగురు టీచర్లు, 26 మంది హెల్పర్లను శాలువాలు కప్పి సన్మానం చేశారు. సీడీపీవో డెబోరాతో పాటు సూపర్‌వైజర్లు, సీఐటీయూ కార్మిక సంఘం నాయకులు హాజరై పదవీ విరమణ పొందిన వారి సేవలు కొనియాడారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.సాగర్, కార్యదర్శి రామ స్వామి, గౌరవ అధ్యక్షులు తుమ్మల సాంబయ్య, సీడీపీవోతో పాటుగా ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పార్లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ- చెన్నారావుపేట

నేడు (మంగళవారం) చెన్నారావుపేట మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ నర్సంపేట డీఈ తిరుపతి, చెన్నారావుపేట ఏఈ జోగా నంద్‌లు సోమ వారం తెలిపారు. నెక్కొండలోని 132/33 కేవీ విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. గ్రామాలలోని విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని వారు కోరారు.